


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




గురువారం | 4 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 159

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ దశమి మ.12.04, శ్రవణం సా.4.33 వ్యర్జం రా.8.18 నుంచి 9.48 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.55 నుంచి 10.45 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

## మోడీ మరో అస్త్రం
# కచ్చతీవు ద్వీపం

● రోజు రోజుకీ ఈ ద్వీపంపై కొత్త వివాదాలు ● ప్రస్తుతం రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన వైనం ● బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆర్టీఐ కింద అడగటంతో వాస్తవాలు తెరపైకి ● బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు ● ఇందిరాగాంధీ హయాంలో ద్వీపాన్ని ఇచ్చేసారన్న బిజెపి ● డీఎంకే, కాంగ్రెస్ వాళ్లకు ఏమీ తెలియనట్లుగా నటిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ మండిపాటు



2 లో



లోక్ సభ ఎన్నికల వేళ శ్రీలంక సమీపంలోని కచ్చతీవు దీవిపై కొత్తవివాదానికి తెరలేపారు. ఈ అంశంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు చెలరేగుతున్నాయి టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిక ఒక కథనంతో ఈ చర్చ మొదలైంది. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై అందించిన ఆర్టీఐ సమాచారాన్ని ఉటంకిస్తూ ఆ పత్రిక కచ్చతీవుపై కథనం ప్రచురించింది. . 1974లో ఇందిరాగాంధీ హయాంలో భారత శ్రీలంక మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కచ్చతీవు దీవిని శ్రీలంకకు.. అప్పటి సిలోన్ కు అప్పగించారు. ఆ ఒప్పం దాన్ని ప్రస్తావిస్తూ.. తమిళనాట ఎన్నికల ప్రచారం సందర్భంగా బీజేపీ కొత్త సమస్య మాదిరిగా వివాదం చేసేందుకు రాజకీయం నడుస్తోంది. ఆ ఒప్పందంపై ప్రధాని మోదీ, విదేశాంగమంత్రి జైశంకర్, కాంగ్రెస్, డిఎంకెలపై విమర్శనాస్త్రాలు సంధించడంతో వివాదాస్పదమైంది.

## బైడెన్ వర్సెస్ జిన్‌పింగ్

● ఫోన్‌లోనే అగ్ర దేశాధినేతల వాగ్వాదం ● నేరుగా ఫోన్‌లోనే హెచ్చరికలు జారీ చేసుకొన్న దేశాధినేతలు ● ఇరు దేశాల మధ్య సంబంధాల్లో మరోసారి ఉద్రిక్తత ● మా భద్రత విషయంలో రాజీలేదని తేల్చి చెప్పిన బైడెన్



6 లో

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా దేశాధినేతలు బైడెన్, జిన్పింగ్ ఫోన్లోనే పరస్పరం వాగ్వాదానికి దిగారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కాల్ ఇరు దేశాల మధ్య సంబంధాల్లో టెన్షన్ను మరింత పెంచింది. మరికొన్ని రోజుల్లో అమెరికాకు చెందిన ఇద్దరు మంత్రులు చైనాలో పర్యటించనున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. దాదాపు ఐదు నెలల తర్వాత మంగళవారం అమెరికా, చైనా అధ్యక్షులు తొలిసారి నేరుగా ఫోన్కాల్లో మాట్లాడుకొన్నారు. ఒక దశలో పరస్పరం హెచ్చరికలు జారీ చేసుకొన్నారు. ఈవిషయాన్ని అమెరికా, చైనా పత్రికలు వెల్లడించాయి.

## ఘోర అగ్ని ప్రమాదం



6 లో

● రియాక్టర్ పేలి పరిశ్రమ డైరెక్టర్ సహా ఐదుగురి మృతి ● సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం చందాపూర్‌లో ప్రమాదం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5 లో

● 27 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 18 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 2.60 శాతం పడిపోయిన నెస్లే ఇండియా షేరు విలువ

## బిజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్



6 లో

● 13 మంది నక్సల్స్ హతం ● పలువురు నక్సల్స్‌కు గాయాలు ● ఈ ఎన్‌కౌంటర్ ముగిసిందని భద్రతా బలగాలు ప్రకటన

## యుద్ధ ప్రాతిపదికన
# ఎద్దడి నివారణ

● రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం ● ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి ● అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం ● తాగు నీటి కోసం అన్ని జిల్లాలలో ఉన్నత అధికారుల పర్యవేక్షణ



3 లో


వేసవి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాగునీటి నివారణ పై ప్రత్యేక దృాఎష్టిని సారించారు. ఆ దిశగా అధికార యంత్రాంగానికి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. పకడ్బందీ చర్యలకు ఉపక్రమించారు. రాష్ట్రంలో ఎండలు మండి పోతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నీటి వాడకం పెరిగింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రజలు గెలవాలి..
# రాష్ట్రం నిలబడాలి

● వాలంటీర్ల వ్యవస్థకు మేం వ్యతిరేకం కాదు ● బాబాయ్‌ను గొడ్డలితో చంపి సానుభూతితో గెలిచిన వ్యక్తి జగన్ ● రాష్ట్రమంతా ఎక్కడ చూసినా కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులే ● అవును నేను పశుపతినే, శివుడినే జగన్‌కు కౌంటర్ ఇచ్చిన చంద్రబాబు నాయుడు



2 లో

## అంతా ఇంతే!




బాబు మాటలు కూడా భానుడిలా మండుతున్నాయి సార్

## సినిమా టిక్కెట్లు అమ్మకాలకున్న అధికారులు
# పింఛన్ల పంపిణీకి లేరా?

● నగదు జమ కాకపోవడంతో చాలా చోట్ల పంపిణీ కాని పెన్షన్లు ● వృద్ధులకు జనసైనికులు సాయం చేయాలని పిలుపు ● పెన్షన్ల ఇష్యులో ప్రభుత్వంపై పవన్ ఆగ్రహం ● మేలో డ్రామాలకీ, బ్లేమ్ గేమ్స్‌కీ వైసిపి ఆరాటం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్ పెట్టారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును గతంలో జారీ చేసిన ఉత్తర్వులను చూపిస్తూ మరీ ఘాటుగా ప్రశ్నించారు. వృాఎద్దులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్ళ దగ్గర పింఛను అందించడానికి ఉన్న ఇబ్బంది ఏమిటని.. పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ అయితే థియేటర్స్ దగ్గర రెవెన్యూ ఉద్యోగులకి డ్యూటీలు వేస్తారు.. తహశీల్దార్ నంబర్స్ ఇస్తారు.



2 లో

## జగన్‌కు పురందేశ్వరి
# లీగల్ నోటీసులు



2 లో

● విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో పురందేశ్వరిపై ఆరోపణలు చేస్తున్న వైసీపీ నేతలు ● రూ. 20 కోట్లకు పరువునష్టం నోటీసులు పంపిన పురందేశ్వరి ● సీఎం జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్

## డబుల్ సెంచరీ కొట్టేందుకు
# నేను సిద్ధం

● అందుకు మీరు సిద్ధమేనా అంటున్న ఏపి సిఎం ● చంద్రబాబు మోసానికి మారుపేరని నమ్మితే నట్టేట ముంచేస్తారు ● మోసం చేసే చంద్రబాబుకు ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం ఇది ● 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమం అందించాం ● ప్రతి పథకం మీ ఇంటికే వచ్చేలా వాలంటీర్ వ్యవస్థ తెచ్చాం ● వైసిపి అధినేత జగన్‌మోహన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు



2 లో



## చంద్రబాబుకు పేదలపై ఇప్పుడు ప్రేమ పుట్టుకొచ్చిందా?: పేర్ని నాని

పెన్షన్ల వ్యవహారం ఏపీలో రాజకీయ జ్వాలలు రగిల్చింది. ఎన్నికల వేళ విపక్ష టీడీపీ, అధికార వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. తాజాగా, మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం ఏర్పాటు చేసి, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుపై ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇన్నాళ్లకు పేదలపై ప్రేమ పుట్టుకొచ్చిందా? అని మండిపడ్డారు.


సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని ఇప్పుడు చెబుతున్నారని, వైసీపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్న చంద్రబాబు, ఈ 1.60 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఎక్కడి నుంచి వచ్చారో చెప్పాలని పేర్ని నాని నిలదీశారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్న పాపిష్టి నోళ్లతోనే 1.60 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్టు చెప్పకనే చెప్పారని విమర్శించారు.

2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు పసుపు-కుంకుమ పేరుతో డబ్బులు ఇచ్చినా, జన్మభూమి కమిటీలతో రైతులకు డబ్బులు ఇచ్చినా తాము అడ్డుకోలేదని, ఈసీకి ఫిర్యాదు చేయలేదని పేర్ని నాని వెల్లడించారు. కానీ ఇప్పుడు ఎన్నికల సంఘం వద్ద భారీ ఉపన్యాసాలు ఇస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంపై నిందలు వేయడానికి చంద్రబాబుకు సిగ్గుండాలి అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం 58 నెలలుగా ఇంటికెళ్లి పెన్షన్లు అందించిందని,

ఈ రెండు నెలలు పెన్షన్లు ఆపినందువల్ల లబ్ధిదారుల్లో జగన్ పై అభిమానమేమీ తగ్గిపోదని పేర్ని నాని స్పష్టం చేశారు. పెన్షన్లు ఆపాలన్న దౌర్భాగ్యపు ఆలోచన వచ్చినవారికి వృద్ధుల ఉసురు తగలకపోదు అని శాపనార్థాలు పెట్టారు.

# ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి

**● వాలంటీర్ల వ్యవస్థకు మేం వ్యతిరేకం కాదు ● బాబాయ్‌ను గొడ్డలితో చంపి సానుభూతితో గెలిచిన వ్యక్తి జగన్ ● రాష్ట్రమంతా ఎక్కడ చూసినా కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులే ● అవును నేను పశుపతినే, శివుడినే జగన్‌కు చంద్రబాబు కౌంటర్ ! ● మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పావు గుర్తుందా ? జగన్ ● కొత్తపేట ప్రజాగళం సభలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు**



కొత్తపేట: ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి.. పూర్వవైభవం రావాలనే తెదేపా-జనసేన-భాజపా కలిసి కూటమిగా ప్రజల ముందుకొచ్చాయని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్న ఆయన.. కొత్తపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో పాల్గొని ప్రసంగించారు. ఇటీవల జగన్ మాట్లాడుతూ.. నన్ను పశుపతి అని విమర్శించారు. దానికి అర్థం ప్రపంచాన్ని కాపాడే శివుడు. అందుకే నేను శివుడి అవతారమెత్తాను. విషాన్ని గొంతులో పెట్టుకొని శివుడు ప్రపంచాన్ని కాపాడితే.. నన్ను, నా కుటుంబాన్ని, పవన్ కల్యాణ్‌ను ఎంత ఇబ్బంది పెట్టినా, వేధించినా రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి భరించాం.

ప్రశాంతతకు మారుపేరు కోనసీమ.. ఎప్పుడైనా ఇక్కడ హింస జరిగిందా? కానీ, ఇప్పుడు రాష్ట్రమంతా ఎక్కడా చూసినా కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులే జరుగుతున్నాయి. మద్యం నిషేధించిన తర్వాతే ఓట్లు అడుగుతానని జగన్ అన్నారు. ఆ పని చేశారా? మద్య నిషేధం చేయకపోతే వైకాపాకు ఓట్లు అడిగే హక్కు లేదు. బాబాయ్‌ను గొడ్డలితో చంపి సానుభూతితో గెలిచిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా? వాలంటీరు వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. వారు రాజకీయం చేయడానికి నేను వ్యతిరేకం. వాలంటీర్లంతా తటస్థంగా ఉండాలి. వారికి న్యాయం చేస్తాం.: సీఎం జగన్ మదనపల్లె సభలో తనను పశుపతి అనడంపై చంద్రబాబు ప్రజాగళం సభలో కౌంటర్ ఇచ్చారు. ఆ మాట విని నవ్వుకున్నానని తెలిపారు. తనను పశుపతి అనడం పట్ల తానేమీ ఆశ్చర్యపోలేదని, పశుపతి అంటే ప్రపంచాన్ని శివుడు అని వివరించారు. అందుకే తాను శివ అవతారం ఎత్తాను అని చంద్రబాబు పేర్కొన్నారు. నన్ను పశుపతి అనడాన్ని అంగీకరిస్తున్నా... ప్రపంచాన్ని రక్షించడానికి ఆ శివుడు విషాన్ని కూడా గొంతులో పెట్టుకున్నాడు. ఐదేళ్లుగా మీరు చూస్తున్నారు... నన్ను అనేక మాటలు అన్నారు, మిత్రుడు పవన్ కల్యాణ్ ను అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అవన్నీ భరించాను, ఎన్నో అవమానాలు పడ్డాను. కానీ ఒకే పట్టుదల, ఒకే ఆలోచన... మళ్లీ తెలుగుజాతిని కాపాడుకోవాలి. ప్రజలను చైతన్యపరిచేందుకు తాను ప్రజాగళం చేపడితే, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూసి నేనే చైతన్యవంతుడ్ని అవుతున్నా అని చంద్రబాబు పేర్కొన్నారు.

ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలు జరుగుతున్నాయని, కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులతో ఏపీలో అస్తవ్యస్తంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ నిలబడాలి, రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్న ఉద్దేశంతో మేం ముగ్గురం కలిసి మీ ముందుకు వచ్చాం అని చంద్రబాబు పొత్తుల గురించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కూటమిదే గెలువు అని, నూటికి నూరు శాతం మనమే గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పావు. కానీ జనాలను మోసం చేశావు. నాణ్యత లేని బ్రాండ్లు తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నావు. రూ.60 క్వార్టర్ బాటిల్ ఇవాళ రూ.200 పలుకుతోంది. రూ.140 ఎవరి జేబులోకి పోతోంది? మద్యం తయారుచేసేది వీళ్లే, సరఫరా చేసేది వీళ్లే, అమ్మేది వీళ్లే, డబ్బులు కూడా వీళ్లకే. మళ్లా మద్య నిషేధం అని చెప్పి ఓట్లు పొందాలనే కుట్ర రాజకీయం కూడా వీళ్లదే. ఐదేళ్ల తర్వాత జనాల్లోకి వస్తున్నాడు. మొన్నటిదాకా ఆకాశంలో ఈయన వస్తే కింద ఉన్న చెట్లు కొట్టేసేవారు. మోసపూరితమైన మాటలు చెబుతూ, అది చేస్తా, ఇది చేస్తా అంటున్నాడు. ప్రజలు అతడ్ని అడుగడుగునా నిలదీయాలి. మద్యపాన నిషేధం తర్వాతే ఓటు అడుగుతానని చెప్పారు... చేశారా? అని మీరు అడగాలి. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి వచ్చింది. ఎక్కడ చూసినా గంజాయే. కొత్తగా విశాఖ పోర్టుకు 25 వేల కిలోల డ్రగ్స్ వచ్చాయి. వైసీపీ నేతలు మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

నిన్ననే చూశాం. పెన్షన్ల పేరిట కొత్త డ్రామాకు తెరలేపారు. ఎప్పటినుంచో పేదలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. ఎవరు ప్రారంభించారు ఈ పెన్షన్లు? మొట్టమొదటిసారిగా నందమూరి తారక రామారావు రూ.35తో పెన్షన్లు ప్రారంభించారు. రూ.200గా ఉన్న పెన్షన్ ను 2014లో నేను ముఖ్యమంత్రిని అయ్యాక రూ.2 వేలు చేశాం. ఇప్పుడు ఈయన వచ్చిన ముక్కుతూ మూలుగుతూ వెయ్యి రూపాయలు పెంచాడు. పెంచుకుంటూ పోతానని రూ.250 పెంచుతూ వచ్చాడు. ఇప్పుడది రూ.3 వేలు అయ్యేసరికి ఈయన పోతున్నాడు. నేను గత ఎన్నికల్లో గెలిచి ఉంటే మొదటి నెలే రూ.3 వేలు ఇచ్చేవాడ్ని. ఇప్పుడు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.

ఏపీలో ఓట్ల కోసం అధికార పార్టీ దిగజారిపోయింది. పెన్షన్లపై నీచ రాజకీయాలు చేస్తోంది. వాలంటీర్ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. వాలంటీర్లు తటస్థంగా ఉండాలని కోరుతున్నాం. రేపు వచ్చేది ఎన్డీయే ప్రభుత్వం. మీకు కూడా న్యాయం చేస్తాం. వాలంటీర్లలో బాగా చదువుకున్నవారు ఉన్నారు... రూ.5 వేలు కాదు, వారు రూ.50 వేలు సంపాదించుకునే మార్గం నేను చూపిస్తానని హామీ ఇచ్చారు. వాలంటీర్లను రెచ్చగొట్టి రాజీనామాలు చేయించి, వారిని వైసీపీ కార్యకర్తలుగా తయారుచేస్తున్నారు. వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కారు, పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం చాలా స్పష్టంగా చెప్పింది. సచివాలయ ఉద్యోగుల సాయంతో రెండజుల్లోనే అందరికీ పెన్షన్లు పంపిణీ చేయొచ్చు... ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇవ్వొచ్చు. కానీ, కోడికత్తి డ్రామా కమలహాసన్ చేసిన పని మీరందరూ చూశారని సెటైర్ వేశారు. ఈయనకు సానుభూతి కావాలి. బాబాయ్ ని చంపి సానుభూతి తెచ్చుకుని 2019 ఎన్నికల్లో ఓట్లు తెచ్చుకున్నాడు. అదే సమయంలో కోడికత్తి డ్రామా ఆడాడు. ఈయనను కోడికత్తితో చంపేస్తారట. ఆ డ్రామాతో కూడా ఓట్లు సంపాదించాడు. ఇప్పుడు వృద్ధులను కూడా చంపేసి, మా వల్లే చనిపోయారని డ్రామాలు ఆడిస్తున్నారని విమర్శించారు.

ప్రతిపక్షాలపై బురద జల్లేందుకు పింఛన్లు ఇవ్వకుండా చేశారు. అధికారులు ఒక్క నెల కూడా ఇంటి వద్ద పింఛన్లు ఇవ్వలేరా? పింఛను డబ్బులు వచ్చే వరకు వృద్ధులు, దివ్యాంగులకు పార్టీ శ్రేణులు అండగా ఉండాలి. వైకాపా హయాంలో వ్యవసాయం, నీటిపారుదల, ఆక్వా రంగాలు కుప్పకూలాయి. వాటిని కాపాడే బాధ్యత తీసుకుంటాం. అధికారంలోకి వచ్చాక ఎస్సీల కోసం సబ్‌ప్లాన్ అమలు చేసి వృద్ధిలోకి తీసుకొస్తాం. మాదిగ వర్గానికి ఒక ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తాంఅని చంద్రబాబు అన్నారు.

## డబుల్ సెంచరీ కొట్టేందుకు
# నేను సిద్ధం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలో జరగనున్న పార్లమెంట్, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా శాంతి యుతంగా, హింసా రహితంగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేయాలని భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల యంత్రాగానికి స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలకు సంబంధించి శాంతి భద్రతలు, భద్రతా బలగాల మోహరింపు, ఎన్నికల వ్యయ నిర్వహణ సెన్సిటివిటి,నోడలు అధికారుల నియామకం, నోటిఫికేషన్ ఆఫ్ డ్రై డే, ఫెయిడ్ హాలిడే,అంతర్జాతీయ సరిహద్దు అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి సహచర ఎన్నికల కమిషనర్లతో కలిసి సిఇసి రాజీవ్ కుమార్ వివిధ రాష్ట్రాల సిఎస్, డిజిపి, సిఇఒలు తదితర అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పురాతన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు.ఈ ఎన్నికలు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రపంచ దేశాలన్నీ మనవైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.కావున రానున్నఎన్నికలను స్వేచ్ఛగా శాంతి యుతంగా హింసా రహితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు పునరుద్ఘాటించారు.ఇప్పటికే మొదటి,రెండవ దశ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్లు జారీ అయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం,డ్రగ్స్ వంటివి ఓటర్లను ప్రభావితం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సిఎస్, డిజిపి, సిఇఒలకు స్పష్టం చేశారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు ఎక్కడైనా తనిఖీల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి బృందాలపై జిల్లా యంత్రాంగాలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఇసి రాజీవ్ కుమార్ ఆదేశించారు. ముఖ్యంగా పోలింగుకు 48 గంటల ముందు(సైలెంట్ ఫిరియడ్)ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు,మద్యం వంటి తాయిలాల పంపిణీకి ప్రయత్నాలు జరుగుతాయని అలాంటి చర్యలను కట్టుదిట్టంగా నియంత్రించేందుకు మోడల్ కోడ్ బృందాలు మరింత నిఘా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలను సజావుగా సక్రమంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని విధాలా కట్టుబడి పూర్తి సన్నద్ధమై ఉందని ఈప్రక్రియలో అన్ని రాష్ట్రాలు పూర్తి సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సిఇసి రాజీవ్ కుమార్ సూచించారు.ఎన్నికల్లో అన్ని పార్టీలకు వివిధ అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా వచ్చి నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకునే ప్రశాంతమైన వాతావరణాన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని సిఇసి రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు.ఎక్కడా రీ పోలింగ్ కు అవకాశం లేని విధంగా రానున్న ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్ట అమలుపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈఏడాది జనవరి 1 నుండి ఇప్పటి వరకు 258 కోట్ల రూపాయలు విలువైన నగదు,మద్యం,డ్రగ్స్,ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఏపీ తో ఐదు రాష్ట్రాలు అంతర్ రాష్ట్ర సరిహద్దులను కలిగి ఉన్నాయని,రాష్ట్ర సరిహద్దుల్లో 150 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రశాంత స్వేచ్ఛాయుత,హింసా రహిత ఎన్నికల నిర్వహణకు అన్నిచర్యలు తీసుకుంటున్నా మని సిఎస్ జవహర్ రెడ్డి వివరించారు.శాంతి భద్రతల అంశానికి సంబంధించి సరిహద్దు రాష్ట్రాలైన ఒడిస్సా,ఛతీష్ఘడ్ నుండి కొంత మేర మావోయిస్టుల సమస్య ఉందని ఆ సమస్యను అధిగ మించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సినిమా టిక్కెట్ల అమ్మకాలకున్న అధికారులు
# పింఛన్ల పంపిణీకి లేరా?

**● నగదు జమ కాకపోవడంతో చాలా చోట్ల పంపిణీ కాని పెన్షన్లు ● వృద్ధులకు జనసైనికులు సాయం చేయాలని పిలుపు ● పెన్షన్ల ఇష్యులో ప్రభుత్వంపై పవన్ ఆగ్రహం ● మేలో డ్రామాలకీ, బ్లేమ్ గేమ్స్‌కీ వైసిపి ఆరాటం**



అమరావతి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్ పెట్టారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును గతంలో జారీ చేసిన ఉత్తర్వులను చూపిస్తూ మరీ ఘాటుగా ప్రశ్నించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్ళ దగ్గర పింఛను అందించడానికి ఉన్న ఇబ్బంది ఏమిటని.. పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ అయితే థియేటర్స్ దగ్గర రెవెన్యూ ఉద్యోగులకి డ్యూటీలు వేస్తారు.. తహశీల్దార్ నంబర్స్ ఇస్తారు. మరి పింఛన్లు ఇవ్వడానికి ఉద్యోగులు లేరా అని ప్రశ్నించారు. కరోనా కాలంలో మద్యం షాపుల దగ్గర ఉద్యోగులకి డ్యూటీ వేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ యంత్రాంగం ద్వారా పెన్షన్లు ఇళ్ళ దగ్గర ఇవ్వొచ్చు. వైసీపీ నాయకులు చేసే మేలో డ్రామాలకీ, బ్లేమ్ గేమ్స్ కీ ప్రభుత్వ నిర్ణయాలు బలం ఇస్తున్నాయన్నారు. పవన్ తన ట్వీట్‌లో పాత ఉత్తర్వులను జతచేశారు. ఈ ట్వట్ వైరల్ అవుతోంది. ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు సాయంగా ఉండాలని జనసైనికలకు పవన్ పిలువులనిచ్చారు. పింఛన్లు తీసుకోవాల్సిన వృద్ధులకు, దివ్యాంగులకు తోడుగా ఉండండి. పింఛన్ ఇచ్చే కార్యాలయానికి మీ వాహనంపై జాగ్రత్తగా తీసుకువెళ్ళాలని కోరారు. పింఛన్ ఇప్పించిన తరవాత ఇంటి దగ్గర దించి రాగలరు. సామాజిక బాధ్యతగా మీరంతా పింఛన్లు తీసుకొనేవారికి సహాయం అందించగలరు. జనసేన శ్రేణులతోపాటు కూటమిలో భాగమైన టిడిపి, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక పెన్షన్లు చాలా చోట్ల వృద్ధులకు బుధవారం కూడా అందలేదు. రెండు విధాలుగా పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గ్రామ సచివాలయాల ఖాతాల్లో నగదు జమ చేయకపోవడంతో సమస్యలు ఏర్పడ్డాయి. వేల్ఫేర్ అసిస్టెంట్లు బ్యాంకుల నుంచి నగదు తెచ్చుకునేందుకు వెళ్లినా ఖాతాల్లో నగదు లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. జానికి ఈ ఒక్క రోజే కాకుండా.. మూడు రోజుల పాటు పెన్షన్ల పంపిణీ ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. మంచాన పడిన వారికి, వితంతువులకు ఇంటి వద్దనే పంపిణీ చేయాలని నిర్ణయంచారు. మిగిలిన వారికి సచివాలయాల దగ్గర పంపిణీ చేస్తారు అందరికీ ఇదే రోజు కాదు...మూడు రోజుల పాటు పంపిణ చేస్తారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యం కావడంతో వృద్ధులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచే పెన్షన్లను పంపిణీ చేస్తామని ఎందుకు చెప్పారంటూ పెన్షన్‌దారులు మండిపడుతున్నారు. చివరకు పెన్షన్ పంపిణీ లేకపోవడంతో ప్రజలు వెనుతిరిగి వెళ్లిపోయారు.


## సీఎం జగన్‌కు లీగల్ నోటీసులు పంపిన పురందేశ్వరి




విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో సంధ్యా ఆక్వా కంపెనీకి, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కుటుంబ సభ్యులకు సంబంధాలు ఉన్నాయని వైసీపీ నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. ఈ ఆరోపణలను పురందేశ్వరి మొదటి నుంచి ఖండిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో, సీఎం జగన్ కు పురందేశ్వరి ఈ నెల 1న లీగల్ నోటీసులు పంపారు. సాక్షి పేపర్లో గత నెల 22 నుంచి 24 వరకు వరుసగా మూడ్రోజుల పాటు తనపై అసత్య కథనాలు ప్రచురించారని పురందేశ్వరి ఆరోపించారు. సంధ్యా ఆక్వా కంపెనీలో తన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా ఉన్నారని ఆ కథనాల్లో పేర్కొన్నారని, వాస్తవానికి ఆ కంపెనీకి, తన కుటుంబ సభ్యులకు సంబంధం లేదని స్పష్టం చేశారు. సంధ్యా ఆక్వా యాజమాన్యంతో తమకు ఎలాంటి బంధుత్వం లేదని తెలిపారు. సాక్షి పత్రిక ప్రచురణ సంస్థ జగతి పబ్లికేషన్స్ పరువునష్టం కింద రూ.20 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని వివరించారు. వైసీపీ నేతలు చేసే తప్పుడు ప్రచారానికి ముఖ్యమంత్రిగా, వైసీపీ పార్టీ అధినేతగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని లీగల్ నోటీసులో స్పష్టం చేశారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పురందేశ్వరి తన న్యాయవాది వీవీ సతీశ్ ద్వారా లీగల్ నోటీసు పంపారు. తాజాగా, ఈ అంశంపై పురందేశ్వరి సోషల్ మీడియాలో స్పందించారు. డ్రగ్స్ కేసులో దోషులను, అసలు నిజాలను దాచిపెడుతున్న వైసీపీ నేతలు ప్రతిపక్షాల మీద నెట్టివేసే కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్యా ఆక్వా కంపెనీతో, తనకు గానీ, తన కుటుంబానికి గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## మోడీ మరో అస్త్రం
# కచ్చతీవు ద్వీపం

**● రోజు రోజుకీ ఈ ద్వీపంపై కొత్త వివాదాలు ● ప్రస్తుతం రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన వైనం ● బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆర్టీఐ కింద అడగటంతో వాస్తవాలు తెరపైకి ● బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు ● ఇందిరాగాంధీ హయాంలో ద్వీపాన్ని ఇచ్చేసారన్న బిజేపి ● డీఎంకే, కాంగ్రెస్ వాళ్లకు ఏమీ తెలియనట్లుగా నటిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ మండిపాటు**



న్యూఢిల్లీ... లోక్ సభ ఎన్నికల వేళ శ్రీలంక సమీపంలోని కచ్చతీవు దీవిపై కొత్తవివాదానికి తెరలేపారు. ఈ అంశంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు చెలరేగుతున్నాయి టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిక ఒక కథనంతో ఈ చర్చ మొదలైంది. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై అందించిన ఆర్టీఐ సమాచారాన్ని ఉటంకిస్తూ ఆ పత్రిక కచ్చతీవుపై కథనం ప్రచురించింది. . 1974లో ఇందిరాగాంధీ హయాంలో భారత శ్రీలంక మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కచ్చతీవు దీవిని శ్రీలంకకు.. అప్పటి సిలోన్ కు అప్పగించారు. ఆ ఒప్పం దాన్ని ప్రస్తావిస్తూ.. తమిళనాట ఎన్నికల ప్రచారం సందర్భంగా బీజేపీ కొత్త సమస్య మాదిరిగా వివాదం చేసేందుకు రాజకీయం నడుస్తోంది. ఆ ఒప్పందంపై ప్రధాని మోదీ, విదేశాంగమంత్రి జైశంకర్, కాంగ్రెస్, డిఎంకెలపై విమర్శనాస్త్రాలు సంధించడంతో వివాదాస్పదమైంది. డీఎంకే, కాంగ్రెస్ వాళ్లకు ఏమీ తెలియనట్లుగా, అంతా కేంద్రం చేతుల్లోనే ఉన్నట్లు చూస్తున్నాయి. అంతా ఇవుడే జరిగినట్లు, అసలు చరిత్ర లేనట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ వివాదం ఎలా మొదలైందో ప్రజలకు తెలియాలి కాబట్టి, చర్చకు వచ్చింది. ఈ ద్వీపానికి సంబంధించి పార్లమెంటులో చాలాసార్లు ప్రశ్నలు అడిగారు అని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. నేను స్వయంగా తమిళనాడు ప్రభుత్వానికి 21 సార్లు సమాధానమిచ్చాను. 1974 జూన్‌లో భారత విదేశాంగ కార్యదర్శి, అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి మధ్య చర్చ జరిగింది. కచ్చతీవుపై భారత్, శ్రీలంక దేశాలవి ఎవరి వాదనలు వారివే అని ఆయన చెప్పారు. ఒకప్పుడు చిన్న చర్చ్ తప్ప మరేమీలేని దీవి.. ప్రస్తుతం రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువైంది. కచ్చతీవు భారత-శ్రీలంక సరిహద్దు జలాల్లో ఉన్న 285 ఎకరాల చిన్న దీవి. రెండు దేశాల మధ్య సము ద్రాన్ని మూడు సెక్టార్లు గా విభజిస్తారు. అందులో భారత్ లోని రామేశ్వరం, శ్రీలంకలోని తలైమన్నార్ ,ఆడమ్స్ బ్రిడ్జి వరకూ ఉండే సెక్టార్ ను పాక్ జలసంధి అంటారు. కచ్చతీవు అందులోనే ఉంది. రామేశ్వ రానికి 11 నాటికల్ మైళ్లు, తలైమన్నార్ కు 18 నాటికల్ మైళ్ల దూరంలో ఉంది. ఒకప్పుడు భారత్, శ్రీలంక బ్రిటీష్ రాణి పాలన కిందే ఉండేవి.శ్రీలంకను గతంలో సిలోన్ అని పిలిచేవారు. 1948లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ ద్వీపాన్ని ఆ దేశం తనదిగా చెప్పుకొంది.అనుమతి లేకుండా కచ్చతీవుపై భారత నౌకాదళం (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) విన్యాసాలు చేయకూడదని సూచించింది. అనంతరం 1955 అక్టోబర్‌లో 'సిలోన్ ఎయిర్ ఫోర్స్' ఈ ద్వీపంలో విన్యాసాలు ప్రారంభించింది.1961 మే 10న అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ద్వీపం సమస్యను అసంబద్ధమైనదంటూ కొట్టిపడేశారు.ఈ చిన్న ద్వీపానికి ఎలాంటి ప్రాముఖ్యం ఇవ్వడంలేదని, దానిపై క్లెయిమ్‌ను వదులుకోవడానికి సిద్ధమేనని ప్రధాని నెహ్రూ చెప్పినట్లు ఈ కథనం పేర్కొంది.ఈ అంశాన్ని నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం, మళ్లీ పార్లమెంటులో లేవనెత్తడం తనకు ఇష్టం లేదని నెహ్రూ చెప్పారు.

దీనికి సంబంధించిన నోట్ అప్పటి కామన్వెల్త్ సెక్రటరీ వైడీ గుండేవియా రూపొందించారు. ఈ నోట్‌ను 1968లో విదేశీ వ్యవహారాల శాఖ పంచుకుంది 1974లో భారత ప్రధాని ఇందిరాగాంధీ, శ్రీలంక ప్రధాని సిరిమావో బండారు నాయకే మధ్య కుదిరిన ఒప్పందం మేరకు శ్రీలంకకు అప్పగించారు. అంతకుముందు రెండు దేశాల విదేశాంగ మంత్రుల మధ్య విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కరుణానిధిని కూడా సంప్రదించిన తర్వాత ఒప్పందం జరిగింది. ఇటీవల కాలంలో అటు కాంగ్రెస్ ను, ఇటు తమిళనాడులోని డిఎంకెను టార్గెట్ చేస్తూ ప్రధాని మోదీ కచ్చతీవు దీవి వివాదాన్ని పదేపదే ప్రస్తావిస్తూ వచ్చారు. మోదీ సర్కార్ పై నిరుడు అవిశ్వాసతీర్మానంపై చర్చ సందర్భంగానే కచ్చతీవు ప్రస్తావన తెచ్చారు. మోదీ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో ఈ విషయాన్ని ప్రస్తావించి 1974లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా నిర్లిప్తంగా కచ్చతీవును శ్రీలంకకు ధారాదత్తం చేసిందని దుమ్మెత్తిపోశారు. ఈ ఒప్పందంద్వారా దేశసమగ్రత, దేశప్రయోజనాలను దేశ సార్వభౌమాధికారాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆర్టీఐ చట్టం కింద ఎంక్వయిరీ చేయడంతో 1974 ఒప్పందం ప్రస్తావన వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించడంతో రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇందిరా గాంధీ ప్రభుత్వం కచ్చతీవును శ్రీలంకకు ఎలా అప్పగించిం దన్న వార్తా కథనాలను షేర్ చేస్తూ ప్రధాని మోదీ.. ఆ పార్టీ తీరుపై విమర్శలు గుప్పించారు. అలాగే , అప్పట్లో తమిళనాడు ప్రయోజనాలను కాపాడేందుకు డిఎంకే పార్టీ కానీ, కరుణానిధి కానీ ఏమీచేయ లేదని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. కచ్చతీవు పై వెలువడుతున్న కొత్త వివరాలు డిఎంకె ద్వంద్వ ప్రమాణా లను పూర్తిగా బయటపెట్టాయన్నారు. కాంగ్రెస్, డీఎంకే కుటుంబ పార్టీలు వారు తమ సొంత కుమా రులు, కుమార్తెలు బాగుకోసం శ్రద్ధ వహిస్తారు తప్ప ఎవరినీ పట్టించుకోరని ఆరోపించారు. కచ్చతీవుపై వారి నిర్లక్ష్య వైఖరి మన మత్స్యకారుల ప్రయోజనాలను దెబ్బతీసిందంటూ ప్రధాని ఫైర్ అయ్యారు.

ఎలక్టోరల్ బాండ్ల విషయంలో చెలరేగిన దుమారం, బీజేపీ సింహభాగం నిధులు పొందిందన్న అంశం లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన వివాదం కాకుండా ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ, బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో కచ్చతీవు వివాదం ఒకటి. ఒకపక్క ఢిల్లీసీఎం, జార్ఖండ్ సీఎం ల అరెస్ట్ లు, కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లు స్తంభింపజే యడం వంటి చర్యల ద్వారా ఎలక్టోరల్ బాండ్ల వివాదాన్ని ప్రజలు మరచి పోయేలా కృషిచేస్తున్నారు. తమిళనాడులో బీజేపీకి సొంత బలం లేదు. అక్కడి డిఎంకె, కాంగ్రెస్ కూటమి బలంగా ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకెలను టార్గెట్ చేస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ కచ్చతీవు ద్వీపం గురించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పుడు కచ్చతీవు ఇండియా వద్దే ఉందని కానీ కాంగ్రెస్ నాలుగైదు దశాబ్దాల కిందట ఆ ద్వీపం ఎందుకూ పనికిరాదంటూ శ్రీలంకకు ఇచ్చేసిందని వ్యాఖ్యానించారు.

## పల్లె నిద్ర చేస్తున్న స్వతంత్ర
# అభ్యర్థి కలవపూడి శివ



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) పల్లె నిద్ర చేస్తున్నారు. ప్రతిరోజు ప్రచారంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రాత్రి పూట గతించినవి సైతం గ్రామాల్లోనే సర్లే నిద్ర చేస్తున్నారు. ఒకరోజు రాత్రి నుండి నియోజకవర్గంలోని చిన కాపవరం గ్రామంలో నిద్రిస్తున్న ఫోటో మీడియా కంట పడింది. కలవపూడి శివ రెండు పర్యాయాలు ఉండి ఎమ్మెల్యేగా ప్రజలకు ఎంతో సేవలు అందించారు. నిస్వార్థంగా నిజాయితీపరునిగా పేరున్న కలవూడి శివ ముందుగానే ప్రజల్లోకి వెళ్లి ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని పల్లె నిద్ర చేస్తున్నారు. దీంతో ఉండి నియోజకవర్గ పరిధిలో సర్వత్ర చర్చనీయాశంగా మారింది. కలవపూడి శివ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడని నియోజకవర్గంలో గల నాయకులు పార్టీలకతీతంగా చర్చించుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ మాట్లాడుతూ ప్రజల కోసం రాజకీయాల్లో కి వచ్చిన నాయకులు ప్రజల కష్టనష్టాలు తెలుసుకోవడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలంటే పల్లెనిద్ర అత్యవసరమని తెలిసిందని అందుకే తాను రాత్రి వేళల్లో సైతం నియోజకవర్గంలో పల్లెనిద్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నానని అన్నారు తనను గెలిపించిన తర్వాత ఉండి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# తక్షణమే సహాయక చర్యలు చేపట్టండి

**ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమ ప్రమాదంపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ సమీపంలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేసి, మంటలు అదుపులోకి తీసుకురావాలని అగ్నిమాపక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు సూచించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ గెలవాలి

**రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి మోహన్ ఆకాంక్ష**



అమరావతి బ్యూరో ప్రతినిధి: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎన్ డి ఏ కూటమి ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ని రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయల్ మురళీమోహన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సత్య కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన విజయాన్ని ఆకాంక్షించారు.

# యుద్ధ ప్రాతిపదికన ఎద్దడి నివారణ

**రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం**

● ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి ● అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం
● తాగు నీటి కోసం అన్ని జిల్లాలలో ఉన్నత అధికారుల పర్యవేక్షణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:; వేసవి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాగునీటి నివారణ పై ప్రత్యేక దృష్టిని సారించారు. ఆ దిశగా అధికార యంత్రంగానికి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. పకడ్బందీ చర్యలకు ఉపక్రమించారు. రాష్ట్రంలో ఎండలు మండి పోతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నీటి వాడకం పెరిగింది. ఎండ తీవ్రతకు జలాశయాల్లో నీరు అడుగట్టుతోంది. ఈ నేపథ్యంలో తాగు నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. 33 జిల్లాల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే తాగునీటి చర్యలపై నివేదికలు తెప్పించుకున్నారు. వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన నిర్దేశించడం జరిగింది. వేసవికాలం పూర్తయ్యేదాకా నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆయన కోరారు.తాజాగా రాష్ట్రంలో తాగు నీటి సరఫరాను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించింది. 33 జిల్లాలకు 10 మంది ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా రాష్ట్రం తాగునీరు సరిగా సరఫరా అయ్యే విధంగా చూసుకోవాలి. వీరు జులై చివరి వరకు సెలవులు పెట్టకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పలు ప్రాజెక్టుల్లో ఇప్పుడే నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరింది. దీంతో నీటి కొరత రాకుండా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. నీటిని వృథా చేయకూడదని ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలను కోరింది. ఇప్పటికే బెంగళూరులో నీటి భారీగా ఏర్పడింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెంగుళూరు పరిస్థితి హైదరాబాద్ లో రాకూడదని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మరోవైపు హైదరాబాద్ కు నీరు అందించే కృష్ణా నది ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు భారీగా పడిపోయాయి. ఇటు ఎల్లంపల్లో కూడా నీటి మట్టం తగ్గుతోంది. ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ కు నీటిని తరలిస్తున్నారు. నీటి కొరత పట్ల ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ప్రభుత్వానికి నీరు మేనెజ్మెంట్ తెలియదని చెబుతున్నాయి. భాగ్యనగరంలో పదేళ్లుగా తాగు నీటి కష్టాలే రాలేదన్నారు. ప్రస్తుతం ట్యాంకర్ల దందా కొనసాగుతోందన్నారు. నాగార్జునసాగర్, సింగూరు, ఎల్లంపల్లి, ఉస్మాన్సాగర్, హిమాయత్సాగర్లో నీళ్లు ఉన్నాయన్నారు. సాగర్ నుంచి 14 టీఎంసీలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# మెదక్ ఎంపీ సీటు కీలకం

● ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకం
● సీటును గెలుచుకుందాం ● కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండని పిలుపు ● మెదక్‌లో పార్టీకి పూర్వవైభవం తీసుకుని వద్దామన్న సీఎం
● సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దామన్న ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకమని... ఈ స్థానంలో పార్టీని గెలిపించి పూర్వవైభవం తీసుకువద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్లోని జూబ్లీహిల్స్లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జు, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బీజేపీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందన్నారు. ఇదే అదనుగా అందరం కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజల్లో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో మన పథకాలే ప్రచారాస్త్రాలుగా విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంఛార్జు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్కు ఓటేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# సాగు భూములకే రైతుబంధు

● సిద్ధమవుతున్న ప్రతిపాదనలు ● దుబారాకు చెక్ పెడుతున్నాం ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రైతుబంధుకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు సిద్ధమవుతున్నాయి. గత ప్రభుత్వం పేరు భూమి ఉంటే చాలు రైతు బంధు డబ్బులు అకౌంట్ లో వేసేది. ఆ భూమిని సాగు చేస్తున్నారా.. ఆ భూమిలో కొండలు ఉన్నాయా.. రైతు బంధు తీసుకునేందుకు వారు అర్హులేనా అనేది ఆలోచించకుండా ప్రజల సొమ్ము వృథా చేశారు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పథకంలో పలు మార్పులు , చేర్పులు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగానే.. సాగు చేసే భూమికి మాత్రమే రైతు బంధు ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రైతు బంధుకు పరిమితి విధించాలని కూడా చూస్తోంది. గత ప్రభుత్వం ఎంత భూమి ఉన్నా.. అంత భూమికి రైతు బంధు జమ చేసింది. ఈసారి ఐదేకరాల లోపు లేదా పదేకరాల లోపు మాత్రమే రైతు బంధు వేసే అవకాశం ఉంది. ప్రస్తుతం పాత విధానం ప్రకారమే రైతు బంధు పంపిణీ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 69 లక్షల మంది అన్నదాతలకు రూ. 5,574 కోట్లు బ్యాంకు ఖాతాల్ల జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. వరి పంటకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ను వచ్చే సీజన్ నుంచి ఇచ్చేందుకు ట్రై చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వచ్చే సీజన్ నుంచి పంట సాగు చేసిన వారికి రైతు బంధు ఇస్తామని తుమ్మల స్పష్టం చేశారు. ప్రజలు కూడా పంట సాగు చేస్తేనే రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో 92 శాతం మంది ఐదేకరాలలోపు ఉన్నవారే ఉన్నారని వివరించారు. ఏప్రిల్ చివరిలోగా రైతు బంధు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. రైతు రుణమాఫీ కూడా సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్యాంకు నుంచి రుణాలు రాగానే రుణ మాఫీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గతంలో సినీ ప్రముఖులకు, ఐటీ రిటర్న్ ఫైల్ చేసే వారికి కూడా రైతు బంధు డబ్బులు వచ్చాయి. దీంతో రైతు బంధు పథకంలో మార్పులు తేవాలని చాలా మంది డిమాండ్ చేశారు. కానీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టినట్లు చెబుతున్నారు.

# పార్టీకి వెన్నుపోటు పొడిచారు

● కెసిఆర్ పుణ్యాన ఎంపీలయ్యారు ● 6 గ్యారంటీలు మోసం
● చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు పక్కా ● ఒక్కొక్క కార్యకర్త 100 ఓట్లు వేయించాలి ● బీఆర్ ఎస్ సమావేశంలో పార్టీ కేడర్‌కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: విశ్వాసం లేని విశ్వేశ్వర్ రెడ్డిని, పార్టీలు మారే రన్నింగ్ రెడ్డి అయిన రంజిత్ రెడ్డిని చేవెళ్ల ప్రజలు ఓట్లతో ఓటమిపాలు చేస్తారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల ఎంపీ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ అందరికి సుపరిచితమే. బిసి సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన వ్యక్తి కాసాని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థులుగా నిలబడ్డ ప్రత్యర్థులు బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రస్తుత ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిలు బిఆర్ఎస్ లో గెలిచి ఇతర పార్టీలో చేరి ఇద్దరూ తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన వాళ్లే అని తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ కార్యకర్తలు పని చేయరని తాను ఓడిపోతారని భయంతో రంజిత్ రెడ్డి పార్టీ మారానని చెప్పుకుంటున్నారు.

రంజిత్ రెడ్డిని ఎన్నికల్లో ఓటమిపాలు చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించుకొని బిఆర్ఎస్ కార్యకర్తల సత్తా చాటాలన్నారు. మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి వికారాబాద్ లో ఆనంద్, తాండూర్ లో రోహిత్ రెడ్డి ఓడిపోవడానికి కారకులయ్యారని, పార్టీలో ఉండి ద్రోహం చేసేవారిని వదిలిపెట్టేది లేదన్నారు. పార్టీ బలంగా ఉన్న సమయంలో వచ్చే వారి కంటే పార్టీ కష్ట కాలంలో పని చేసే వారికి ప్రాధాన్యత నిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. బిజెపి పార్టీ రాముని పేరు చెప్పి ఓట్లు అడుగుతుందే తప్ప దేశానికి చేసింది ఏమి లేదని, రామునికి దండం పెట్టి బిజెపిని పాతాళానికి తొక్కుతామన్నారు. నరేంద్ర మోడీ ఇస్తానన్న 2 కోట్ల ఉద్యోగాలు, బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు, పెట్రోల్ డీజిల్ ధరలు, పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బిజెపి చేసింది ఏమీ లేదు కాబట్టే దేవుని పేరుతో ప్రజలను ఓట్లు అడిగేందుకు సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చూసుకుంటే అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టిందని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని చెప్పి రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ ఏమైందని నిలదీశారు. రైతు రుణమాఫీ కాకపోగా రైతులకు బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ కు సపోర్ట్ చేయగా, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపికి సపోర్ట్ చేసిందన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు

**కొండా సురేఖ సహా పలువురికి కేటీఆర్ లీగల్ నోటీసులు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్::మాజీ మంత్రి కేటీఆర్ అన్నంత పనిచేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన కేటీఆర్ పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన మంత్రి కొండ సురేఖకు, మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలతో మండిపడిన కేటీఆర్ తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని, లేదంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైతే కోర్టుకు వెళతానని తనపైన చేస్తున్న అబద్ధపు ఆరోపణలను ఎదుర్కొంటానని కేటీఆర్ వెల్లడించారు. కౌంటర్ ఇచ్చిన కొండా సురేఖ ఇక కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కొండా సురేఖ లీగల్ నోటీసులు ఇస్తే భయపడేది లేదని, తాము కూడా అందుకు సిద్ధంగానే ఉన్నామని స్పష్టం చేశారు. కేటీఆర్ భయంతో దిగజారి మాట్లాడుతున్నారని, కేటీఆర్ భాష మార్చుకుంటే మంచిదంటూ హితవు పలికారు. ఇక ఈ మాటల తూటాలు పేలుతున్న క్రమంలోనే తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. సురేఖతో పాటు వారికి లీగల్ నోటీసులు మంత్రి కొండా సురేఖ తో పాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత కేకే మహేందర్ రెడ్డి పై పరువు నష్టం దావా వేసి నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా, పదే పదే తన పేరును ప్రస్తావించి కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయినా వదిలిపెట్టనన్న కేటీఆర్ ఇలా మాట్లాడే వారిపై తాను న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని ఇప్పటికే చెప్పిన కేటీఆర్ ఆధారాలు లేకుండా తన పేరును ప్రస్తావిస్తూ అసత్యాలు రాస్తున్న కొన్ని మీడియా సంస్థలకు యూట్యూబ్ ఛానల్స్ కు కూడా ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపైన అసత్యాలు ప్రచారం చేస్తే ముఖ్యమంత్రి అయినా వదిలిపెట్టేది లేదన్నారు. కొండా స్పందన ఏంటో ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్ గా తీసుకుంటున్న కేటీఆర్ ప్రస్తుతం కొండా సురేఖ తో పాటు, మరో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నేతలకు లీగల్ నోటీసులు పంపించారు. మరి కేటీఆర్ పంపించిన లీగల్ నోటీసులపై కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలా స్పందిస్తారో తెలియాల్సి ఉంది.

# ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకు వస్తారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఫోట్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకి వస్తారన్నారు. అందరి ఫోన్లు ట్యాప్ చేశారని.. విచారణలో అన్నీ బయటకు వస్తాయని తెలిపారు. కేటీఆర్ నోటీసులు ఇచ్చుకుంటే ఇచ్చుకో అని అన్నారు. తాము పద్ధతి ప్రకారం పనిచేస్తామన్నారు. మిషన్ భగీరథ తప్పుడు స్కీం అని వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన వాటర్ మేకానిజం కంటిన్యూ చేయొద్దని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తప్పు అని అన్నారు.

తమ ప్రభుత్వం గురించి కేటీఆర్ రైతులను అడిగితే తెలుస్తుందని.. తాము ఏం చేస్తామో సంవత్సరంలో చేసి చూపిస్తామన్నారు. రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌లో రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి రైతును మోసం చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో నాటి సీఎం, వ్యవసాయ మంత్రికి రైతుల కోసం ఎన్ని విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వర్షాలుపడలేదని.. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చిందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసం బీఆర్ఎస్ హడావిడి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు.

# పార్టీ,క్యాడర్, ప్రభుత్వానికి మధ్య వారధి

● మీడియా, కమ్యూనికేషన్ విభాగానికి సారథి ● టీపీసీసీ మీడియా చైర్మన్‌గా యువనేత, విద్యాధికుడు సామ రామ్మోహన్ రెడ్డి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభీష్టం ● మీడియా విభాగానికి ఇక జవసత్వాలు
● తాజా నియామకం తన బాధ్యతను మరింతగా పెంచిందని పేర్కొన్న రామ్మోహన్ రెడ్డి
● యువతకు ముఖ్యమంత్రి ఎనలేని గుర్తిపునిస్తున్నారని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీడియా మరియు కమ్యూనికేషన్స్ విభాగం చైర్మన్ గా సామ రామ రామ్మోహన్ రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టు టీపీసీసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలియజేశారు. పార్టీకి నిబద్ధత, అంకితభావంతో సేవలందిస్తున్న వనస్థలిపురం కు చెందిన రామ్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా ఈ పదవి కోసం ఎంపిక చేయడం జరిగింది. తనపై ఎంతో విశ్వాసం ఉంచి ఈ పదవిలో నియమించడం పట్ల ముఖ్యమంత్రికి రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేకుండా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో , నిబద్ధతతో చేస్తున్న సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం పట్ల సామ రా మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి యువతకు మరియు పార్టీ కోసం పని చేసే వారికి పట్ల పాజిటివ్ దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నారు అనడానికి తన నియామకమే ప్రబల నిదర్శనం అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దీర్ఘకాలిక భవిష్యత్తు పట్ల మరియు యువతకు అత్యధిక ప్రాధాన్యతను కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే చెల్లింది అని సామ రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

**విద్యాధికుడు**

ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీడియా మరియు కమ్యూనికేషన్స్ విభాగం చైర్మన్ గా నియమితులైన సామ రామ్మోహన్ రెడ్డి విద్యాధికులు. కంప్యూటర్ సైన్స్ లో పట్టభద్రులైన రామ్మోహన్ రెడ్డి మరోవైపు న్యాయవాద వృత్తిలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. తన విలువైన సమయాన్ని కాంగ్రెస్ పార్టీ కోసం వెచ్చిస్తున్నారు. సామ రామ్మోహన్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు కావడంతో పార్టీకి పూర్తిస్థాయిలో ఆయన సేవలను వినియోగించుకోవాలని నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవడం గమనించదగ్గ విషయం.

**బూత్ స్థాయి దాకా తిరుగులేని శక్తిగా కాంగ్రెస్**

ఇదిలా ఉండగా తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మీడియా మరియు కమ్యూనికేషన్స్ విభాగాన్ని సమీప భవిష్యత్తులో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని రా మోహన్ రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే ఆయన దృఢ చిత్రాన్ని ప్రకటించారు. మీడియా మరియు కమ్యూనికేషన్స్ విభాగానికి జవసత్వాలు కల్పించేందుకు కార్యాచరణ ను ఆయన ప్రారంభించారు. పార్టీకి అధికార ప్రతినిధిగా రాష్ట్రస్థాయిలో సమున్నతమైన రీతిలో ఆయన సేవలు అందించారు. ఆ దిశగా తన శక్తి యుక్తులను ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా బూత్ స్థాయి దాకా పార్టీకి తిరుగులేని విధంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

**బాధ్యతను పెంచింది**

ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న తనను టీపీసీసీ మీడియా మరియు కమ్యూనికేషన్స్ విభాగానికి చైర్మన్ గా నియమించడం తన బాధ్యతను మరింతగా పెంచిందని ఈ సందర్భంగా సామ రామ్మోహన్ రెడ్డి సూర్య ప్రతినిధితో పేర్కొన్నారు. ఆయన గాంధీభవన్ లో మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, నియోజకవర్గాల స్థాయిలో, మండలాల స్థాయిలో మరియు బూత్ స్థాయి లో కూడా పార్టీ ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో మీడియా మరియు కమ్యూనికేషన్ విభాగం అత్యంత క్రియాశీలక పాత్రను పోషించనున్నదని రామ రామ్మోహన్ రెడ్డి వివరించారు. దీనికి సంబంధించిన కార్యాచరణను ఎప్పటికప్పుడు ఆధునికరిస్తూ మున్నెన్నడు లేని విధంగా ముందుకు సాగుతామని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సామ రామ్మోహన్ రెడ్డి మీడియా మరియు కమ్యూనికేషన్స్ విభాగాన్ని పూర్తిస్థాయిలో సమాయత్తం చేసేందుకు నిర్ణయించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌వి డ్రామాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు బయటకు వస్తుంటే దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. అధికార పార్టీకి చెందిన డబ్బులను పోలీసు వాహనాలలో సరఫరా చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే దీనిని సీబీఐ దర్యాప్తుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టే వెంటనే సిబిఐ దర్యాప్తుకు ఇవ్వాలన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే అంశం కావున కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై గవర్నర్‌ను కలిసి జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ఆశ్చర్యకరమైన, జుగుప్సకరమైన వార్తలు బయటకు వస్తున్నాయన్నారు. కేటీఆర్.. హిందుగాలు బొందుగాలు అన్నదానికి కరీంనగర్ ప్రజలు మొన్న తీర్పు చెప్పారన్నారు. జై శ్రీరామ్ అనడం ఎవరి నమ్మకం వారిది.. జై శ్రీరామ్ అనడం తప్పని చెప్పండి అప్పుడు ప్రజలు చూసుకుంటారని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.

సూర్య

విజయవాడ
గురువారం
4 ఏప్రిల్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ఇజ్రాయెల్ చేస్తున్న దాడిలో ఎంతో మంది బలైపోతున్న , గాజ స్మశాన వాటికను తలపిస్తున్న హమాస్ అంతమే మా లక్ష్యం అనే ధోరణిలో ఇజ్రాయెల్ ఉంది. ఐక్య రాజ్య సమితి భద్రతమండలిలో కాల్పుల విరమణకు మొజాంబిక్ తీర్మానం చేయగా చాలా అరబ్బీక్ దేశాలు హర్షం వ్యక్తం చేశాయి. భద్రతా మండలిలో మొత్తం 15 దేశాలు ఉ ంటాయి. ఇందులో ఐదు శాశ్వత సభ్య దేశాలు, మిగిలినవి తాత్కాలిక సభ్య దేశాలు. ఈ తీర్మాణానికి 14 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి.

అమెరికా ఓటు వేయక, మిన్నకుండిపోయింది. దానితో తీర్మానం నెగ్గింది. ఇప్పుడు ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయక తప్పదు. ఒక వేళ తీర్మానం ఉల్లంగిస్తే ఇజ్రాయెల్ ఏకాకి అవుతుంది. రంజాన్ మాసం ముగింపుకు వచ్చింది. అయినా ఇంకా ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తూనే ఉంది ఇజ్రాయెల్ దాడి ఆగేటట్లు కనపడలేదు. ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం చేసినా ఇజ్రాయెల్ పాటించేటట్లు కనపడటం లేదు. కారణం అది రష్యా, ఉక్రైన్ యుద్ధం నిలుపుదల

## కాల్పుల విరమణ ఆగేటట్లు లేదు

చేయలేదు. పైగా సమితి కార్యదర్శి గుటేర్రస్ మాటలు అవి పట్టించుకోకపోవటమే.అదే బాటలో ఇజ్రాయెల్ నడుస్తుందేమో ననిపిస్తోంది. ఇక ఐక్యరాజ్య సమితి మాటలకు విలువ ఎక్కడ ఉంది. దేశాల మధ్య సయోధ్య, శాంతి పరిరక్షణ, సహాయ సహకారాలు అనే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఏర్పడింది. ఇప్పుడు దాని మాటే వినకపోతే ఐక్యరాజ్య సమితి ఉండి ఏమి లాభం.

దేశాలు సొంత నిర్ణయాలతో ముందుకు పోతున్నాయి. దాని వల్ల వచ్చే దుష్పరిణామాలు గ్రహించడం లేదు. ఇదే ఇప్పుడు జరుగుతోంది. ఎన్ని తీర్మాణాలు చేసినా ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయదు. అది తీవ్ర పట్టుదలతో ఉంది. హమాస్‌ను అంతం చేయాలనే పట్టుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ రంగం లో ఒంటరి అయినా ఫర్వాలేదు అనే మిషతో ఉంది. రంజాన్ మాసం అని కూడ పట్టించుకోలేదు. మా మీద దాడి జరిగినప్పుడు, మా పౌరులు, మహిళలు, పిల్లలు వారి దాడికి బలైనప్పుడు వీళ్ళు స్పందించలేదే. పైగా ఇప్పుడు కాల్పుల విరమణ చేయమంటున్నారు అనే వాదన ఇజ్రాయెల్ ది గా కనిపిస్తోంది. కాల్పుల విరమణ అమెరికా చేయమన్నా కూడ ఇజ్రాయెల్ లక్ష్య పెట్టలేదు.

అందు నిమిత్తమే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అమెరికా వెళ్ళలేదు. ఇంతవరకు ఇజ్రాయెల్ పక్షనా ఉన్న అగ్రదేశయ్యి హటాత్తు గా కాల్పుల విరమణ పాటించండి అని చెప్పటం ఇజ్రాయెల్ కు రుచించడం లేదు. ఒక వేళ కాల్పులు విరమిస్తే అది అది 'గాజా' కు అవకాశంగా మారుతుంది అనే ధోరణి లో ఇజ్రాయెల్ ఉంది. అందుకనే తమ దాడిలో చిన్నారులు, పౌరులు, మహిళలు బలి అయినా ఇజ్రాయెల్ కనికరించడం లేదు. చేసిన తప్పు అది అనుభవించాల్సిందే అనే కక్ష కనపడుతోంది. ఇప్పుడు కాల్పుల విరమణ, అది రంజాన్ మాసం ముగింపు దశలో పాటిస్తే ఎవరు హర్షిస్తారు, ఒక్క అరబిక్ దేశాలు తప్పా. కాల్పుల విరమణ తప్పక చేయాలి, భద్రతా మండలిలో తీర్మానం ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా వచ్చింది అని సమితి కార్యదర్శి చెప్పినా ఇజ్రాయెల్ పాటిస్తుందా!లేదా అనేది కచ్చితంగా తెలియడం లేదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఇంతటి యువశక్తి కలిగిన రాష్ట్రంలో ఇదా పాలన!?

- సొంత మీడియా ద్వారా శృతిమించి కొట్టుకొంటున్న సొంత డబ్బా
- లక్షల్లో యువతకు ఉద్యోగాలు కల్పించామని ప్రచారం
- చదువుకొన్న యువత భవితవ్యం వాలంటీర్‌ఉద్యోగానికి పరిమితమా?
- సి.ఎం.ఇ.వై నివేదిక ప్రకారం రాష్ట్రంలో నిరుద్యోగిత 6.6శాతానికి పెరిగింది
- జనవరి 1న నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇవ్వక పోవటం దుర్మార్గం





సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సొంత మీడియా ద్వారా కొట్టుకొంటున్న సొంత డబ్బా శృతిమించి వికటించనున్నది. ఇందుకు ఓ చిన్న ఉదాహర్టీరణ. అధికార పార్టీ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ఉద్దేశంతో కాబోలు సొంత ఛానెల్లో ఓ కార్యక్రమం మొదలు పెట్టారు. సూటు బూటు ధరించిన ఇద్దరు యాంకర్లు, వారికెదురుగా ప్రభుత్వ పథకాలు అందుకున్న కొందరు లబ్ధిదారులు ఉంటారు. యాంకర్లు తామే వారికి సగం జవాబులు అందిస్తూ ప్రశ్నలు వేస్తుంటారు. "చెప్పండి సుబ్బారావు గారూ.. ఈ ఐదేళ్లల్లో జగన్ గారి వల్ల మీరు ఏవిధంగా లబ్ధిపొందారు. మీ జీవన ప్రమాణాలు ఏవిధంగా పెరిగాయో వివరిస్తారా?" సీనియర్ యాంకర్ ప్రశ్న. సదరు సుబ్బారావు గారు "నాకిద్దరు కొడుకులండి.. పెద్దవాడు బీకాం కంప్యూటర్స్, ఐదేళ్లుగా గ్రామ వాలంటీర్గా పనిచేస్తున్నాడు. రెండోవాడు ఎంబీఏ చేసి రెండేళ్లయింది. జగన్గారి పుణ్యమా అని రెండోవాడు కూడా వాలంటీర్గా జాయిన్ అయ్యాడండీ.. ఇప్పుడు మాకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా మా కుటుంబం హాయిగా బ్రతుకుతోందండి" అంటూ అతను తన్మయత్వంతో చెబుతుంటే.. జూనియర్ యాంకర్ మెడలోని 'టై'ని సరిచేసుకొంటూ "ఈ సంగతి ఆ ప్రతిపక్షం వాళ్లకు వినబడేట్టు గట్టిగా చెప్పండి.. తెల్లారి లేస్తే జగన్ గారి మీద పడి ఏడుస్తుంటారు" అని ముక్తాయింపు ఇస్తాడు.

ఇదొక్క ఉదాహరణ చాలు.. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్లోని చదువుకొన్న యువత భవితవ్యం ఎంత గొప్పగా ఉందో చెప్పడానికి. లక్షల్లో యువతకు ఉద్యోగాలు కల్పించామని అధికార పార్టీ వేసుకొంటున్న దండోరా వెనుకనున్న అసలు నిజం ఇది. కంప్యూటర్ పట్టభద్రులు, ఉన్నత చదువులు చదువుకొన్న యువతకు రాష్ట్రంలో వాలంటీర్ను మించిన ఉద్యోగాలు లభించడం లేదన్నది ఓ చేదు వాస్తవం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనప్పుడు యువత మాత్రం ఏం చేస్తుంది? నెలకు నాలుగైదు వేల రూపాయల జీతంతో ఉద్యోగాల్లో చేరిన యువత భవిష్యత్ ఏమిటి? సిగ్గును దాచుకోవడానికి ఫిగీఫ్ (ఆకు)ను ఆడమ్, ఈవ్ల కప్పుకొన్నట్లుగా అనివార్యంగా చిరుద్యోగం కంటే తక్కువ ఉద్యోగాలు చేపట్టిన యువతకు చదివిన చదువుకు, చేస్తున్న ఉద్యోగానికి, లభిస్తున్న జీతానికి ఎక్కడా పొంతన లేదు? ఈ లెక్కన వారు జీవితంలో ఎప్పటికి స్థిరపడగలరు?

సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సి. ఎం.ఇ.వై) నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4శాతంగా ఉన్న నిరుద్యోగిత 2023 డిసెంబర్ నాటికి 6.6శాతానికి పెరిగింది. ఇదే నివేదిక ప్రకారం రాష్ట్రంలో నిరుద్యోగ పట్టభద్రులు 35. 14శాతంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ (పిఎల్ఎఫ్ఎస్) నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్ నిరుద్యోగ రేటులో దేశంలో తెలంగాణది 9వస్థానం కాగా, ఆంధ్రప్రదేశ్ తొలిస్థానం. అంటే వెనుకబడిన రాష్ట్రాలుగా పేరు పొందిన బీహార్, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో కంటే ఏపీలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ఎక్కువగా ఉన్నారని అర్థమవుతోంది. అధికారంలోకి రాగానే వెంటనే 2.30లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతియే టా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామంటూ ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్రెడ్డి నిరుద్యోగులకు నమ్మకంగా చెప్పారు. ఇదే హామీని మేనిఫెస్టోలో చేర్చారు. సోషల్ మీడియాలో దీనిపై చాలా రోజులుగా "జగన్ జనవరి 1న నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇవ్వడం లేదు గానీ సాక్షి క్యాలెండర్ ఇస్తున్నా రు" అంటూ ట్రోలింగ్ చేస్తున్నారు.

నిజానికి దేశంలో అద్భుతమైన సహజ వనరులు, చురుకైన మానవ వనరులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్కు పేరుంది. రాష్ట్రం నుంచి ప్రతి యేటా జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యా ర్యాంకులు పొందే యువత సంఖ్య గణనీయంగా ఉంది. ముఖ్యంగా ఐటీ-బీపీవో రంగం ఇప్పటికీ యువతకు పెద్దపీట వేస్తోంది. లక్షల సంఖ్యలో ఈ రంగం యువతకు ఉద్యోగాలు కల్పిస్తోంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విభజిత ఆంధ్రప్రదేశ్లో 2014-19 మధ్య కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా విశాఖపట్నాన్ని ఐటీ హబ్ చేయడానికి ప్రయత్నించారు. ఐదేళ్లలో 4 భాగస్వామ్య సదస్సులు నిర్వహించి ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీలతోపాటు ఇతర రంగాలకు చెందిన సంస్థలను రాష్ట్రానికి తేవడానికి కృషి చేశారు. ప్రతియేటా దావోస్కు వెళ్లి రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకర్షించడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. నూతనంగా 'డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్కు' విధానం తెచ్చి.. రాష్ట్రంలో ఏర్పాటయ్యే కంపెనీలకు పలు రాయితీలు అందించారు. ఆయా కంపెనీలు అందించే ఉద్యోగాలను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా తగిన ఇన్సెంటివ్లు వాటికి కల్పించారు. ఈ చర్యల వల్ల విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమ కుదురుకోవటం మొదలైంది. హైదరాబాద్కు సమాంతరంగా విశాఖపట్నం ఐటీ రంగంలో ఎదుగుతోందని అనుకొంటున్న సమయంలోనే 2019లో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి రావడంతో ఈ పరిస్థితి మొత్తం తలకిందులయ్యింది. కేవలం చంద్రబాబు నాయుడికి పేరు వస్తుందనే దుగ్ధతో ముందు వెనుకా ఆలోచించకుండా, తను తీసుకొంటున్న అనాలోచిత చర్యల వల్ల లక్షలాది మంది యువత భవిత నాశనం అవుతుందన్న వివేచన లేకుండా.. జగన్మోహన్రెడ్డి డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్క్ విధానాన్ని రద్దు చేసిపడేశాడు. దాంతో, దాదాపు 100 చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలు కార్యకలాపాల్ని విరమిం చుకొని పొరుగు రాష్ట్రాలకు తరలిపోయా యి. జగన్ హస్వదృష్టి, అకారణ ద్వేషాన్ని చూసి ప్రముఖ దిగ్గజ కంపెనీలైన ఐబీఎం, హెచ్ఎస్బీసీ వంటివి కూడా గుడ్బై చెప్పి నిష్క్రమించాయి.

కొత్త కంపెనీలు ఏర్పాటయితే వాటివల్ల ప్రత్యక్షంగానే కాదు పరోక్షంగా కూడా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నది ఒక్క జగన్కు మాత్రమే తెలిసి ఉండకపోవచ్చు! ఐటీ-బీపీవో కంపెనీలు కొత్తగా వచ్చాకనే హైదరాబాద్లో రియల్ ఎస్టేట్, రవాణా, హార్టికల్, హాస్పిటాలిటీ తదితర రంగాలు అభివృద్ధి చెంది తద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ఇక, చంద్రబాబు నాయుడు మీద బురద జల్లడానికి సీమెన్స్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందనే నెపంతో ఆ సంస్థ అనుబంధ నైపుణ్య కేంద్రాలను మూత వేయించారు. ప్రతియేటా 70వేల మందికి హైఎండ్ నైపుణ్యాలు అందించే కేంద్రాలు మూతపడటంతో.. యువతకు లభించాల్సిన ఉద్యోగాలు దక్కకుండాపోయాయి. ఆంధ్రప్రదేశ్లోని ప్రభుత్వ ఒంటెత్తు పోకడలు యువతకు శాపంగా మారగా, పొరుగునున్న తెలంగాణ రాష్ట్రం నెత్తిన పాలు పోసినట్లయింది. తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన అనుకూల విధానాలతో అక్కడ పనిచేసే ఐటీ ఉద్యోగుల సంఖ్య 9లక్షలకు చేరింది. ఆంధ్రప్రదేశ్లో ఎంతమంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే, గణాంకాలు వెల్లడించే వారేలేరు.

ఇక రాష్ట్రంలో ప్రతియేటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ, ఆ తర్వాత కూడా కొనసాగింది. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా 2014-19 మధ్య ఖాళీగా ఉన్న 18వేల మంది టీచర్ పోస్టులను భర్తీ చేయగా, ప్రతియేటా మెగా డీఎస్సీ అని చెప్పిన జగన్మోహన్రెడ్డి.. చివరి ఏడాదిలో మాత్రమే 6వేల టీచర్ల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ ఉద్యోగార్థులను మోసం చేశారు. ఇక, నిరుద్యోగులకు ఇస్తానన్న భృతిగానీ, ప్రభుత్వ పనుల్లో, కాంట్రాక్టులలో నిరుద్యోగ యువతకు భాగస్వామ్యం కల్పిస్తామనే మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి. పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ స్టేట్ సర్వీస్ కమీషన్ను ఓ రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి, తగిన అర్హతలు లేని వారిని సభ్యులుగా చేసి దాని ప్రతిష్టను దిగజార్చారు. సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కాగా, ఉద్యోగాలు, ఉపాధి లేని యువత నైరాశ్యంలో మునిగిపోయి పెడమార్గం పడుతున్నట్లు వార్తలొస్తున్నాయి. 2020-2023 మధ్య 3ఏళ్ల కాలంలో 21,575 మంది యువత ఆంధ్రప్రదేశ్లో ఆత్మహత్యలకు పాల్పడినట్లు సాక్షాత్తు కేంద్ర కార్మిక మంత్రి రామేశ్వర్ పార్లమెంట్లో వెల్లడించారు. అదేవిధంగా ఈ ఐదేళ్లల్లో గంజాయి అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో నివేదిక స్పష్టం చేసింది. ఎక్కడైతే మత్తు పదార్థాల లభ్యత ఎక్కువగా ఉంటుందో, అక్కడ మార్కెట్ విస్తరిస్తుందని, పీర్ ఇంపాక్ట్ (ప్రభావం) ఎక్కువగా ఉంటుందని, అలాగే మాదక ద్రవ్యాల సరఫరా మాఫియాలు సదరు ప్రాంతాన్ని హబ్ మార్చుకుంటాయని నిపుణులు చాలా కాలంగా హెచ్చరిస్తున్నారు. కానీ, ఈ సమస్యపై జగన్ ప్రభుత్వం మాత్రం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. ఇంకోపక్క రాష్ట్రంలో నాసిరకం 'మద్యం' సరఫరా చేస్తుండటం వల్ల అది యువత పాలిట స్లోపాయిజన్గా పనిచేస్తూ వారి ఆరోగ్యాల్ని దెబ్బతీస్తోంది. దశల వారీగా మద్యపాన నిషేధం చేస్తానని, లేదంటే.. ఎన్నికల్లో ఓట్లే అడగనని చెప్పిన జగన్మోహన్రెడ్డి ఈ ఐదేళ్లల్లో మద్యం ధరల్ని పెంచి 'జె' బ్రాండ్ మద్యంతో సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా యువత సంఖ్య అధికంగా ఉంటే దానిని 'డెమోగ్రఫిక్ డివిడెండ్'గా చెప్పుకొంటారు. అంటే, యువత సంఖ్య ఎక్కువగా ఉండటం ఏ రాష్ట్రానికైనా అనుకూల అంశం. కానీ, జగన్ అధికారంలో ఉండటం రాష్ట్ర యువతకు 'ప్రతికూల అంశం'గా పరిణమించింది. ఈ భయానకమైన వర్తమానాన్ని వీడి ఇకపై అందమైన భవిష్యత్తును పునర్ నిర్మించుకోవాలంటే రాష్ట్రంలోని యువత.. తమ పాలిట యమకింకరుడిగా మారిన పాలకుణ్ణి వదిలించుకోవాల్సిందే!.

# ప్రజాస్వామిక విలువలకు భంగం.. గోప్యత బహిరంగం..!

- తీగ లాగితే డొంక కదిలినట్టు ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- ఫోన్ ట్యాపింగ్ తో బడా, బడా నేతల మైండ్ బ్లాంక్ అయ్యే విషయాలు
- స్వపక్ష, విపక్ష నేతలు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టుల ఫోన్ల హ్యాకింగ్
- ఎలాగైనా అధికారం నిలుపుకోవాలన్న తాపత్రయంతో ట్యాపింగ్?
- ప్రభాకర్ రావు నోరు విప్పుతేకాని అసలు కుట్రదారులెవరనేది తేలేది

డాక్టర్ సంగని మల్లేశ్వర్,
-9866255355



రోజుకో ట్విస్ట్ తో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం సృష్టిస్తుంది. ఇజ్రాయెల్ కు చెందిన 'పెగాసస్' ఫోన్ ట్యాపింగ్ నిఘా సాఫ్ట్ వేర్ పుణ్యమాని బీఆర్ఎస్‌కు కోలుకొని షాక్ తగిలింది. కేసీఆర్ ప్రభుత్వం హ్యాకింగ్ కు పాలపడిందన్న ఆరోపణలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత జరుగుచున్న పరిణామాలతో బలం చేకూరింది. కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడానికి ప్రతిపక్ష నాయకుల కదలికలను పసిగట్టేందుకు నిఘా పెట్టింది.ప్రజలు మార్పుకోవడంతో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం తీగ లాగితే డొంక కదిలినట్టు ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో డిఎస్పీ ప్రణీత్‌రావు ద్వారా వెలుగులోకి వస్తున్నా అంశాలు రోజుకో మలుపు తిరుగుతూ నివ్వెరపోయేలా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఇప్పటి వరకు అరెస్టు అయినా అధికారులు చెప్పిన పేరు నాడు ప్రతిపక్ష నేత రెండు ఏండ్ల క్రింద ఆరోపించిన ప్రభాకర్ రావు అనేది స్పష్టంగా కన్పిస్తుంది. రేవంత్ బహిరంగంగానే కబడ్డీ ఆడినారు కదా? అటువంటిది అయన నివాసం అడ్డగా ట్యాపింగ్ చేసి అధికారం కోల్పోయినారు తప్ప, సాధించింది ఏమి లేదు కదా? స్వంత మనుషులు సైతం తాగి, తడిపి మాట్లాడిన అంశాలతో బేజారయ్యే పరిస్థితి తప్పినా.. అధికార మార్పిడి జరగి, ఫోన్ ట్యాపింగ్‌తో బడా, బడా నేతల మైండ్ బ్లాంక్ అయ్యే విషయాలు బాహ్య ప్రపంచానికి తెలుస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దాని ప్రభావం తీవ్రంగా ఉండే ప్రమాదం ఉందనే అభిప్రాయం ఏర్పడింది. ట్యాపింగ్ చేసిన డేటాను ధ్వంసం చేసేందుకు బందిపోట్లు ఉపయోగించిన విధంగా కట్టర్లువాడి హార్డ్ డిస్క్ దొం గలించి అడవి పాలు చేయడాన్ని పౌరసమాజం తప్పుపడుతుంది. ప్రభాకర్ రావు నోరు విప్పుతేకాని అసలు కుట్రదారులెవరనేది తేల దంటే అతిశయోక్తికాదు. నాడు కేంద్రంపై ఆరోపణలు చేసిన కేసీఆర్ నాయకులను చెప్పుచేతుల్లో పెట్టుకోవడానికి కేంద్రం అవలంబించిన 'పెగాసస్' నిఘాతో నమ్ముకొని బొక్కా బోర్లా పడ్డారనే విమర్శ ఉంది.

మోడీ ప్రభుత్వం కేసీఆర్ ను కట్టడి చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తుందనే బలమైన ఆరోపణ నాటి తెలంగాణ ప్రభుత్వం చేసింది. పెగాసస్ సాఫ్ట్ వేర్ సహాయంతో అనుమానిత స్వపక్ష, విపక్ష నేతలు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టుల ఫోన్లను హ్యాకింగ్ చేసి వారి వ్యక్తిగత సంభాషణలు, గోప్యతను బట్టబయలు చేసేందుకు అధికార వర్గాలు కుట్ర చేస్తున్నారని, 2021 జూలై మాసంలో అంతర్జాతీయ స్థాయి మీడియా బ్రేకింగ్ న్యూస్ గా కథనాలు వెలువడ్డాయి. అలర్ట్స్ గమనించిన ప్రముఖ జర్నలిస్టులు అనుమానంతో ల్యాబ్ కి పంపి పెగాసస్ సాఫ్ట్ వేర్ హ్యాకింగ్ లో చిక్కుకున్నారని 'ది వైర్ వార్తా సంస్థ వెబ్సైట్' ఎడిటర్ సిద్దార్థ,ఆర్గనైజ్డ్ క్రైమ్స్ అండ్ కరప్షన్ రిపోర్ట్ ప్రాజెక్టు సౌత్ ఆసియా ఎడిటర్ ఆనంద్ మంగాల్నే ఫోన్లను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారని అమినిస్టీ ఇంటర్ నేషనల్ సంస్థ వెల్లరించింది. గతంలో విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా ఫోన్ల హ్యాకింగ్ పై నిలదీశారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఇదే తరహాలో విమర్శలు చేసాయి. ఈ వివాదాన్ని కప్పిపుచ్చేందుకు ప్రణాళిక ప్రకారం యాపిల్ సంస్థపై ఒత్తిడి తెచ్చి,వచ్చిన సందేశాలు మేమే స్వయంగా పంపించామని చెప్పించి బుకాయించింది. నాడు మహాభారతంలో ధర్మరాజు అశ్వత్థమా హతః కుంజరః అన్నట్లుగా కప్పి పుచ్చుకోవడానికి ఈ సమస్య మనదేశానికే కాదు,ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లోని ఐఫోన్ యూజర్స్ అందరికి అలర్టులు వెల్లినాయని ప్రసిద్ధి గాంచిన ఆపిల్ సంస్థ నమ్మబలికింది. తెలంగాణ రాష్ట్రానికి వచ్చేసరికి ఓటుకు నోటు కేసు విషయంలో చంద్రబాబు టార్గెట్‌గా ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే ఆరోపణ టిడిపి చేసింది. ఎమ్మెల్యేల ఎరా కేసులో ట్యాపింగ్ కీలకంగా మారిందనే బీజేపీ ఆరోపణ చేసింది. ఒకానొక సమయంలో నాటి తెలంగాణ గవర్నర్ తమిళసై నా ఫోన్ కూడా ట్యాపింగ్ చేస్తున్నారని బలంగా ఆరోపించారు. యూపీఏ రెండు సార్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతలవే కాకుండా మిత్రపక్షాల నేతల ఫోన్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాప్ చేసిందనే ఆరోపణలు వచ్చాయి.

తెలంగాణలో ఎలాగైనా అధికారం నిలుపుకోవాలన్న తాపత్రయంతో అధికార పక్షమైన భారత రాష్ట్ర సమితి అనుమానిత స్వపక్షం, విపక్షంలోని శత్రువుల డేటా సేకరించి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసింది. జుకర్ బర్గ్ చేసింది ప్రపంచ స్థాయి కుంభకోణం అయితే కావచ్చు కానీ, కేసీఆర్ పాల్పడింది రాష్ట్ర స్థాయి ఫోన్ ట్యాపింగ్ అయినా చాలా తీవ్రమైంది. మావోయిస్టుల పేరుతో ఇజ్రాయిల్ ,రష్యా నుంచి అత్యాధునిక పరికరం దిగుమతి చేసుకొని వ్యక్తిగత సమాచారం సేకరించడం, విపక్ష నేతలు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల సంభాషణలను దొంగిలించడం చట్టరీత్య నేరం ఇలాంటి చట్ట,వ్యతిరేక కార్యకలాపాలకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పూనుకోవడం అనైతికంగా భావిస్తున్నారు.సరిగ్గా ఐదేండ్ల క్రింద కేంబ్రిడ్జ్ అనాలిటికా అనే కంపెనీ వార్తల్లోకెక్కింది.ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, దాన్ని రాజకీయ పార్టీలకు అమ్ముకుందని పెద్ద దుమారమే రేగింది.కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ లేకుండా అధికార దుర్వినియోగం చేసి ఫోన్ ట్యాపింగ్ ద్వారా లబ్ధి పొందాలనుకోవడం చట్టరీత్య నేరం. విచ్చలవిడి గా అధికార దుర్వినియోగం చేస్తామంటే సైబర్ క్రైమ్ చూస్తూ ఊరుకోదు. 1988లో కర్ణాటకలోని రామకృష్ణ హెగ్డే ప్రభుత్వం ట్యాపింగ్ తోనే కుప్పకూలింది. వ్యక్తిగత గోప్యత, ప్రాథమిక హక్కులకు భంగం కలిగించిన దశాబ్దాలుగా భారీ మూల్యం చెల్లించుకున్నాయి. రెండు ఫోన్లు ట్యాప్ చేస్తే ఏమైతదని టికునాలు తీయడం సమాజం తప్పుపడుతుంది.నాయకులు తమ ఆర్థిక రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు ప్రణీత్ రావును పణంగా పెట్టినారనే భావం నెలకొంది. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ అధికారదాహంతో ఇజ్రాయిల్, రష్యా నిఘా పరికరాలు పెట్టి ప్రజాస్వామిక విలువలకు భంగం కల్గించి బీఆర్ఎస్ నిండా మునిగిందనే అభిప్రాయం ఏర్పడింది. ఈ తతంగంలో కేసీఆర్ సామాజిక వర్గం క్రియాశీలకంగా పనిచేయడం గమనార్హం.

# ఓటరు డబ్బుకు దాసోహమయితే ప్రజాస్వామ్యం ఖుని

మాములుగా అయితే ఏ ఒక్కరూ కూడా ఉడతాభక్తిగా తమ డబ్బులను ఇతరులకు ఇవ్వడమే, పేదవారికి దానం చేయడమో జరుగదు. అయితే ఈ ఎలక్షన్స్ పుణ్యమా అని కొంతమంది పార్టీల నాయకులు ప్రజల ఓట్లకు గాలం వేసేందుకు డబ్బు అనే వజ్రాయుధాన్ని అత్యంత సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ వుంటారు అనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం. ఇది ఇలా వుంటే ఎన్నికల కోడ్ అమలులో వున్న ఈ పరిస్థితుల్లో పోలీసు వారు తమ విధి నిర్వహణలో రోడ్లపై వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తున్నప్పుడు ఆ తనిఖీల్లో లక్షలాది రూపాయలు బయటపడుతుండటం ఆ విచ్చలవిడి డబ్బు ఖచ్చితంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకై ఉపయోగించే డబ్బు అని నిర్ధారణ అవుతుండటాన్ని బట్టి ఈ ప్రజాస్వామ్యంలో డబ్బు అనేది ఎంతటి బలమైన సాధనంగా తమ విశ్వ రూపాన్ని, ప్రతాపాన్ని చూపుతున్నదో మనం ఇట్టే ఊహించవచ్చు. అయితే అయా పార్టీల గెలుపు అవకాశాలను తీవ్ర స్థాయిలో ప్రభావితం చేసే నిర్ణయాత్మక శక్తులు మాత్రం ఖచ్చితంగా మన ఓటరు దేవుళ్లే అనడంలో ఎలాంటి అవాస్తవానికి తావు లేదు. అయితే ఈ ఓటరు దేవుళ్ళు పొరపాటున ఈ డబ్బు అనే బలహీనతకు దాసోహమయ్యి స్వేచ్ఛగా వేయాల్సిన తమ అమూల్యమైన ఓటును కాసులకు అమ్ముడుపోయి ఓటు వేస్తే మాత్రం మన ప్రజాస్వామ్యం నిట్ట నిలువునా ఖుని అయ్యినట్లే. అయితే ఓటరు దేవుళు ఎప్పుడు అయితే డబ్బు అనే మాయల మంత్రదండానికి ఆశపడి, కక్కృతి పడి, లాలూచి పడి తమ ఓటును అమ్ముకున్నారంటే మాత్రం అంతకుమించిన దౌర్భాగ్యం, దారుణం మరొకటి ఈ ప్రజాక్షేత్రంలో ఉండదు కాక ఉండదు. అంటే దీని అర్థం అందరూ ఓటర్లు డబ్బుకు అమ్ముడు పోతారు అని కాదు, కొందరు నిరక్షరాస్యులు,డబ్బు అత్యవసరం వున్న పూట కూడా జరుగడం గగన కుసుమం అయిన నిరుపేదలు పొరపాటున తమ



ఓటును అమ్ముకున్న కూడా కొంతమంది అయా పార్టీలనాయకుల ముందు తమ హక్కులను, లక్ష్యాలను కాలదన్ని మరీ వారి కాళ్ళ ముందు వారంతా జాగిర్ల పడినట్లే లెక్క. కాబట్టి ఇకనైనా ప్రతి ఒక్క ఓటరు దేవుడు కూడా తమ స్వాభిమానానికి, నైతికత తో కూడి న తమ ఓటు హక్కుకు కట్టుబడి ఎలాంటి పరిస్థితుల్లో ఈ డబ్బు అనే మాయలో పడి తమ వ్యక్తిత్వాన్ని అమ్ము కునే స్థాయికి దిగజారిపోకూడదు. ఎందుకంటే ఎప్పుడయితే ఓటరు మహాశయులు తమ ఓటును డబ్బుతో ముడిపెడతారో ముమ్మందు మీరు ఏదేని సమస్య పై ప్రజాప్రతినిధులను ప్రశ్నించే, నిలదీసే అవకాశాన్ని ఖచ్చితంగా, చేజేతులారా కోల్పోతారు అనే పచ్చి యదార్థమైన విషయాన్ని ఎలాంటి పరిస్థితుల్లో మీరు మరువకూడదు.

ఏదిఏమైన డబ్బు పోగుట్టుకుంటే మళ్ళీ ఎలాగోలా సంపాదించుకోవొచ్చు, అయితే డబ్బుకు ఆశపడి ఏకంగా మన విలువైన వ్యక్తిత్వాన్నే అమ్ముకొని మరీ ఓటు వేసే కు సంస్కృతికి మనం బీజం వేశామంటే మాత్రం ఖచ్చితంగా అది మన దిగజారుడు వ్యవహారశైలికి ఓ ప్రబల నిదర్శనంగా నిలువడం తథ్యం. కాబట్టి ఓటరు మహాశయులం అయిన మనమందరం నైతిక విలువలకు పెద్ద పీట వేసి,మంచి నడవడిక ఉన్నత వ్యక్తిత్వంతో మన అత్యంత ప్రతిష్టాత్మక ఓటును ఎవరి ప్రాద్భలం, ఒత్తిడి ప్రమేయం ఏ మాత్రం లేకుండా ఓటుకు నోటు అనే అనాగరిక ధోరణికి గుడ్ బై చెప్పి, స్వేచ్ఛగా, నిర్భయంగా మనకు నచ్చిన నాయకునికి ఓటు వేసి మన వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టుకుందాం. ఏమైనా అతి త్వరలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ లో విచ్చలవిడిగా లక్షల రూపాయలను ఎరవేసి మరీ ఎలాగోలా ఓటరు మహాశయులను మభ్య పెట్టి తమ పని కానించుకుందాం అనే కొంతమంది అయా పార్టీల నాయకుల కుట్రలు, కుతంత్రాలకు ఓటరు దేవుళ్ళు బలి అవ్వకుండా, శునకాలకు బిస్కెట్ లు ఇచ్చి వాటిని ఎలా వశబరచుకుంటారో అ స్థాయికి మన ఓటరు దేవుళ్ళు దిగజారిపోకుండా తమ స్వార్థం, స్వలాభం కోసం కొంతమంది పార్టీ నాయకులు ఇచ్చే డబ్బును ఖచ్చితంగా, ఖరాకండిగా మన ఓటరు దేవుళ్ళు తిరస్కరిస్తే మన ప్రజాస్వామ్యం మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా వర్ధిల్లడం తథ్యం! ఇక ఏమి చేయాలి అనేది అంతా మన ఓటరు దేవుళ్లపై ఆధారపడి ఉంది. వారు ఇచ్చే తాయిలాలకు అమ్ముడు-పోయి వారికే ఓట్లు వేస్తారో లేదా వారిచ్చే డబ్బుకు జై కొట్టకుండా, తల ఆడించకుండా వారి అభ్యర్థనను సున్నితంగా తిరస్కరించి తమ ఓటు విలువను కాపాడుకుంటారో అంతా ఓటరు దేవుళ్ళం అయిన మన చేతుల్లోనే ఉంది! జై హింద్! జయహో భారత్! హమారా భారత్ మహాన్!

- బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# బిజినెస్



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

● సెన్సెక్స్ 27 పాయింట్లు ● నిఫ్టీ 18 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికాలో వెలువడిన తాజా గణాంకాల ప్రభావంతో వడ్డీ రేట్ల తగ్గింపు తాత్సారం కావొచ్చన్న అంచనాలతో ప్రపంచ మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. దీని ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. దీంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఉదయం సెన్సెక్స్ 73,757.23 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,540.27 - 74,151.21 మధ్య చలించింది. చివరికి 27.09 పాయింట్ల నష్టంతో వద్ద 73,876.82 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 18.65 పాయింట్లు నష్టంతో 22,434.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.43గా ఉంది.

సెన్సెక్స్‌లో ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, టీసీఎస్, భారతీ ఎయిర్టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడగా.. నెస్లే ఇండియా, కోటక్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 89.12 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,291 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



### హైగ్ రెస్టారెంట్ యజమాని పల్లవికి
## స్విగ్గీ మహిళా పారిశ్రామిక పురస్కారం

కాకినాడ: కాకినాడకు చెందిన హైగ్ మల్టిక్యూసిన్ రెస్టారెంట్ యజమాని కాకిలేటి పల్లవికి స్విగ్గీ మహిళ పారిశ్రామికవేత్తల ప్రతిభా పురస్కారం లభించింది. ఈ మేరకు స్విగ్గీ ఆధ్వర్యంలో ఆమె మార్పు- ప్రాంతీయ విస్తరణ అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్విగ్గీ 'షీ ది చేంజ్' ప్రారంభోత్సవంలో కాకిలేటి పల్లవిని సత్కరించి అవార్డు ప్రధానం చేశారు. స్విగ్గీ ఈ చొరవ భారతదేశంలో మహిళా వ్యవస్థాపకతను జరుపుకున్న క్రమంలో షీ ది చేంజ్‌ను ప్రారంభించిందని స్విగ్గి గ్రూప్ సీఈఓ శ్రీహర్ష మెజెటీ, ఫుడ్ మార్కెట్‌ప్లేస్ సీఈఓ రోహిత్ కపూర్ తెలిపారు. భారతదేశంలోని ఆహార పానీయాల పరిశ్రమ ప్లాట్‌ఫారమ్‌లో 50,000 కంటే ఎక్కువ స్త్రీలు నిర్వహించే రెస్టారెంట్లతో, ప్రతి రెస్టారెంట్‌లో సగటున ఆరుగురు ప్రత్యక్ష ఉద్యోగులు పనిచేస్తున్నందున, సుమారు మూడు లక్షల ఉద్యోగాలను సృష్టించగలరని ఐదన్నారు. ఈ వ్యాపారవేత్తల పరివర్తన సామర్థ్యాన్ని స్విగ్గీ విశ్వసించిందన్నారు. దేశ జీడీపీలో మూడు శాతం వాటా కలిగిన ఆహారం పానీయాల రంగానికి ఇది వారి సహకారం యొక్క ప్రారంభం మాత్రమే అన్నారు. ప్రధానమంత్రి 'నారీ శక్తి' దార్శనికతకు అనుగుణంగా, శ్రామికశక్తిలో మహిళల చేరికను ప్రోత్సహించడంలో దాని పాత్రకు కూడా ఈ చొరవ ప్రశంసలు అందుకుందన్నారు. ఇది ఆహార, పానీయాల పరిశ్రమలో మహిళా వ్యవస్థాపకతను గుర్తించడం జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఆహార పానీయ పరిశ్రమకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్కార్ గ్రహీత హైగ్ మల్టిక్యూసిన్ రెస్టారెంట్ కాకిలేటి పల్లవిని అభినందించారు.



## ప్యాకేజింగ్ ఫిల్మ్ ప్రొడక్షన్‌ను ప్రారంభిన యుఫ్లెక్స్



నోయిడా: యుఫ్లెక్స్ విస్తరణ, ఆవిష్కరణల ప్రపంచ ప్రయాణంలో పాలీ-కండెన్స్‌ల పాలి స్టర్ చిప్‌లను వాణిజ్యీక రించడాన్ని విజయవం తంగా ప్రారంభించింది. అదనంగా, రష్యాలోని తన అనుబంధ సంస్థ ఫ్లెక్స్ ఫిల్మ్స్ రస్ ఎల్ఎల్‌సి ద్వారా రష్యాలో సంవత్సరానికి 18,000 మెట్రిక్ టన్నుల ( స్థాపిత సామర్థ్యంతో 6.5 మీటర్ల వెడ ల్పు గల కాస్ట్ పాలీప్రొఫైలిన్ ఫిల్మ్ లైన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. : యుఫ్లెక్స్ పాలిస్టర్ చిప్ల తయారీ కర్మాగారం సంవత్సరానికి 168,000 మెట్రిక్ టన్నుల ఆకట్టుకునే ఇన్‌స్టాల్ సామర్థ్యాన్ని కలిగి ఉంది, దాని నిలువు ఏకీకరణ పాదముద్రను విస్తరించడంలో కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. పానిపట్ ప్లాంట్ ప్రాథమికంగా పాలీ-కండెన్స్‌ల పాలిస్టర్ చిప్‌లను తయారు చేస్తుంది, ఇది ప్యాకేజింగ్ ఫిల్మ్‌లను ఉత్పత్తి చేయడానికి అవసరమైన కీలక ముడి పదార్థం. దాని అంతర్గత ప్యాకేజింగ్ ఫిల్మ్ ప్రొడక్షన్‌ను అందించడంతో పాటు, ఈ సౌకర్యం థర్డ్-పార్టీ కస్టమర్లను అందిస్తుంది, భారతదేశంలో ప్యాకేజింగ్ ఫిల్మ్ ఇండస్ట్రీ యొక్క వృద్ధి, స్థిరత్వానికి దోహదపడుతుంది. పానిపట్ సౌకర్యం నోయిడా, నేషనల్ క్యాపిటల్ రీజియన్, కర్నాటకలోని ధార్వాడ్‌లో కంపెనీ యొక్క ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు ఇండియా ఫుట్‌ప్రింట్‌ను పూర్తి చేస్తుంది, దేశవ్యాప్తంగా ఉన్న దాని ప్యాకేజింగ్ ఫిల్మ్ కస్టమర్లకు సేవ చేయడంలో ఉనికి, సామర్థ్యాలను మరింత పటిష్టం చేస్తుంది. ఈ సందర్భంగా నోయిడా: యుఫ్లెక్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ చతుర్వేది మాట్లాడుతూ, పానిపట్‌లో మా పాలిస్టర్ చిప్స్ ప్లాంట్, రష్యాలో లైన్‌ను ప్రారంభించడం పట్ల మేము చాలా ఉత్సాహంగా ఉన్నాము. గతంలో కంటే ఇప్పుడు, మా కస్టమర్లు తమ సరఫరా గొలుసులో విశ్వసనీయత, వేగం, నాణ్యతపై ఆసక్తిని కలిగి ఉన్నారు మరియు ఈ విస్తరణ ఆ అంచనాలను అందుకోవడానికి మమ్మల్ని అనుమతిస్తుంది. ప్యాకేజింగ్ పరిశ్రమ యొక్క ఎప్పటికప్పుడు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి మేము మా నిలువు ఏకీకరణ వ్యూహంపై ఆధారపడుతున్నాము, కొత్త సామర్థ్యాలు, విస్తరించిన ప్రపంచ పాదముద్ర, నుండి పరిశ్రమ ఆశించే నాణ్యత, ఆవిష్కరణ మరియు అనుకూలీకరించిన పరిష్కారాలను అందించగల సామర్థ్యంపై బెట్టింగ్ చేస్తున్నాము. అధునాతన సాంకేతికత, స్థిరమైన పద్ధతులను ఉపయోగించడం ద్వారా, ప్యాకేజింగ్ మార్కెట్ యొక్క డైనమిక్ అవసరాలను పరిష్కరించే అత్యుత్తమ ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అందించడానికి కంపెనీ అంకితభావంతో ఉంది అన్నారు.

### దక్షిణ భారతీయ సినిమాటిక్ వైభవం
## ఐఐఎఫ్ఏ ఉత్సవం 2024

అబుదాబి, యాస్ ఐలాండ్, 2 ఏప్రిల్ 2024: దక్షిణ భారత సినిమా యొక్క అపారమైన ప్రతిభ, వైవిధ్యతను ప్రదర్శించడానికి ఐఐఎఫ్ఏ ఉత్సవం, తన ప్రపంచ పర్యటనను ప్రారంభించబోతోంది, ఈ సెప్టెంబర్ 2024 నుండి అబుదాబిలోని యాస్ ఐలాండ్‌లో ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి. అబుదాబి టాలరెన్స్ కోఎక్సిస్టెన్స్ మంత్రి షేక్ నహాయన్ మబారక్ అల్ నహ్యాన్ ప్రోత్సాహంతో, ఐఐఎఫ్ఏ ఉత్సవం, ఈ సంవత్సరం సెప్టెంబర్ 6వ, 7వ తేదీలలో జరగనుంది. అద్భుతమైన రెండు-రోజుల మహోత్సవం సందర్భంగా మహోన్నతమైన దక్షిణ భారతీయ సినిమా పవర్‌హౌస్‌లను యాస్ ఐలాండ్, అబుదాబికి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఈ ఐఐఎఫ్ఏ ఉత్సవం 2024 ను అబుదాబి సాంస్కృతిక, పర్యాటక శాఖ, అబుదాబిలో లీనమయ్యే గమ్యస్థానాలు, అనుభవాలను సృష్టించిన ప్రముఖ సృష్టికర్త మిరల్ భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ చలనచిత్ర పరిశ్రమలపై దృష్టి సారించి, దక్షిణ భారత సినిమా విజయాలు, వైభవాలను వేడుక జరుపుకుంటూ, ఐఐఎఫ్ఏ ఉత్సవం నాలుగు ప్రధాన పరిశ్రమలను ఒకచోట చేర్చి, వారి గొప్ప ప్రతిభ, సృజనాత్మకత మరియు కథనాలను ప్రపంచ ప్రేక్షకుల ముందు ప్రదర్శిస్తుంది. వ్యవస్థాపకుడు/దర్శకుడు ఆంద్రీ టిమ్మిన్స్ మాట్లాడుతూ హిజ్ ఎక్సెలెన్సీ షేక్ నహాయన్ మబారక్ అల్ నహ్యాన్ ( టాలరెన్స్ కోఎక్సిస్టేన్స్ మంత్రి) ప్రోత్సాహంతో ఐఐఎఫ్ఏ ఉత్సవం అబుదాబిలోని యాస్ ఐలాండ్‌కు తిరిగి రావడం ఆనందంగా ఉంది. మా ప్రయాణం కొత్త ఉత్సాహంతో కొనసాగుతుంది, దక్షిణ భారత సినిమా క్క అత్యుత్తమ వేడుకలను మహోన్నత వైభవంతో నిర్వహిస్తామనే వాగ్దానం చేస్తుంది. ఈ సెప్టెంబర్ 2024లో ఐఐఎఫ్ఏ ఉత్సవం వంటి గ్లోబల్ ప్లాట్ఫారమ్లో తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ సినిమా రంగాల నుండి పరిశ్రమ ప్రముఖులను ఒకచోట చేర్చి, ఈ ఉత్సాహభరితమైన గ్లోబల్ వేదికపై మేము మరోసారి మ్యాజిక్‌ను సృష్టించనున్నాము అని అన్నారు.

# ప్లాటినమ్ జ్యువెలరీతో ఉగాది



విశాఖపట్నం : ఉగాది అంటేనే అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగు పండుగ. హిందూ క్యాలెండర్‌లో ప్రారంభ నెల అయిన చైత్రం మొదటి రోజున జరుపుకుంటారు. ఇది వసంత రుతువు ఆగమనాన్ని సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక దక్షిణాది రాష్ట్రాలు హిందూ నూతన సంవత్సర ప్రారంభానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. ఇది అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ ప్రత్యేక రోజున దేవాలయాలు, ఇళ్లు, దుకాణాల ద్వారాలను పువ్వులు, మామిడి ఆకులతో అలంకరిస్తారు. 95 శాతం అసమానమైన స్వచ్ఛతతో ప్లాటినం ఆభరణాలు ఉగాది పండుగ సమయంలో ఆభరణాలను కొనుగోలు చేయాలనుకునే వారికి లేదా బహుమతిగా ఇవ్వాలనుకునే వారికి ఆదర్శవంతమైన ఎంపిక అవుతుంది. ప్లాటినమ్ మన్నిక శాశ్వతమైన ప్రేమ, నిబద్ధతకు చిహ్నంగా నిలుస్తుంది. సున్నితమైన లాకెట్టు అయినా, సొగసైన ఉంగరం అయినా, అధునాతనమైన బ్రాస్‌లెట్ అయినా ప్లాటినం బహుమతి మీకు బాగా ఇష్టమైన వారిపై శాశ్వతమైన ముద్ర వేయనుంది. ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వైశాలి బెనర్జీ మాట్లాడుతూ తెలుగు లోగిళ్లలో ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇది వినియోగదారులలో కొత్త ఉత్సాహం, ఆనందాన్ని నింపుతుందని తెలిపారు. శ్రేయస్సు, అదృష్టానికి సూచిక అన్నారు. ప్లాటినం ఆభరణాలకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఇది అన్ని రిటైల్ భాగస్వాములతో కలిసి అడుగులు వేస్తుందన్నారు. రాబోయే ఉత్సవాలు మా విలువైన రిటైల్ భాగస్వాములకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ త్రైమాసికంలో అమ్మకాలలో సానుకూల పథాన్ని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. జీఆర్టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ ఆనంద్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ ఉగాది అనేది ఆశ, సానుకూలత, ఆనందంతో కూడిన దన్నారు. ఇది కొత్త ప్రారంభానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ కుటుంబాలను, ఇష్టమైన వారిని ఒకచోట చేరుస్తుందన్నారు. ఉత్సవాల్లో విలువైన ఆభరణాలు ఎప్పుడూ ప్రత్యేకను కలిగి ఉంటాయన్నారు. ఈ ఉగాది సందర్భంగా వినియోగదారులు ప్లాటినం ఆభరణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అరుదైన, విలువైన, ప్లాటినం ఆభరణాలు సంప్రదాయ దుస్తులు, పాశ్చాత్య దుస్తులు, సాధారణ దుస్తులు వీటిలో ఏ దుస్తులుకైనా సరిపోతాయన్నారు. పురుషుల కోసం మినిమలిస్ట్ కాడాస్ నుంచి బోల్డ్ పెండెంట్లు, ఉంగరాలు మహిళలకు సొగసైన నెక్లెస్‌లు, సున్నితమైన కంకణాలు, చెవిపోగులు, విభిన్న రకాల ప్లాటినం జీఆర్టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఉగాది కొత్తదనాన్ని స్వీకరించే సమయం అన్నారు. ఈ పండుగను దక్షిణాది రాష్ట్రాలలో చాలా ఉత్సాహంగా జరుపుకుంటాం న్నారు.

ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రేయస్సుకు చిహ్నంగా వినియోగదారులు తమ కోసం, తమ ప్రియమైనవారి కోసం విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తూ ఉంటారన్నారు. పురుషుల కోసం ప్లాటినం ఆభరణాలు, ప్రత్యేకించి మినిమలిస్టిక్ ప్లాటినమ్ చెయిన్లు, మనోహరమైన ప్లాటినం కడాలు ఉన్నాయన్నారు.

## శామ్‌ఏఏసంగ్ బెస్పోక్ గృహోపకరణాల పరిచయం



ముంబై, - శామ్‌ఏఏసంగ్, భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఏఐ సాంకేతికతతో నడిచే దాని బెస్పోక్ ఉపకరణాలను ఆవిష్కరించింది, కనెక్ట్ చేయబడిన, పర్యావరణ అనుకూల గృహాల రంగంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ ఏఐ-ఆధారిత గృహోపకరణాల ద్వారా, శామ్సంగ్ వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం ఉపకరణాల విభాగంలో కస్టమర్ అంచనాలను అధిగమించడానికి ప్రయత్నిస్తుంది. సౌరభ్ బైశాఖియా, సీనియర్ డైరెక్టర్, డిజిటల్ అప్లయెన్సెస్, శామ్‌ఏఏసంగ్ ఇండియా మాట్లాడుతూ, ఏఐ ఇంటిగ్రేషన్‌తో గృహోపకరణాలు ఇప్పుడు తెలివిగా పని చేయగలవు, ఇంటి పనులలో పెట్టుబడి పెట్టే వినియోగదారుల సమయాన్ని, శక్తిని సమర్థవంతంగా తగ్గించగలవు. మెరుగైన కనెక్టివిటీ, ఏఐ సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా, ఈ ఉపకరణాలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తాయి, స్మార్ట్ హోమ్ భావనను విప్లవాత్మకంగా మారుస్తాయి. ఏఐ ఉపకరణాలతో మా ప్రీమియం పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడం, ప్రీమియం ఉపకరణాల విభాగంలో మా మార్కెట్ వాటాను విస్తరించడమే మా లక్ష్యం. సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా, ఈ ఉపకరణాలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తాయి, స్మార్ట్ హోమ్ భావనను విప్లవాత్మకంగా మారుస్తాయి.

ఏఐ ఉపకరణాలతో మా ప్రీమియం పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడం, ప్రీమియం ఉపకరణాల విభాగంలో మా మార్కెట్ వాటాను విస్తరించడమే మా లక్ష్యం. ఉపకరణాలతో మా ప్రీమియం పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడం, ప్రీమియం ఉపకరణాల విభాగంలో మా మార్కెట్ వాటాను విస్తరించడమే మా లక్ష్యం. ఇంటిగ్రేషన్తో, గృహోపకరణాలు ఇప్పుడు తెలివిగా పని చేయగలవు, ఇంటి పనులలో పెట్టుబడి పెట్టే వినియోగదారుల సమయాన్ని, శక్తిని సమర్థవంతంగా తగ్గించగలవు. మెరుగైన కనెక్టివిటీ మరియు ఏఐ సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా, ఈ ఉపకరణాలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తాయి, స్మార్ట్ హోమ్ భావనను విప్లవాత్మకంగా మారుస్తాయి. ఏఐఉపకరణాలతో మా ప్రీమియం పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడం, ప్రీమియం ఉపకరణాల విభాగంలో మా మార్కెట్ వాటాను విస్తరించడమే మా లక్ష్యం అన్నారు.

## రియల్ ఎస్టేట్‌ని విప్లవాత్మకంగా మారుస్తున్న లాండ్ డీడ్

హైదరాబాద్ : లాండ్ డీడ్ అనేది ఒక వినూత్నమైన స్టార్ట్ అప్. ఇది ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్లను ధృవీకరించే గజిబిజి ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు చేస్తోంది. దీని ద్వారా మనం చాలా సార్లు డాక్యుమెంట్స్‌ని సేకరించి ధృవీకరించే ప్రక్రియని సులభతరం చేస్తుంది. ఈ డైనమిక్ సంస్థ స్థానిక రియల్ ఎస్టేట్ సంఘాలలో మార్పులని తెస్తుంది, అది బ్రోకర్లకు, భూమి యజమానులకి, భాగస్వాములకి వారి ఆస్తికి సంబంధించిన సమాచారాన్ని బ్రోకర్లకు వర్ణించడానికి, వారికి సంబంధించిన వివరాలను చర్చించడానికి ఉపయోగపడుతుంది. లాండ్ డీడ్ వారి వినియోగదారులకి వివిధ పత్రాలను అనగా ఎన్‌కంబురెన్స్ సర్టిఫికెట్స్‌ని అమ్మకం యొక్క ఒప్పందాన్ని పహని యొక్క రేరా సర్టిఫికెట్స్‌ని చట్టపరమైన ఉద్దేశాలను, డిజీ లాకర్‌ని సులువుగా ఉపయోగించుకునేలా చేస్తుంది. ఇది రియల్ ఎస్టేట్ కోసం అన్ని ఆస్తి పత్రాలను కేవలం నిమిషాల్లో పొందుపరుస్తుంది. ఈ గెలుపు అనేది లాండ్ డీడ్ యొక్క భూమిని బద్దలకొట్టే త్రోవ. ఇది ఆస్తి యొక్క పేర్లని చాలా సార్లు తెలుసుకొనే అవసరాన్ని తగ్గిస్తుంది. ఇది ఇంతకు ముందు కన్నా సులువుగా ముఖ్యమైన పత్రాలను అందుబాటులో ఉండేలా చేస్తుంది. ఆస్తుల మార్పిడి పద్ధతిని దగ్గరుండి పర్యవేక్షించడానికి విభిన్న ప్రభుత్వ విభాగాలను సమర్దవంతంగా ఒక దెగ్గరకి చేర్చడం అనేది మంచి ఆలోచన. ఈ పద్దతిని కోరుకుంటున్న వారు ఆస్తుల యొక్క యాజమాన్యాన్ని అందరికీ తెలియజెప్పడానికి ఈ విభాగాల నుంచి పత్రాల సెట్‌ని తయారు చేయవలసి ఉంటుంది. లాండ్ డీడ్ హైదరాబాద్‌లో రెవెన్యూ విభాగానికి, రిజిస్ట్రేషన్ విభాగానికి మధ్య కనెక్షన్ ఈ ప్లాట్‌ఫాం విజయవంతంగా ఏర్పరిచింది. ఈ ఆవిష్కరణ స్థానిక వినియోగదారులకి ఎలాంటి కష్టం లేకుండా ఆస్తి యొక్క సమాచారాన్ని అందిస్తుంది. దానికి సంబంధించిన పత్రాలను, మ్యాప్స్ ని రెండు విభాగాల నుంచి ఒకేసారి చూసే విధంగా చేస్తుంది అలా మొత్తం ప్రక్రియని సులభతరం చేస్తుంది. భారత దేశంలో మూడు వంతులలో రెండు వంతుల కోర్టు కేసులు ఆస్తి తగాదాల గురించే, భారత దేశం లాంటి దేశంలో వారి ఆస్తి యాజమాన్యానికి సంబంధించిన ఇబ్బందుల గురించి చాలా గుట్టుగా ఉంటారు కానీ వారికి వారి పత్రాలను మరలా పరీక్షించడం ద్వారా వారికి ఒక పరిష్కారం కావాలి. పత్రాల ధృవీకరణ అనేది ఒక గ్యాప్ లాంటిది అందుకే చాలా మంది ఆస్తుల మీద డబ్బులు పెట్టడానికి వెనకడుతూ ఉన్నారు. తెలంగాణా లో లాన్ డీడ్ ఈ సి లాంటి భూమి పత్రాలను పొందగలదు లేదా రికార్డ్స్‌ని లేదా హక్కులను కొన్ని సెకండ్స్ లోనే తెలుసుకోగలదు మరియు ఇది ఒకేసారి చాలా ఇబ్బందులని పరిష్కరించగలదు. అని లాండ్ డీడ్ యొక్క స్థాపకుడు, సీఈవో సంజయ్ మందవ అన్నారు. అది పెట్టిన నుంచి సుమారు 1,00,000 కన్నా ఎక్కువ మంది యజమానులు, ఏజెంట్లు లాండ్ డీడ్‌ని అమ్మకానికి, కొనడానికి మరియు రియల్ ఎస్టేట్‌ని సులువుగా నిర్మించడానికి ఉపయోగిస్తున్నారు. ఈ అప్లికేషన్ నిర్దిష్ట నెలవారీ చెల్లింపుకి ఎన్నిసార్లు అయినా వెతుక్కునే విధంగా తయారు చేయబడినది. ఈ స్టార్ట్ అప్ వ్యక్తుల ల్యాండ్‌డీడ్ అప్లికేషన్‌లో ఆస్తి నివేదికలు మరియు చట్టపరమైన అభిప్రాయాలను స్వయంచాలకంగా చేస్తూనే వేగంగా తనిఖీలు చేసే ప్రక్రియను సులభతరం చేస్తోంది.

## సైబర్ సెక్యూరిటీపై సైబర్ పోలీసులతో వివో ప్రచారం




విశ్వసనీయ గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో, గివ్‌బ్యాక్ టు గురుగ్రామ్ ప్రచారం ద్వారా సైబర్ సెక్యూరిటీ అవగాహనను వ్యాప్తి చేయడానికి గురుగ్రామ్ సైబర్ పోలీసులతో కలిసి పనిచేస్తుంది. సైబర్ సెక్యూరిటీ సమస్యలపై అవగాహన పెంచడం, సైబర్ బెదిరింపుల నుండి తమను తాము రక్షించుకోవడానికి గురుగ్రామ్ నివాసితులను శక్తివంతం చేయడం ఈ చొరవ లక్ష్యం. సైబర్ నేరాలు పెరుగుతున్నందున, వ్యక్తులు, కంపెనీలు సురక్షితమైన ఆన్ లైన్ పద్ధతులను అవలంబించడం, సంభావ్య మోసాలు, మోసాల నుండి తమను తాము రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఆన్ లైన్ లోసురక్షితంగా ఉండటానికి అవసరమైన పరిజ్ఞానం, సాధనాలతో నివాసితులను సన్నద్ధం చేయడంపై దృష్టి సారించి సైబర్ సెక్యూరిటీ శిక్షణ, అవగాహన ప్రచారాలు, యూత్ ఔట్రీచ్ ప్రోగ్రామ్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ యాక్టివిటీస్ వంటి అనేక ఔట్రీచ్ కార్యకలాపాలు ఈ ప్రచారంలో ఉన్నాయి. అంతేకాక, సైబర్ నేరాలను నివేదించడానికి, వనరులను అందించడానికి, బాధితులకు మద్దతు ఇవ్వడానికి జాతీయ హెల్ప్‌లైన్ నంబర్ 1930ను ఉపయోగించాలని ఇది సూచిస్తుంది. వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడంలో,ఆన్ లైన్, ఆఫ్ లైన్ రెండింటిలోనూ పరిచయం లేని వ్యక్తులతో సంభాషించడంలో జాగ్రత్తను ప్రోత్సహిస్తూ, సైబర్ మోసాలకు గురికాకుండా గోప్యతను పరిరక్షించడం యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం నొక్కి చెబుతుంది. మిలీనియం/హుడా, సికిందర్‌పూర్ మెట్రో స్టేషన్లలో, ఎల్లో లైన్ మెట్రో రైల్ లోపల, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో, గురుగ్రామ్‌లోని ఐటీ పార్కుల్లో అవగాహన కల్పించేందుకు బ్యానర్లు, హోర్డింగ్‌లను ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో, సైబర్ నేరాలు ప్రమాదకరమైన రేటుతో పెరిగాయి. ఇది వ్యక్తులు, సంస్థలకు గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. సైబర్ మోసాల కారణంగా 2023లో గురుగ్రామ్ వాసులు రూ. 300 కోట్లకు పైగా నష్టపోయారు. 50 కేసుల్లో కేవలం 1 మాత్రమే అధికారులకు నివేదించడం ఆందోళన కలిగిస్తోంది, ఇది సైబర్ సెక్యూరిటీ అవగాహన, సన్నద్ధత యొక్క తక్షణ అవసరాన్ని ఎత్తిచూపుతుంది.

## మాతృ భాషలో 'డ్యాన్స్ లైక్ ఎ మ్యాన్'



కర్ణాటకకు చెందిన ఆంగ్ల నాటక రచయిత మహేష్ దత్తాని రాసిన ఈ టెలిప్లే దక్షిణ-భారత భాషల్లో మరింత విస్తృతంగా ప్రేక్షకులను చేరుకుంటుందని నటుడు నమ్ముతున్నారు. 1989లో, నాటక రచయిత మహేష్ దత్తాని 'డ్యాన్స్ లైక్ ఎ మ్యాన్' అనే నాటకాన్ని ఒక కళాత్మక కుటుంబం యొక్క సంక్లిష్టమైన ఇంటర్‌జెనరేషన్ డైనమిక్స్ గురించి వ్రాసారు. అది ఆ తరువాత అత్యంత ప్రసిద్ధ రచనలలో ఒకటిగా మారింది. ఈ నాటకాన్ని దర్శకుడు పమేలా రూక్స్ 2004 చలనచిత్రంగా మలిచారు. ఇప్పుడు జీ థియేటర్ వారు తొలిసారిగా ఈ నాటకాన్ని కన్నడ, తెలుగులోకి అనువదించారు. ఈ టెలిప్లేలో నటించిన నటుడు జాయ్ సేన్గుప్తా ఈ నాటకం ఇప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరుకుంటుండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, దక్షిణాది ప్రేక్షకులు తమ మాతృాఎ భాషలో 'డాన్స్ లైక్ ఎ మ్యాన్' వంటి ప్రసిద్ధ నాటకాన్ని చూడటానికి ఇష్టపడతారు. బెంగళూరు కు చెందిన మహేష్ దత్తాని, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన నాటక రచయితగా ఎదిగారు. ఈ నాటకం బెంగళూరు నే పథ్యంలో రూపుదిద్దుకుంది, సాంస్కృతికంగా మహోన్నతమైన భరతనాట్య నృత్యకారుల చుట్టూ తిరుగుతుంది. చివరగా, 'డాన్స్ లైక్ ఎ మ్యాన్' గొప్ప థియేటర్ , భాషా అవరోధాలతో సంబంధం లేకుండా ప్రేక్షకులతో కనెక్ట్ అవుతుంది అని అన్నారు.

### ఏప్రిల్ 07న జీ తెలుగు
## డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్



హైదరాబాద్ : ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు మరోసారి తన సక్సెస్‌ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌తో మీ ముందుకు వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్‌కి ఆహ్వానిస్తోంది. - డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది.

జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్‌లో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్‌గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఏప్రిల్ 07న) శ్రీ సారథీ స్టూడియోస్, అమీర్‌పేట, హైదరాబాద్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 4 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబర్‌కి కాల్ చేయవచ్చు.

### కేవలం 10,999 రూపాయల నుండి
## రియల్‌మీ 12 ఎక్స్ 5జి కిల్లర్



న్యూ ఢిల్లీ - భారతదేశపు అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ అయిన రియల్‌మీ, రియల్‌మీ 12 ఎక్స్ 5జిని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రియల్ మీ నంబర్ సిరీస్కి తాజా జోడింపుగా ఈ పరికరం కంపెనీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, దాని పునరుద్ధరించిన వ్యూహం మేక్ ఇట్ రియల్, యువ వినియోగదారులతో ప్రతిధ్వనించే రిఫష్ చేసిన బ్రాండ్ గుర్తింపు. ఎంట్రీ-లెవల్ 5జి కిల్లర్‌గా ఉంచబడిన, రియల్ మీ 12 ఎక్స్ 5జిని వినియోగదారులకు అసమానమైన అనుభవాన్ని అందిస్తుంది. మా నంబర్ సిరీస్కి సరికొత్త జోడింపు అయిన రియల్మీ 12 ఎక్స్ 5జి ని పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఎంట్రీ-లెవల్ 5 కిల్లర్‌గా ఈ స్మార్ట్‌ఫోన్ దూకుడు ధర వద్ద అధునాతన ఫీచర్లను అందించడం ద్వారా ఎంట్రీ-లెవల్ మార్కెట్‌కు అంతరాయం కలిగించడానికి సిద్ధంగా ఉంది. యువ వినియోగదారులకు సాధికారత కల్పించాలనే మా నిబద్ధ, 5 స్మార్ట్‌ఫోన్‌లో మొట్టమొదటిసారిగా 45వాట్స్ సూపర్ వి ఓ ఓ సి ఛార్జ్, ఎయిర్ గెస్చర్ కంట్రోల్ వంటి వినూత్నమైన ఫీచర్లతో రియల్‌మీ 12 ఎక్స్ 5జిని ప్యాక్ చేయడానికి దారితీసింది. అన్నీ 11కె కంటే తక్కువ సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండాలని మేము విశ్వసిస్తున్నాము, రియల్ మీ 12 ఎక్స్ 5జితో మేము ఆ విజన్‌ని నిజం చేస్తున్నాము అని రియల్ మీ యొక్క స్పోకర్స్ మ్యాన్ లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు.

### టొయోటా కిర్లోస్కర్ మోటర్ నుంచి
## సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్



ముంబై, : దేశంలో తమ బలమైన, పూర్తి శ్రేణి వైవిధ్యమైన ఎస్‌యువి లైన ప్‌కు డైనమిక్ జోడింపుగా ఈరోజు పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ విడుదల చేసింది. ఏ -ఎస్‌యువి విభాగంలోకి కంపెనీ రీ-ఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉంది. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0 ఎల్ టర్బో, 1.2ఎల్ పెట్రోల్ మరియుఈ-సిఎన్‌జి ఎంపికలలో అందుబాటులో ఉంది. 1.0 ఎల్ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉంది, తద్వారా పవర్, పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2 ఎల్ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ మిషన్, ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్‌లో వస్తుంది, 1.2ఎల్ ఈ-సిఎన్‌జి 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుంది. ఈకార్యక్రమానికి హాజరైన టొయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క ఎండి సీఈఓ, టొయోటా మోటర్ కార్పొరేషన్ రీజినల్ సీఈఓ మసకాజు యోషిమురా మాట్లాడుతూ భారతీయ మార్కెట్ ఎల్లప్పుడూ మాకు చాలా ముఖ్యమైనది. మధ్యప్రాచ్యం, తూర్పు ఆసియా ఓషియానియా ప్రాంతంకి కేంద్రంగా భారతీయ మార్కెట్ కీలకమైన పాత్రను పోషిస్తుంది. మార్కెట్‌లో మా వ్యాపార వ్యూహం స్థానికీకరణ యొక్క జాతీయ ప్రాధాన్యతలకు సహకారం అందించడం, అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృద్ధి చేయడం, కార్బన్ లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టడం గా ఉంది. దీనితో పాటుగా కస్టమర్ ఫస్ట్ కల్చర్ రాబోయే సంవత్సరాల్లో మా మార్కెట్ వ్యూహాన్ని నిర్వచించడం కొనసాగిస్తుంది అని అన్నారు.

## బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్‌స్టంట్ లోన్ ఆఫర్

పుణె: ఎటువంటి అడ్డంకులు లేకుండా ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడంలో పాలసీదారులకు తోడ్పాటు అందించే దిశగా, ప్రైవేట్ రంగ జీవిత బీమా దిగ్గజాల్లో ఒకటైన బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, పాలసీలపై ప్రీ-అప్రూవ్డ్ రుణాలు అందించేందుకు తమ ప్రక్రియలను డిజిటైజ్ చేసింది. దీనితో రుణ ప్రక్రియ సరళతరమవుతుంది. పూర్తిగా డిజిటలీకరించిన, పేపర్ రహిత ప్రక్రియ కారణంగా క్రెడిట్ స్కోర్ పరిశీలనల బాదరబందీ ఉండదు. తద్వారా అతి తక్కువ క్లిక్‌లలోనే వేగవంతంగా, పేపర్ రహితంగా రుణాలను పొందడం సులభతరమవుతుంది. తమ విలువైన కస్టమర్ల కోసం పోటీ సంస్థలతో పోలిస్తే తక్కువ వడ్డీ రేటుకే బజాజ్ అలయంజ్ లైఫ్ సంస్థ తాను జారీ చేసిన జీవిత బీమా పాలసీలపై రుణాలు ఆఫర్ చేస్తోంది. కస్టమర్ ప్రధానంగా కంపెనీ చేపట్టిన డిజిటల్ ప్రక్రియలతో కేవలం 24 గంటల వ్యవధిలోనే రుణ వితరణ సాధ్యపడనుంది. ఈ సందర్భంగా మాట్లాడిన బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆపరేషన్స్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ రాజేశ్ కృష్ణన్, కస్టమర్ ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్లో మేము చేపట్టే ప్రతి పనిలోనూ కస్టమర్ ఫస్ట్ అనే సూత్రాన్ని పాటిస్తాము. దీనికి అనుగుణంగానే పాలసీలపై రుణ ప్రక్రియను సరికొత్తగా తీర్చిదిద్దాము. కస్టమర్లకు సులభతరంగా రుణ సదుపాయం లభించేలా ఇది తోడ్పడుతుంది. క్రెడిట్ స్కోర్ చెక్ వంటి బాదరబందీ లేకుండా 24 గంటల వ్యవధిలోనే రుణాలను అందించేందుకు మా పూర్తి డిజిటల్, పేపర్ రహిత వ్యవస్థ తోడ్పడగలదని తెలిపారు.

సూర్య
విజయవాడ
గురువారం
4 ఏప్రిల్ 2024


# రాజీవ్ గాంధీ హత్య కేసులో నిందితులు : తిరిగి శ్రీలంకకు

చెన్నై: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషులుగా తేలి, జీవిత ఖైదు అనుభవిస్తున్న ముగ్గురు వ్యక్తులు బుధవారం ఉదయం తమ స్వదేశానికి వెళ్లారు. మురుగన్, రాబర్ట్ పయస్, జయకుమార్ సహా మొత్తం ఆరుగురు దోషులను సుప్రీంకోర్టు సూచనల మేరకు 2022 నవంబర్లో విడుదల చేశారు. వీరు జైలులో సత్ప్రవర్తనతో మెలగడంతో శిక్షా కాలాన్ని తగ్గించాలని తమిళనాడు ప్రభుత్వం సైతం సిఫార్సు చేసింది. వారు శ్రీలంక జాతీయులు కావడంతో జైలు నుంచి విడుదలైన అనంతరం తిరుచురాపల్లిలోని శరణార్థి శిబిరానికి తరలించారు. ఇటీవల శ్రీలంక ప్రభుత్వం ఈ ముగ్గురికి పాస్పోర్టు మంజూరు చేయడంతో ఈరోజు ఉదయం పోలీసుల బృఎందం వారిని చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకెళ్లారు.
నిందితుల్లోని భారతీయ పౌరురాలు నళినిని వారిలో ఒకరైన మురుగన్ వివాహం చేసుకున్నారు. ఆమెకు మరణశిక్ష విధించినప్పుడు నళిని గర్భిణి అని తేలడంతో సోనియాగాంధీ ఆమె మరణశిక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఆమె కుమార్తె యూఎస్లో వైద్యురాలు.
నళిని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు వీసా కోసం ప్రయత్నిస్తోంది. ఆమె భర్త కొలంబో వెళ్లిన అనంతరం అక్కడి నుంచి వీసా తీసుకొని కూతురి వద్దకు వెళ్లాలనుకుంటున్నారని తెలిపారు.



# బైడెన్ వర్సెస్ జిన్‌పింగ్

● ఫోన్‌లోనే అగ్ర దేశాధినేతల వాగ్వాదం ● నేరుగా ఫోన్‌లోనే హెచ్చరికలు జారీ చేసుకొన్న దేశాధినేతలు
● ఇరు దేశాల మధ్య సంబంధాల్లో మరోసారి ఉద్రిక్తత ● మా భద్రత విషయంలో రాజీలేదని తేల్చి చెప్పిన బైడెన్



వాషింగ్టన్.. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా దేశాధినేతలు బైడెన్, జిన్పింగ్ ఫోన్లోనే పరస్పరం వాగ్వాదానికి దిగారు. దాదావు రెండు గంటల పాటు సాగిన ఈ కాల్ ఇరు దేశాల మధ్య సంబంధాల్లో టెన్షన్ను మరింత పెంచింది. మరికొన్ని రోజుల్లో అమెరికాకు చెందిన ఇద్దరు మంత్రులు చైనాలో పర్యటించనున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. దాదావు ఐదు నెలల తర్వాత మంగళవారం అమెరికా, చైనా అధ్యక్షులు తొలిసారి నేరుగా ఫోన్కాల్లో మాట్లాడుకొన్నారు. ఒక దశలో పరస్పరం హెచ్చరికలు జారీ చేసుకొన్నారు. ఈవిషయాన్ని అమెరికా, చైనా పత్రికలు వెల్లడించాయి. తమ దేశానికి అత్యాధునిక టెక్నాలజీ ఉత్పత్తుల విక్రయంపై బైడెన్ సర్కార్ విధించిన బ్యాన్ ఆర్థిక ముప్పును పెంచుతోందని చైనా అధ్యక్షుడు జిన్పింగ్ ఆరోపించారు. మా హైటెక్ అభివృఎద్ధిని అణచివేయాలని, బీజింగ్కు ఉన్న ఎదిగే హక్కును కాలరాయాలని ప్రయత్నిస్తే మేము చూస్తూ ఊరుకోం అని ఆయన నేరుగా బైడెన్ను హెచ్చరించారు. అంతేకాదు.. తైవాన్ విషయంలో అమెరికా లక్ష్మణ రేఖను దాటకూడదని తేల్చిచెప్పారు. జిన్పింగ్ ఆరోపణలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా దీటుగా స్పందించారు. అత్యాధునిక టెక్నాలజీని మా దేశ భద్రతకే ముప్పులా మార్చే చర్యలను అడ్డుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం. దీనిని ఆపేది లేదు. అనవసరంగా వాణిజ్యం, పెట్టుబడులను పరిమితం చేయకుండా చర్యలు తీసుకొంటాం అని జిన్పింగ్కు తేల్చి చెప్పారు. ఇక టిక్టాక్పై చర్యల విషయంలో తగ్గేది లేదన్నారు. అమెరికన్ల డేటా భద్రతే తమకు ముఖ్యమన్నారు. మే 20వ తేదీన తైవాన్ అధ్యక్ష ప్రమాణస్వీకారం ఉండటంతో.. శాంతి, సుస్థిరతలను కాపాడాలని ఆయన జిన్పింగ్ను కోరినట్లు శ్వేతసౌధం ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. అమెరికా ట్రెజరీ సెక్రెటరీ జానెట్ ఎల్లన్ నేడు చైనాలోని గ్వాంగ్జౌకు వెళ్లనున్నారు. మరికొన్ని వారాల్లో విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కూడా బీజింగ్లో పర్యటించనున్నారు. మరోవైపు వచ్చే వారం జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా అమెరికాను సందర్శించనున్నారు. ఆ సమయంలో ఫిలిప్పిన్స్ అధ్యక్షుడితో కలిసి బైడెన్తో త్రైపాక్షిక చర్చలు జరపనున్నారు.



బిజాపూర్: ఛత్తీస్గఢ్ లోని బిజాపూర్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. భద్రతాదళాలకు, నక్సల్స్ మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్కౌంటర్లో 13 మంది నక్సల్స్ హతమయ్యారు. పలువురు నక్సల్స్ గాయపడ్డారు. మంగళవారంనాడు మొదలైన ఈ ఎన్కౌంటర్ బుధవారంతో ముగిసిందని భద్రతా బలగాలు ఒక అదికారిక ప్రకటనలో తెలిపాయి. పలువురు నక్సల్స్ గాయపడినందున మృఎతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పాయి.

# బిజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

● 13 మంది నక్సల్స్ హతం ● పలువురు నక్సల్స్‌కు గాయాలు
● ఈ ఎన్‌కౌంటర్ ముగిసిందని భద్రతా బలగాలు ప్రకటన

బిజాపూర్ ఎన్కౌంటర్ వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ తెలియజేస్తూ, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లలో ఇది పెద్ద విజయమని అన్నారు. గంగలూరులో జరిగిన ఈ ఎన్కౌంటర్లో వెయ్యి మందికి పైగా భద్రతా బలగాలు పాల్గొన్నట్టు చెప్పారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో కొనసాగిన ఈ ఎన్కౌంటర్లో 13 మంది నక్సల్స్ హతమయ్యారని, వారి మృఎతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెద్ద సంఖ్యలో నక్సల్స్ గాయపడినట్టు సమాచారం ఉందన్నారు. ఎన్కౌంటర్ చోటుచేసుకున్న ప్రాంతం నక్సల్స్కు సురక్షిత ప్రాంతంగా ఉందని, గత మూడు నెలల్లో కొత్తగా 16 భద్రతా శిబిరాలు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. బలగాలు సుమారు 20 కిలోమీటర్ల మేర అడవులు, పర్వతాల మీదుగా బలగాలు ప్రయాణించి, నైట్ విజన్ బైనాక్యులర్లు, అధునాతన ఆయుధాలతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు. వెస్ట్ బస్తర్ డివిజన్ గంగలూర్ ఏరియా కమిటీకి చెందిన కంపెనీ-2 ఇచ్చిన సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టామని, నక్సలైట్ ఆర్గనైజేషన్లో నెంబర్ 2గా అత్యంత శక్తివంతమైన గ్రూప్ను బిజాపూర్ జిల్లాలో కనుగొన్నామని ఐజీ చెప్పారు. రెండు రాతల పాటు జరిగిన ఈ ఆపరేషన్లో మంగళవారం వరకూ 10 మంది నక్సల్స్ మృఎతదేహాలను, బుధవారం ఉదయం మరో 3 మృఎతదేహాలను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మృఎతులలో మహిళలు సైతం ఉన్నట్టు చెప్పారు.

## రాజకీయాల్లో సామాజిక
# అన్యాయాన్ని అరికడతాం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేని కారణంచేత రాజకీయ పార్టీలు బీసీలకు సీట్లిచ్చే విషయంలో అన్యాయానికి ఒడిగట్టుతున్నాయని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.. బాగ్లింగంపల్లిలోని కేంద్ర కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. నిజాం వ్యతిరేఖ పోరాటం మొదలు భారత స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటాలలో త్యాగాలు బడుగులవైతే నేటికీ అధికారం,అవకాశాలు కేవలం సంపన్న వర్గాలకు , ఆధిపత్యవర్గాలకే పరిమితమవుతున్నాయని మండిపడ్డారు. జాతీయ స్థాయిలో సామాజిక న్యాయం గురించి మాట్లాడే పార్టీలు సహితం తెలంగాణలో పార్లమెంటు సీట్ల కేటాయింవులో సామాజిక అన్యాయానికి పాల్పడుతున్నాయన్నారు. ఈ విషయంపై త్వరలోనే సామాజిక లౌకిక రాజకీయ వాదులు , మేధావులను సమావేశపరిచి కొనసాగుతున్న అన్యాయంపై తెలంగాణ వ్యాప్తంగా విస్తృఎత ప్రచారం గావిస్తామన్నారు.60 శాతానికి పైగా ఉన్న పార్లమెంటు నియోజకవర్గాల్లో సహితం బీసీలకు చట్టసభల్లో ఎప్పుడూ సరైన ప్రాతినిధ్యం లభించడం లేదనీ, పవర్ సెంటర్ కు కావాలనే ప్రధాన పార్టీలు బీసీలను దూరంగా నెట్టివేస్తున్నాయని ఆరోపించారు. బీసీ మేలుకో.. రాజ్యాన్ని ఏలుకో నినాద స్ఫూర్తితో బీసీలంతా రాజకీయ పార్టీలకు అతీతంగా మెజారిటీ స్థానాల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేసి కనీసం 8 మంది బీసీ ఎంపీలను తెలంగాణ నుంచి పార్లమెంట్ అడుగుపెట్టేలా ఉద్యమిస్తామన్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలంటే
# మోడీ మరోసారి ప్రధాని కావాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశం సుభిక్షంగా ఉండాలంటే భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మరొకసారి కావాల్సిన అవసరం ఉందని మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా.ఎల్బీనగర్, ఢిఫెన్స్ కాలనీలలో బ్రేక్ఫాస్ట్ మీటింగ్లో ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో రెండవసారి గెలుపొందడమంటేనే మామూలు కాదు. అలాంటిది మూడవసారి ఎన్నికలలో గెలుపొందడం అనేది అద్భుతమనే చెప్పాలి. యావత్ భారతదేశం ప్రధాని నరేంద్ర మోదీని మూడవసారి కూడా ప్రధానిగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆయన మాట్లాడడమే ఒక మెసేజ్ లాంటిదన్నారు. ఆయన ప్రెస్మీట్లలో, ఇతర కార్యక్రమాలలో పాల్గొనరు. ఆయన ఏది మాట్లాడినా అది ఒక సందేశం ఇస్తున్నట్లే ఉంటుంది.
ప్రపంచానికే భారత్ను తిరిగి విశ్వగురు స్థానంలో నిలబెట్టారు. యోగాని ప్రపంచానికి పరిచయం చేసి, అంతర్జాతీయ యోగాడేను ప్రపంచవ్యాప్తంగా పాటించేలా చేశారు మోదీ. భారతీయ సంస్కృఎతిని, విశ్వాసాన్ని సమున్నతంగా నిలిపేవాడే నిజమైన పాలకుడు అనేది మోదీ భావన. దేశ సంస్కృఎతిని కాపాడడం కూడా పాలకుని విధి. గతంలో పాలకుల అఘాయిత్యాల వల్ల భారతీయ ప్రముఖ దేవాలయాలు ఎన్నో దోపిడీకి గురయ్యాయి. అలాంటి దేవాలయాలను ఎన్నో వునరుద్ధరించారు. ప్రతీ ఊరికీ గుడి ఉండాలని ప్రజలు కోరుకుంటారు. మన వురాణాలలో



ప్రముఖ ఇతిహాసమైన రామాయణానికి గౌరవం ఇచ్చి, అయోధ్య రామాలయాన్ని తిరిగి నిలబెట్టి ప్రజల మనస్సులు చూరగొన్నారు. ఇతర మతాల వారితో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, దశాబ్దాల తరబడి హిందువులు కోరుకుంటున్న మందిర నిర్మాణం జరిగేలా చేశారు ప్రధాని మోదీ. దేశం సుభిక్షంగా సుస్థిరంగా ఉండాలంటే మళ్ళీ మోదీ రావాలి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనేది ప్రజల నినాదం. అందులో మల్కాజిగిరి కూడా ఉండాలని, నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను.

# కాంగ్రెస్ జైత్రయాత్రకు నాందిగా జనజాతర

● శాసనసభ ఎన్నికలకు అచ్చొచ్చిన తుక్కుగూడలోనే భారీ బహిరంగ సభ ● లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే మేనిఫెస్టో విడుదల ● 6న సభకు హాజరుకానున్న ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ● ఆసక్తి రేపుతున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటనలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్... నరేంద్ర మోడీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ నిరంకుశ, దుష్పరిపాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలోనే లోక్సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో జనజాతర పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృఎత్వంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం వంద రోజుల పాలనలోనే ప్రజాభీష్టాన్ని చూరగొంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షలకు పెంపు, 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీని విజయవంతంగా అమలు చేస్తోంది. 30 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చింది. 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛనర్లకు పింఛన్లు అందజేస్తోంది. పదేళ్ల నిర్బంధ పాలన తర్వాత ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తున్నారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వాటి పరిష్కారానికి చొరవ చూవుతున్నారు. ఫలితంగా రాష్ట్రంలోని మహిళలు, యువత, రైతులతో పాటు అన్ని వర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై సానుకూల స్పందన వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడానికి సిద్ధమవుతున్నారు. ప్రజల స్పందన ఆధారంగా కనీసం పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంత పెద్ద మొత్తంలో ప్రజలు సభకు తరలివచ్చినా ఎటువంటి లోటుపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేసేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూవుతున్నారు.

**తుక్కుగూడనే ఎందుకు...?**

శాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే ఏ.రేవంత్ రెడ్డి నేతృఎత్వం లోని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సమరశంఖం వూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని వురస్కరించుకొని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో ఏ.రేవంత్రెడ్డి నేతృఎత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. తెలంగాణ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీ ప్రజల్లోకి దూసుకెళ్లినట్లుగానే లోక్సభ ఎన్నికలకు ఇచ్చే అయిదు గ్యారెంటీలు దేశంలోని అన్ని మూలలకు, అన్ని వర్గాల్లోకి వెళుతాయని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం బలంగా నమ్ముతోంది.



**నాటి మాటలే వునరావృతమవుతాయా...?**

తుక్కుగూడ వేదికగా నిర్వహించిన విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని కుండబద్దలు కొట్టి చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ప్రజలంతా ఆహ్వానితులేనని ప్రకటించారు. అవే మాటలను ఆయన ఎన్నికల ప్రచారంలో పదే పదే వునరుద్ఘాటించారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 9కి రెండు రోజులు ముందే ఏడో తేదీన రేవంత్ రెడ్డి నాయకత్వంలో లక్షలాది మంది ప్రజల సమక్షంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తుక్కుగూడ వేదికగానే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఢిల్లీ రాంలీలా మైదాన్లో లక్షలాది ప్రజల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని, జూన్ 9వ తేదీన ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని ప్రకటించారు. శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాట ప్రజల్లో బలమైన ముద్ర వేయడంతో పాటు నిజమవడంతో ఇప్పుడు ఆయన చేస్తున్న ప్రకటనలపై ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేవుతున్నాయి.

# పెద్దపల్లిలో గడ్డం వంశీని గెలిపించాలి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ.. చదువున్న విద్యావంతుడని, కాకా వెంకటస్వామి ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వస్తున్నారని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పెద్దపల్లి లో వంశీ కి అందరు తెలుసు. సేవాకార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు వంశీ. ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే యువతకు టికెట్లు ఇవ్వాలని వంశీకి టికెట్ ఇచ్చింది.
వంశీపై ఏఐసీసీ కి పూర్తి సపోర్ట్ వుంది. మంచి మెజార్టీతో వంశీని గెలిపించాలి, అందరు వంశీని ఆశీర్వదించాలని పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలను కూడా కోరుతున్నానని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

# కరువు అనేది ప్రకృతి విపత్తు : కోదండ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కరువు అనేది ప్రకృతి విపత్తు అని కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వర్షాలు, కరువు,వడగండ్లు రైతులపై ప్రభావం చూపిస్తది. కరువు దేని వల్ల వచ్చిందనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు, రైతుల కోసం ప్రభుత్వంలో ఉండి రైతులను పట్టించు కోలేదు,
ఇప్పుడు మాజీ మంత్రి కేసీఆర్, హరీష్ రావు ఎండిన పంటలు చూపిస్తుండ్రు. హరీష్ రావు గాడి తప్పిండు. పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీని బదనామ్ చేస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్ లాంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం దురదృష్ట కరం, కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు నకిలీ విత్తనాల కుంభకోణం జరిగింది, వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు,తెలుగు దేశం హయాంలో జరిగిన 2004 లో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబానికి పాడి పశువు లు ఇప్పించినం. ఆత్మహత్య లు జరగొద్దని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా వాళ్ళ ఇంటికి వెళ్లిండు, ఈ నాలుగు నెలల్లో 63 మంది రైతులు ఆత్మ హత్యలు జరిగాయి. అందులో రైతులు కానీ వారు సగం మంది ఉన్నారు.
రైతుల కోసం కాంగ్రెస్ తెస్తే కేసీఆర్ ఆ ని మార్చి 6లక్షల ఆర్థిక సహాయం చేస్తానని చెయ్యలేదు. తెలంగాణ కోసం ఆరోజు ఒక్కసారి కూడా కేసీఆర్ మాట్లాడలేదు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావడం కల. కరువు వస్తే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోదండ రెడ్డి తెలిపారు.

# సీఎంకు కృతజ్ఞత తెలిపిన గల్ఫ్ జేఏసీ బృందం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి తెలంగాణ గల్ఫ్ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (గల్ఫ్ జెఏసి) బృందం బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపింది. గల్ఫ్ హామీల అమలుకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్, ఖతార్ ఎన్నారై దాసరిపల్లి మిథిల, టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల, గల్ఫ్ వలసల విశ్లేషకులు మంద భీంరెడ్డి ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా డా. బిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి మానవత్వంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. హైదరాబాద్ లో ఈనెల 15 తర్వాత గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమావేశం అవుతారని మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ తెలిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఈ నెలాఖరుకు గల్ఫ్ దేశాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు.

# గ్రేటర్ బీఆర్‌ఎస్‌లో అయోమయం


● కాంగ్రెస్‌లోకి మరికొందరు ఎమ్మెల్యేలు ● కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌తో అనుమానాలు ● కారులోనే ఉంటామంటూ రాత్రికిరాత్రే జంప్
● త్వరలో హస్తం గూటికి నగర మాజీ మంత్రి ?



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గ్రేటర్ బీఆర్ఎస్లో అత్యంత గందరగోళం నెలకొన్నది. అధిష్ఠానమే మాకు ఫైనల్ అని మొన్నటి వరకు బీరాలు పలికిన వారు నేడు కారు దిగి హస్తం పార్టీలో చేరిపోతున్నారు. అధికార కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్కు తెరతీయడంతో నగరానికి చెందిన ఎమ్మెల్యేలు, కీలక నేతలు గులాబీ పార్టీని వీడేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి పట్నం మహేందర్రెడ్డి దంపతులు, చేవెళ్ల ఎంపీ రంజిత్రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ తీర్థం వుచ్చుకోవడంతో కారులో ఎవరుంటారో? ఎవరు దిగుతారో? అన్న అయోమయం నెలకొన్నది. అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ త్వరలో కారు దిగి కాంగ్రెస్లో చేరుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దీనిపై ముందే స్పందించిన నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు కాలేరును పార్టీలోకి తీసుకోవద్దని రాష్ట్ర నేతలను గట్టిగా డిమాండ్ చేశారు. ఆయన కాంగ్రెస్ లోకి రావాలనుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రావాలని పట్టుబడుతున్నారు. ఆయనతోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు, ఓ మాజీ మంత్రి కూడా బీఆర్ఎస్ను వీడుతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. గ్రేటర్లో కాంగ్రెస్ ప్రాతినిధ్యం లేదు. మొత్తం 24 స్థానాలుండగా బీఆర్ఎస్-16, ఎంఐఎం-7, బీజేపీ-1 విజయం సాధించాయి. దీంతో మహా నగరంలో బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్కు తెరలేపింది. పార్టీ మారుతారంటూ నగరానికి చెందిన పలువురు గులాబీ శాసనసభ్యుల పేర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మేం బీఆర్ఎస్ను వీడేది లేదని ఎమ్మెల్యేలు చెబుతున్నా..ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న అనుమానం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన వూర్వాశ్రమం కాంగ్రెస్లో తిరిగి చేరుతారని ప్రచారం జరుగతున్న వేళ.. నియోజకవర్గ హస్తం నేతలు వ్యతిరేకిస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్కు మద్దతుగా అంబర్పేటలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర నిర్వహించడం గమనార్హం. ఈసమయంలో పార్టీ మారుతారని ప్రచారం జరగడంతో దీంతో పార్టీలో ఉంటారా? వెళ్తారా? అని ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేయాల్సిన వేళ ఇలాంటి పరిస్థితి ప్రభావం చూవుతుందని సీనియర్ నేతలు అభిప్రాయ పడుతున్నారు

# ఘోర అగ్ని ప్రమాదం

● రియాక్టర్ పేలి పరిశ్రమ డైరెక్టర్ సహా ఐదుగురి మృతి ● సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం చందాపూర్‌లో ప్రమాదం ● ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి చెలరేగిన మంటలు ● ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం చందాపూర్లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఇక్కడి ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో నలుగురు కార్మికులు మృఎతి చెందారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృఎతదేహాలను సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృఎతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# ఇతర రాష్ట్రాలలో వాలంటీర్లు ఉన్నారా?

● లబ్ధిదారులకు ఏపి హైకోర్టు ధర్మాసనం సూటి ప్రశ్న ● పింఛన్ల పంపిణీ విషయంపై ఈసీ ఆదేశాలు ఉపసంహరించాలి ● మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ దాఖలైన పిల్ కొట్టేసిన ఏపీ హైకోర్టు

అమరావతి ఏపీలో పింఛన్ల పంపిణీపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వాలంటీర్లను పింఛన్ల పంపిణీ బాధ్యతల నుంచి తప్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశాలిచ్చింది. దీంతో ఏపీ ప్రభుత్వం వారిని ఆ బాధ్యతలను తప్పించింది. పింఛన్ల పంపిణీ ప్రక్రియను సచివాలయాల ఉద్యోగులకు అప్పగించింది. ఈసీ ఆదేశాలను సవాల్ చేస్తూ కొందరు లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు. గుంటూరు జిల్లా కుంచనపల్లికి చెందిన వరలక్ష్మి, మరో ఇద్దరు పింఛన్ లబ్ధిదారులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీఈసీ ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకునేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. వాలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చేవారని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు. ఈ పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. వాలంటీర్లు లేని రాష్ట్రాల్లోనూ పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు కదా? అని ప్రశ్నించింది. పింఛన్ల పంపిణీపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంగళవారం కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారని హైకోర్టుకు తెలిపారు. పింఛన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారని అందుకే ఈ పిటిషన్ కొట్టివేస్తున్నట్టు హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఏలూరులో ఎడతెగని ఉత్కంఠ

● ఏ నిమిషానికి ఏమి జరుగునో అంటున్న పార్టీలు ● కష్టపడి సీటు సంపాదించుకుంటే ఇప్పుడు అసమ్మతి పోరు
● ఏలూరు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అదేస్థితి
● చాలా గడువు ఉండటంతో ఖర్చులకు వెనుకాడుతున్న అభ్యర్థులు
● దీంతో ప్రచారాన్ని మందకొడిగా సాగుతోందంటున్న కార్యకర్తలు




ఏలూరు.... ఏలూరు జిల్లా లో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతుంది.. ఊహించని ట్విస్ట్ లు , తెగని సీట్ల పంచాయతి తో ఏ క్షణం ఎవరికి సీటు ఉంటుందో పోతుందో తెలియక అభ్యర్థులు పరేషాన్ అవుతున్నారు. ఎన్నికలకు చాలా సమయం ఉండటంతో.. ఏమో గుర్రం ఎగరావచ్చు ట్రైవులో ఆశావహులు విక్రమార్క ప్రయత్నాలతో దినమొక గండంలా ఫీలవుతున్నారంట అల్రెడీ ప్రకటించిన అభ్యర్థులు. అధినేతల సర్వేలు, ఆర్థిక స్థితిగతులపై ఆరాలు, ప్రజాభిప్రాయ సేకరణలు .. ఇన్ని తతంగాల మధ్య ఆశించిన స్థానాల్లో టికెట్లు దక్కించుకున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు.. అంత కష్టపడి సీటు సంపాదించుకుంటే ఇప్పుడు అసమ్మతి పోరు అభ్యర్థులను వెంటాడుతుంది. అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ నామినేషన్ల నాటికి తమ సీటు ఉంటుందో లేదో అన్న భయం కొందరు అభ్యర్థుల్లో వ్యక్తమవుతుంది. ఎన్నికలకు చాలా గడువు ఉండటంతో అభ్యర్థులు ఖర్చులకు వెనుకాడి ప్రచారాన్ని మందకొడిగా కొనసాగిస్తున్నారు .. దాన్నిఅలుసుగా తీసుకొని సీటు ఆశించి భంగపడ్డ అసమ్మతి నేతలు అధిష్టానాలకి కంప్లైంట్లు చేస్తున్నారంట. సదరు అభ్యర్థి ఖర్చుకు వెనుకాడుతున్నారని.. అలాగైతే పార్టీ గెలవడం కష్టమని ఫిర్యాదులు చేస్తున్నారంట.. దాంతో పార్టీల పెద్దలు కూడా వునరాలోచనలో పడుతున్నారన్న ప్రచారం మొదలైంది. ఏలూరు పార్లమెంట్ సెగ్మెంట్లో పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల విషయంలో అలాంటి పరిస్థితే కనిపిస్తోంది. ఏలూరు ఎంపీ స్థానం పరిధిలోకి వచ్చే కైకలూరు నియోజకవర్గాన్ని బీజేపీకి కేటాయించారు. ఇక్కడ నుండి మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. నియోజవర్గం మొత్తం తిరుగుతూ ప్రచారం చేసుకుంటున్నారు. అయితే 2019 ఎన్నికల్లో కైకలూరు నియోజకవర్గం లో జనసేన నుంచి పోటీ చేసిన బి.వి. రావు తానే అభ్యర్థినని ప్రచారం చేసుకుంటున్నారు. కైకలూరు జనసేన నేతలు రెండు వర్గాలుగా విడిపోయి కొంతమంది కామినేని శ్రీనివాస్కు , మిగిలిన వారు బీవీరావుకు మద్దతు పలుకుతున్నారు. బి.వి. రావు కైకలూరు టికెట్ తనకే దక్కుతుందని చెప్పుండటంతో మిత్రపక్షాల శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇక నూజివీడు టీడీపీ ఇన్చార్జ పార్టీ బలోపేతానికి పాటుపడ్డ మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావుకు టికెట్ దక్కలేదు .. టీడీపీలోకి వచ్చిన పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొలుసు పార్థసారథిని నూజివీడు అభ్యర్థిగా ప్రకటించారు చంద్రబాబు. ముద్రబోయిన వైసీపీ కోవర్ట్ అన్న అనుమానంతోనే పక్కనపెట్టారన్న ప్రచారం జరుగుతోంది. దాంతో ముద్రబోయిన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానంటున్నారు. వైసీపీ నుంచి గన్నవరం టికెట్ ఆఫర్ చేసినా వద్దన్న ముద్రబోయిన నూజివీడు నుంచి టీడీపీ రెబల్గానే పోటీలో ఉంటానంటూ పార్థసారథికి తలనొప్పిగా మారారు. ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గం పోలవరం నుంచి జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు పోటీ లో ఉన్నారు. ఏజెన్సీ లో పట్టు ఉన్న కావు నేత కరాటం రాంబాబు మద్దతుతో బాలరాజు టికెట్ తెచ్చుకుని ప్రచారంలో దూసుకుపోతున్నారు .. అయితే బాలరాజు అభ్యర్థిత్వాన్ని మార్చాలని టీడీపీ శ్రేణులు పట్టుబడుతున్నాయి. ఎన్నికల ప్రచారం లో బాలరాజు ఆశించినంత ఎఫెక్ట్ చూపించడం లేదని.. పోలవరంలో ఆయన గెలవడం అసాధ్యమని అక్కడి టీడీపీ నేతలు వాదిస్తున్నారు .. అటు టీడీపీలో చూస్తే మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ కు , టీడీపీ టికెట్ ఆశించిన బొరగం శ్రీనివాస్ల మధ్య విభేదాలు ఒక రేంజ్లో కనిపిస్తున్నాయి. అందుకే టీడీపీ అధిష్టానం ఆ సీటు జనసేనకు కేటాయించి గెలిపించే బాధ్యతను టీడీపీ నేతలపై పెట్టిందంటున్నారు. మరోపక్క వైసిపి నుండి పోలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే బాలరాజుకు సర్వేలన్నీ వ్యతిరేకంగా రావడంతో జటీచర్గా పని చేస్తున్న బాలరాజు భార్య తీలం రాజ్యలక్ష్మిని బరిలోకి దింపింది వైసీపీ .. అయితే రాజ్యలక్ష్మి కులంపై వివాదం రాజుకోవడంతో తాను గిరిజన బిడ్డనేనని ఆమె వివరణ ఇచ్చినా గిరిజన సంఘాల నాయకులూ కోర్టును ఆశ్రయించడం తో అక్కడ వైసీపీ నాయకులూ ఇదేమి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారు .. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ నుంచి వైసీపీలోకి వచ్చి నియోజకవర్గ పరిశీలకులుగా ఉన్న జెట్టి గుర్నాధం నియోజకవర్గంలో పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు వైసీపీ అధిష్టానానికి చేర వేస్తున్నారట . . ఆ క్రమంలోతెల్లం రాజ్యలక్ష్మి తో పటు డమ్మీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సైతం నామినేషన్ వేస్తారని ఒకవేళ కోర్టు తీర్పు తెల్లం రాజ్యలక్ష్మికి అనుకూలంగా లేకపోతే బాలరాజు రంగం లోకి దిగుతారాని చెప్పుకుంటున్నారు. ఇక ఏలూరు ఎంపీ అభ్యర్థిపై సైతం కూటమిలో అసమ్మతి కొనసాగుతోంది. అక్కడ టికెట్ ఆశించిన బిజెపి నాయకుడు, తపన ఫౌండేషన్ చైర్మెన్ గారపాటి సీతారామాంజనేయచౌదరి ఇంకా మౌనం వీడకపోవడంతో.. అయన ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో అని బిజెపి శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు సైతం టికెట్ దక్కలేదని అలక పాన్పు ఎక్కారు. అయితే అవేమీ పట్టించుకోకుండా టీడీపీ ఎంపీ అభ్యర్థి వుట్టా మహేష్ యాదవ్ ప్రచారంలో బిజీ అవుతున్నారు. వైసీపీ తనపై చేస్తున్న నాన్ లోకల్ అనే ప్రచారాన్ని తిప్పి కొడుతూ భారతీయుడ్ని అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మరి పార్టీల పెద్దలు మాగంటి బాబుతో పాటు తపనచౌదరిలను ఎలా బుజ్జగించి దారిలోకి తెస్తారో చూడాలి.

# ఎన్నికల వేళ తనిఖీలు

● రూ.34 కోట్ల మేర సీజ్ చేశాం
● ఇందులో నగదు, ఆభరణాలు ఇతర వస్తువులు ఉన్నాయి
● ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడి




అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఇప్పటి వరకు దాదావు రూ.34 కోట్లు విలువ చేసే నగదు, ఆభరణాలు ఇతర వస్తువులు సీజ్ చేసినట్లు ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర పరిస్థితుల్ని ఆయన మీడియాకు వివరించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత తనిఖీల్లో రూ.11 కోట్ల నగదు, రూ.7కోట్లు విలువైన మద్యం, రూ.10 కోట్లు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలను సీజ్ చేశాం. నగదు, మద్యం, వాహనాల స్వాధీనానికి సంబంధించి 3,300 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. సి-విజిల్ యాప్ద్వారా ఇప్పటి వరకు 5,500 ఫిర్యాదులు అందాయి. ఎన్నికలకు సంబంధించి 3,040 ఫిర్యాదులను పరిష్కరించాం. నియమావళి ఉల్లంఘిస్తూ ఏర్పాటు చేసిన హోర్డింగులు, ఫ్లెక్సీలపై 1,600, ఎన్నికల కోడ్ ఉన్నా ప్రచారం చేస్తున్న ఘటనలపై 107, అనుమతి లేకుండా ప్రచారంలో వాహనాల వాడకంపై 43, మతపరమైన ప్రచారాలపై 28, నగదు పంపిణీపై 29, మద్యం పంపిణీపై 17 ఫిర్యాదులు వచ్చాయిఅని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.

# పవన్ కల్యాణ్‌కు జ్వరం

### మూడు రోజులు ప్రచారానికి బ్రేక్



తెనాలి... జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెనాలి పర్యటన వాయిదా పడింది. పవన్ ఆరోగ్యం సరిగా లేనందున తెనాలి పర్యటన రద్దు అయింది. ప్రస్తుతం జనసేనాని జ్వరంతో బాధపడుతున్నారు. జ్వరం తీవ్రత ఎక్కువగా ఉన్నందున విశ్రాంతి అవసరమని ఆయనకు వైద్యులు సూచించారు. దాంతో ఈరోజు తెనాలిలో నిర్వహించాల్సి ఉన్న రోడ్ షో, బహిరంగ సభ రద్దు అయ్యాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్కు కనీసం 2-3 రోజుల విశ్రాంతి అవసరం అని వైద్యులు చెప్పారని జనసేనాని రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ తెలిపారు. రీ షెడ్యూల్ చేసిన పర్యటన వివరాలను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు. గత 4 రోజులుగా పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటించారు.

రోడ్ షో, బహిరంగ సభలతో తీరిక లేకుండా గడిపారు. జ్వరం కారణంగా పవన్ హైదరాబాద్కు వెళ్లారు. అక్కడే ఆయన చికిత్స, విశ్రాంతి తీసుకోనున్నారు. ఎన్నికల షెడ్యూల్ రావడం.. మరో రెండు వారాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న సమయంలో నిరంతరాయంగా ప్రచారం చేయాలని పవన్ కల్యాణ్ అనుకున్నారు. తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగానే కాకుండా కూటమి సభ్య పార్టీలైన టీడీపీ, బీజేపీ సమావేశాల్లో కూడా పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే జ్వరం కారణంగా మూడు రోజుల పాటు షెడ్యూల్ ఆగిపోనుంది. ఆ తర్వాత ప్రచారం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ముందుగా అనుకున్న దాని ప్రకారంమూడో తేదీన తెనాలి.. నాల్గో తేదీన నెల్లిమర్ల, ఐదో తేదీన అనకాపల్లి, ఆరున యలమంచలి, 7న పెందుర్తిలో జనసేన తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున ప్రచారం చేయాల్సి ఉంది. అక్కడ కూడా రోడ్షోలు, బహిరంగ సభల్లో ప్రసగించనున్నారు. వారి విజయానికి కూటమి నేతలు సహకరించేలా వారితో భేటీ కావాల్సి ఉంది. ఏడో తేదీన ఉత్తరాంధ్ర పర్యటన ముగించుకొని కాకినాడ కు చేరుకుని కోస్తా జిల్లాల్లో ప్రచారం 8 నుంచి ప్రారంభించాలని న్నుకున్నారు. 9వ తేదీన ఉగాది రోజున పిఠాపురంలో ఉండేలా ప్లాన్ చేసుకున్నారు. తర్వాత కోనసీమ జిల్లాల్లోకి ప్రవేశించేలా చూసుకున్నారు. ఇలా పన్నెండో తేదీ వరకూ ప్రచారం ప్లాన్ చేశారు. జ్వరం కారణంగా మొత్తం షెడ్యూల్ అప్ సెట్ అయింది.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

● ఎన్నికల యంత్రాగానికి స్పష్టం: సీఈసీ ● వివిధ రాష్ట్రాల సీఎస్, డీజీపీ, సీఈవోలు తదితర అధికారులతో వీడియో సమావేశం ● ప్రపంచ దేశాలన్నీ మనవైపు చూస్తున్నాయన్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ● సమావేశంలో పాల్గొన్న ఏపి సీఈవో ముకేశ్ కుమార్ మీనా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు



అమరావతి: త్వరలో జరగనున్న పార్లమెంట్, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా శాంతి యుతంగా,హింసా రహితంగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేయాలని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల యంత్రాగానికి స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలకు సంబంధించి శాంతి భద్రతలు, భద్రతా బలగాల మోహరింపు, ఎన్నికల వ్యయ నిర్వహణ సెన్సిటివిటి,నోడలు అధికారుల నియామకం, నోటిఫికేషన్ ఆఫ్ డ్రై డే మరియు ఫెయిడ్ హాలిడే,అంతర్జాతీయ సరిహద్దు అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి సహచర ఎన్నికల కమిషనర్లతో కలిసి సీఈసీ రాజీవ్ కుమార్ వివిధ రాష్ట్రాల సీఎస్, డీజీపీ, సీఈవోలు తదితర అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ ఎన్నికలు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రపంచ దేశాలన్నీ మనవైవు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కావున రానున్నఎన్నికలను స్వేచ్ఛగా శాంతి యుతంగా హింసా రహితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు వునరుద్ఘాటించారు.ఇప్పటికే మొదటి,రెండవ దశ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్లు జారీ అయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, డ్రగ్స్ వంటివి ఓటర్లను ప్రభావితం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సీఎస్, డీజీపీ,సీఈవోలకు స్పష్టం చేశారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు ఎక్కడైనా తనిఖీల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి బృందాలపై జిల్లా యంత్రాంగాలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఇసి రాజీవ్ కుమార్ ఆదేశించారు.ముఖ్యంగా పోలింగ్కు 48 గంటల ముందు(సైలెంట్ ఫిరియడ్)ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు,మద్యం వంటి తాయిలాల పంపిణీకి ప్రయత్నాలు జరుగుతాయని అలాంటి చర్యలను కట్టుదిట్టంగా నియంత్రించేందుకు మోడల్ కోడ్ బృందాలు మరింత నిఘా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రానున్న ఎన్నికలను సజావుగా సక్రమంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని విధాలా కట్టుబడి పూర్తి సన్నద్ధమై ఉందని ఈప్రక్రియలో అన్ని రాష్ట్రాలు పూర్తి సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సిఇసి రాజీవ్ కుమార్ సూచించారు.ఎన్నికల్లో అన్ని పార్టీలకు వివిధ అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా వచ్చి నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకునే ప్రశాంతమైన వాతావరణాన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని సిఇసి రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు.ఎక్కడా రీ పోలింగ్ కు అవకాశం లేని విధంగా రానున్న ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్ట అమలుపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నుండి ఇప్పటి వరకు 258 కోట్ల రూపాయలు విలువైన నగదు,మద్యం,డ్రగ్స్,ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఏపీతో ఐదు రాష్ట్రాలు అంతర్ రాష్ట్ర సరిహద్దులను కలిగి ఉన్నాయని, రాష్ట్ర సరిహద్దుల్లో 150 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రశాంత మరియు స్వేచ్ఛాయుత,హింసా రహిత ఎన్నికల నిర్వహణకు అన్నిచర్యలు తీసుకుంటున్నా మని సిఎస్ జవహర్ రెడ్డి వివరించారు.శాంతి భద్రతల అంశానికి సంబంధించి సరిహద్దు రాష్ట్రాలైన ఒడిస్సా,ఛతీష్ఘడ్ నుండి కొంత మేర మావోయిస్టుల సమస్య ఉందని ఆ సమస్యను అధిగమించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో 132 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు,632 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పని చేస్తున్నాయని సీఎస్ జవహర్ రెడ్డి సీఈసీకి వివరించారు.

పోలీస్ డైరెక్టర్ జనరల్ కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సరిహద్దు రాష్ట్రాలైన ఒడిస్సా,ఛతీస్గఢ్ రాష్ట్రాల నుండి కొంత వరకు మావోయిస్టుల ప్రాబల్యం ఉందని ఇందుకు సంబంధించి 91 పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు.ఇటీవల మహారాష్ట్రకు 10 కంపెనీల పోలీసు బలగాలను పంపామని వాటిని తిరిగి పంపాలని కోరారు.రాష్ట్రానికి అదనవు బలగాలను పంపాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.ఈ వీడియో సమావేశంలో సీఈవో ముకేశ్ కుమార్ మీనా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నీరబ్ కుమార్ ప్రసాద్, రజత్ భార్గవ,హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్త,అదనవు డీజీపీ ఎస్.బాగ్చి,చీఫ్ కమీషనర్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, ఎస్ఇబి డైరెక్టర్ యం.రవి ప్రకాశ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో వైసీపీకి షాక్

● మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి రాజీనామా
● వైసీపీలో ప్రాధాన్యం లేదంటూ మండి పాటు
● త్వరలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం
● తిరిగి శ్రీకాకుళం నుంచి ఎంపిగా పోటీకి సంసిద్ధం



శ్రీకాకుళం : ఉత్తరాంధ్రలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజీనామా లేఖను వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపారు. వైసీపీలో ఆమెకు పెద్ద ప్రాధాన్యం ఎప్పుడూ దక్కలేదు. దీంతో కృపారాణి పార్టీని వీడారు. కిల్లి కృపారాణి కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలుస్తోంది. త్వరలోనే కుమారుడు విక్రాంత్ తో కలిసి కాంగ్రెస్ లో చేరతారని సమాచారం. శ్రీకాకుళం లోక్సభ స్థానం నుంచి కృపారాణి , టెక్కలి అసెంబ్లీ స్థానం నుంచి విక్రాంత్ పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. కిల్లి కృపారాణి 2009లో శ్రీకాకుళం నుంచి ఎంపీగా కాంగ్రెస్ నుంచే విజయం సాధించారు.

ఆ ఎన్నికల్లో టీడీపీ సీనియర్ నేత కింజరావు ఎర్రన్నాయుడిని ఓడించారు. పార్లమెంట్ కు తొలిసారే ఎన్నికైనా కేంద్ర పదవి ఆమెను వరించింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ కనుమరుగైంది. 2019 ఎన్నికల ముందు కిల్లి కృపారాణి వైసీపీ కండువా కప్పుకున్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలి పదవి చేపట్టారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కిల్లి కృపారాణికి ప్రాధాన్యత తగ్గింది. ఆమెకు ఎలాంటి పదవులు దక్కలేదు. రాజ్యసభకు పంపుతారని ఆశించారు. కానీ నిరాసే ఎదురైంది. కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వలేదు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగానీ, ఎమ్మెల్యే అభ్యర్థిగా గానీ వైసీపీ అధిష్టానం అవకాశం కల్పించలేదు. కావాలనే తనను పక్కపెట్టారనే అసంతృప్తిలో ఆమె ఉన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కిల్లి కృపారాణి వైసీపీకి గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ లో చేరికపై త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.

# 5 న్యాయాలు, 25 హామీలు

● కాంగ్రెస్ ఘర్ ఘర్ గ్యారంటీ ప్రచారం షురూ.. ● కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ● దేశంలోని ప్రతీ గడపకు చేర్చాలన్నదే లక్ష్యం ● 2 కోట్ల ఉద్యోగాల ఇస్తామని చెప్పిన మోడీ హామీ ఎక్కడ



న్యూఢిల్లీ కేంద్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టింది. ఘర్ ఘర్ గ్యారంటీ కార్యక్రమాన్ని షురూ చేసింది. 5 న్యాయాలు, 25 హామీలను ప్రకటించింది. ఈ హామీలను దేశంలోని ప్రతీ గడపకు చేర్చాలన్నదే లక్ష్యంగా పేర్కొంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఢిల్లీలోని ఉస్మాన్పూర్, కైత్వాడలో ఘర్ ఘర్ గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్యారంటీ కార్డులను పంచుతున్నామని ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ఈ కార్డులను అన్ని వర్గాలకు వద్దకు చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. తాము ఏదైనా హామీ ఇస్తే తప్పక నెరవేరుస్తామన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు ప్రజలకు చేరవని విమర్శించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల ఇస్తామని మోదీ గతంలో ఇచ్చిన హామీని మల్లికార్జున ఖర్గే గుర్తు చేశారు. ఐటీ దాడులతో ప్రతిపక్షాలను బెదిరించాలని మోదీ చూస్తున్నారని ఆరోపించారు.

ఐటీ శాఖ కాంగ్రెస్ కు చెందిన రూ.135 కోట్లను స్వాధీనం చేసుకొందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఇలాగే నిర్వహిస్తారా? అని ప్రశ్నించారు. ప్రజలు దేశంతోపాటు రాజ్యాంగాన్ని కాపాడాలనుకొంటున్నారని మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ తన ప్రచారంలో 5 న్యాయాలు, 25 గ్యారంటీలనే చెబుతుందన్నారు. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ హామీలను ఇస్తున్నామన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 5న జైపూర్లో కాంగ్రెస్ బహిరంగ సభలో విడుదల చేస్తామని ప్రకటించారు.ఇప్పటికే కాంగ్రెస్ హాత్ బదలేగా హాలత్ పేరుతో నినాదాన్ని అందుకుంది.

# ఛాన్స్ ఇస్తే ఏపీ ఎన్నికల్లో పోటీకి రెడీ

● ఏపీ రాజకీయాలపై మాజీ ఎంపీ, సినీ నటి జయప్రద కీలక వ్యాఖ్యలు
● తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జయప్రద



తిరుమల : ఏపీ రాజకీయాలపై సినీనటి, మాజీ ఎంపీ జయప్రద కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో అవకాశం ఇస్తే పోటీచేస్తానంటూ తన మనసులోని మాటను బయటపెట్టుకున్నారు. వుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని జయప్రద దర్శించుకున్నారు. జయప్రద ఏటా తన వుట్టినరోజు నాడు శ్రీవారిని దర్శించుకోవటం ఆనవాయితీ. ఈ క్రమంలోనే బుధవారం శ్రీవారిని దర్శించుకున్నారు జయప్రదం. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను బయటపెట్టారు. ప్రస్తుతం తాను బీజేపీలో ఉన్నానన్న జయప్రద.. ఏపీలో అవకాశం ఇస్తే పోటీచేస్తానన్నారు.

ఎక్కడున్నా కూడా తాను మాత్రం ఆంధ్రాబిడ్డనేనని చెప్పుకొచ్చారు, ప్రస్తుతం నేను భారతీయ జనతా పార్టీలో ఉన్నాను. ఆంధ్రప్రదేశ్ బిడ్డగా ఇక్కడ అవకాశం వస్తే కచ్చితంగా పోటీచేస్తా. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్ణయం మేరకు నడుచుకుంటా . ఏపీలో ఎవరైతే రాజధాని తీసుకు రాగలరో, ఎవరైతే యువకులకు ఉద్యోగం., మహిళలకు రక్షణ కల్పించగలరో వారే అధికారంలోకి రావాలనేది నా కోరిక. కేంద్రంలో మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నా అని జయప్రద చెప్పుకొచ్చారు. మరోవైవు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నా, హిందూవురం ఎమ్మెల్యే నందమూరి బాలయ్య అన్నా తనకు చాలా ఇష్టమని జయప్రద చెప్పారు. ఎన్డీఏ అధిష్టానం చెప్తే కచ్చితంగా ఏపీలో ప్రచారం చేస్తానని తెలిపారు.అలాగని పిలవని పేరంటానికి వెళ్లనని చెప్పారు. నాకు పవన్ కళ్యాణ్,బాలకృష్ణ అంటే చాలా ఇష్టం. మోదీ, చంద్రబాబు అంటే చాలా గౌరవం. వాళ్లు పిలిస్తే స్టార్ క్యాంపెయినర్గా ప్రచారం చేస్తా. అయితే పిలవని పేరంటానికి వెళ్లను. ఏపీకి రాజధాని, స్పెషల్ స్టేటస్ లేవు. ఇక్కడి సమస్యలు పరిష్కరించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలను కోరుతున్నా అని జయప్రద అన్నారు. మరోవైవు టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత నేత ఎన్టీఆర్ హయాంలో టీడీపీలో చేరారు జయప్రద. టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. రాజ్యసభ ఎంపీగా, తెలుగు మహిళ అధ్యక్షురాలిగానూ పనిచేశారు. ఆ తర్వాత యూపీ వెళ్లారు జయప్రద. అక్కడ సమాజ్వాదీ పార్టీలో చేరి ఎంపీగా పనిచేశారు. ఆ తర్వాతి పరిణామాల్లో బీజేపీలో చేరిన జయప్రద.. ప్రస్తుతం యూపీలో బీజేపీ విజయం కోసం పనిచేస్తున్నారు.

# పెన్షన్ల పంపిణీని ఆపిన పాపం చంద్రబాబుదే

### మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం

తాడేపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పెన్షన్లపై దొంగ నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు పేదలపై ప్రేమ ఇప్పుడొచ్చిందా అని మండిపడ్డారు. గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టారని విమర్శించారు. బాబు ఏనాడు సచివాలయం గుమ్మం తొక్కలేదని దుయ్యబట్టారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు ఇచ్చిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిదని కొనియాడారు. 2019 ఎన్నికల సమయంలో రైతుకు జన్మభూమి కమిటీ ద్వారా డబ్బులు పంచుతున్నా తమ అడ్డుకోలేదన్నారు పేర్ని నాని. జన్మభూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు పంచుకున్నారని ప్రస్తావించారు. పసువు కుంకుమ పేరుతో డబ్బులు వేసినా ఆపాలని తాము ఈసీకి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. ఇప్పుడు ఈసీ దగ్గర పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలని ఇప్పుడు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటిదాకా ఏం మాట్లాడారు ? ఇప్పుడేం మాట్లాడుతుతున్నారని ప్రశ్నించారు. తాము ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఇన్నాళ్లు ఆరోపించారని.. ఇప్పుడు లక్షా 60 వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని వాళ్లే చెబుతున్నారని అన్నారు. మరి ఈ సచివాలయ ఉద్యోగులంతా ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్న పాపవు నోళ్లతోనే లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పాల్సి వచ్చిందని పేర్కొన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2 లక్షల మందికి పైగా ఉద్యోగాలిచ్చారని పేర్ని నాని తెలిపారు. జగన్ ప్రభుత్వంలోనే యువతకు లంచాలు లేకుండా ఉద్యోగాలు వచ్చాయన్నారు.

# లోక్‌సభ ఎన్నికల బరిలో రాజ కుటుంబాలు

## కమలం నీడన యువరాజులు, యువరాణులు



**రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యం వచ్చింది. రాజులు పోయారు. ప్రజలు ఎన్నుకున్న పాలకులు వచ్చారు. కానీ కొన్ని రాజ కుటుంబాలు మాత్రం రాజ్యాలు పోయినా రాజ్యాధికారాన్ని మాత్రం వదులుకోవడం లేదు. ఒకప్పుడు వారసత్వంగా అధికారాన్ని పొందిన ఆకుటుంబాలు, ఇప్పుడు ప్రజల ఓట్లతో గెలుపొంది పరిమిత సామ్రాజ్యాన్ని పరిపాలించాలని చూస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో రాజ కుటుంబాలు ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది, పదవులు అనుభవించాయి. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అనేక రాజ కుటుంబాలకు చెందిన ప్రముఖులు ఎన్నికల బరిలో నిలిచారు ఇలా పార్లమెంటు ఎన్నికల బరిలో నిలుస్తున్న రాజకుటుంబాల వైపు ఓ సారి దృష్టి సారిస్తే....**

ఉత్తరం నుండి దక్షిణం వరకు, తూర్పు నుండి పడమర వరకు 2024 లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సినీ తారలతో పాటు రాజకుటుంబాలకు చెందిన ప్రముఖులకు కూడా టిక్కెట్లు ఇచ్చింది. ఈ ఎన్నికల పోరులో మనం యువరాణులను, యువరాజులను చూడబోతున్నాం. దేశంలోని ఉత్తరం నుండి దక్షిణం వరకు, తూర్పు నుండి పడమర వరకు రాజకుటుంబాలకు చెందిన పలువురికి బీజేపీ టిక్కెట్లు ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున ఏకంగా 12 రాజ కుటుంబాలు పోటీలో నిలిచాయి. వీరిలో 5 రాజ కుటుంబాలకు చెందినవారు తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, మరో 7 రాజ కుటుంబాలు తమ ప్రజాస్వామ్య రాజకీయాలను కొనసాగిస్తూ ఎన్నికల బరిలో నిలిచాయి. ఇప్పటికే ఎన్నికల రాజకీయాల్లో ఉన్న కొందరు రాజ కుటుంబాల అభ్యర్థులు ఈసారి బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు. వీరిలో సతారా, పాటియాలా, గ్వాలియర్, బోలంగీర్, ఝలావర్ రాజ కుటుంబాల వారసులు ఉన్నారు. కర్ణాటకలోని మైసూర్ రాజు నుంచి త్రిపుర రాజ కుటుంబంలోని రాణి వరకు బీజేపీ విడుదల చేసిన అభ్యర్థుల జాబితాల్లో అనేక మంది చోటు సంపాదించుకున్నారు. దేశ రాజకీయాల్లో రాజకుటుంబాల ఆధిపత్యం కొత్త విషయం కానప్పటికీ, తమ చరిత్ర, కీర్తిని గుర్తించి ఎవరు గౌరవప్రదమైన పదవులు ఇస్తే ఆ పార్టీ వైపు రాజ కుటుంబాలు మొగ్గుచూపుతూ వచ్చాయి. నిన్నమొన్నటి వరకు కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పార్టీలను ఇష్టపడ్డ రాజ కుటుంబాలు, మారిన పరిస్థితుల్లో టిక్కెట్ కోసం కమలదళం వెనుక క్యూ కడుతున్నాయి.

### కృష్ణదత్ చామరాజ వడియార్



దక్షిణాదిన మైసూరు రాజ కుటుంబానికి ఎంతో చరిత్ర ఉంది. మార్చి 13న విడుదల చేసిన బీజేపీ అభ్యర్థుల జాబితాలో మైసూర్ లోక్‌సభ స్థానానికి సిట్టింగ్ ఎంపీ ప్రతాప్ సింహ టిక్కెట్‌ను రద్దు చేసింది. ఆ స్థానంలో పార్టీ మైసూర్ రాజకుటుంబానికి చెందిన యదువీర్ కృష్ణదత్ చామరాజ వడియార్‌ను రంగంలోకి దించింది. యదువీర్ కంటే ముందు ఆయన తాత శ్రీకంఠదత్త నరసింహరాజ వడియార్ రాజకీయాల్లో ఉన్నారు. కాకపోతే 1999 వరకు మైసూర్ స్థానం నుంచి ఆయన నాలుగుసార్లు కాంగ్రెస్ ఎంపీగా కొనసాగారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొని రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు అదే కుటుంబం నుంచి యదువీర్ కాషాయ జెండా పట్టుకుని బరిలోకి దిగారు.

### మహిమా కుమారి విశ్వరాజ్ సింగ్ మేవార్.



రాజ కుటుంబాల నుంచి పోటీలో ఉన్నవారిలో రాజ్‌సమంద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మహిమా కుమారి విశ్వరాజ్ సింగ్ మేవార్. మేవార్ రాజకుటుంబానికి చెందిన విశ్వరాజ్ సింగ్ భార్య మహిమ. ఈసారి విశ్వరాజ్ సింగ్ రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. నాథ్‌ద్వారా అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పుడు రాజ్‌పుత్‌ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న రాజ్‌సమంద్ స్థానం నుంచి పార్టీ ఆయన భార్య మహిమకు టిక్కెట్ ఇచ్చింది.

### రాణి కీర్తి సింగ్ దేవ్ వర్మ



బీజేపీ విడుదల చేసిన జాబితాలో త్రిపుర తూర్పు లోక్‌సభ స్థానం నుంచి కీర్తి సింగ్ దేవ్ వర్మ పేరును బీజేపీ ప్రకటించింది. అక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రేవతికి పార్టీ టికెట్ నిరాకరించింది. కీర్తి వర్మ మాణిక్య రాజ కుటుంబానికి చెందిన యువరాణి. ఆమె తిప్ర మోతా పార్టీ నేత ప్రద్యోత్ దేవ్ వర్మకు సోదరి. తిప్ర మోత పార్టీ ఇటీవల ఎన్డీఏ కూటమిలో చేరి ఇప్పుడు త్రిపుర రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన విషయం తెలిసిందే.

### మాళవిక కేశరీ దేవ్




మూడో పేరు మాళవిక కేశరి దేవ్. బీజేపీ ఒడిశాలో మాళవిక కేశరీ దేవ్‌ను బరిలోకి దింపింది. ఆమె కలహండి రాజకుటుంబానికి చెందిన వ్యక్తి. మాళవిక బిజూ జనతా దళ్ మాజీ ఎంపీ అర్కా కేశరి దేవ్ భార్య. 2023లో వీరిద్దరూ బీజేపీలో చేరారు.

### రాజమాత అమృత రాయ్



రాజ కుటుంబాలకు చెందిన 5వ అభ్యర్థిగా బెంగాల్‌లో రాజమాత అమృత రాయ్‌ను చూడవచ్చు. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ లోక్‌సభ స్థానం నుంచి తృణవ-మూల్ కాంగ్రెస్ నేత మహువా మోయిత్రాపై బీజేపీ రాజమాతా అమృతా రాయ్‌ను పోటీకి నిలబెట్టింది. రాయ్ కృష్ణనగర్ రాజకుటుంబానికి చెందిన నేత. ఆ ప్రాంతంలో రాజమాత అని సంబోధిస్తారు.

### మహా రాణి ప్రణీత్ కౌర్



మరోవైపు పాటియాలా మాజీ కాంగ్రెస్ ఎంపీ ప్రణీత్ కౌర్ బీజేపీలో చేరారు. ప్రణీత్ కౌర్ పాటియాలా రాజకుటుంబానికి చెందిన మహిళగానే కాదు, కింగ్ కెప్టెన్ అమరీందర్ సింగ్ భార్య.

### దుష్యంత్ సింగ్



రాజస్థాన్ ఝలావర్-బరన్ నుంచి మూడుసార్లు ఎంపీగా ఎన్నికైన బీజేపీ నేత దుష్యంత్ సింగ్ మరోసారి ఆ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. సింగ్ ధోల్పూర్ రాజకుటుంబానికి చెందిన వ్యక్తి. ఈయన వసుందరారాజే సుపుత్రుడు

### జ్యోతిరాదిత్య సింధియా



గ్వాలియర్ మహారాజు జ్యోతిరాదిత్య సింధియా ఇప్పటికే బీజేపీలో రాజ్యసభ ఎంపీగా, కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. జ్యోతిరాదిత్య సింధియా తొలిసారి 'గుణ' లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తున్నారు.

### హిమాద్రి సింగ్



ఛత్తీస్‌గఢ్‌లోని షాదోల్ రాజకుటుంబానికి చెందిన హిమాద్రి సింగ్ పేరు కూడా బీజేపీ అభ్యర్థుల జాబితాలో ఉంది. హిమాద్రి సింగ్ 2019లో కూడా బీజేపీ టికెట్‌పై గెలిచారు

### ఉదయరాజే భోసలే



ఛత్రపతి శివాజీ వారసుడు, ప్రస్తుతం బీజేపీ రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఉదయరాజే భోసలే ఈసారి సతారా లోక్‌సభ స్థానం నుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధపడ్డారు. 2019లో ఉదయ్ భోసలే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచారు. ఆ తర్వాత బీజేపీలో చేరేందుకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ పరిస్థితుల్లో పార్టీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది.

### సంగీతా కుమారి సింగ్ దేవ్




ఒడిశాలో పట్నాఘర్-బోలంగీర్ రాజకుటుం బానికి చెందిన బొలంగీర్ సిట్టింగ్ ఎంపీ సంగీతా కుమారి సింగ్ దేవ్‌కు బీజేపీ ఈసారి టిక్కెట్ ఇచ్చింది.



### రాణి లక్ష్మీ షా

. ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ రాజ కుటుంబానికి చెందిన రాణి లక్ష్మీ షా పేరు సైతం ఈసారి జాబితాలో చేరింది. మహారాణి మాలా రాజలక్ష్మి షాకు గతంలో కూడా తెహ్రీ గఢ్వాల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఇవ్వగా ఆమె విజయం సాధించారు.



## రెండు రోజుల్లోనే బద్దలైన మయాంక్ యాదవ్ ఐపీఎల్ రికార్డ్

లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ మయాంక్ యాదవ్ ఐపీఎల్లో నెలకొల్పిన అత్యంత వేగవంతమైన డెలివరీ రికార్డు రెండు రోజుల్లోనే చెరిగిపోయింది. వాంఖడే స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ వికెట్లు పడగొట్టనప్పటికీ అత్యంత వేగవంతమైన బంతిని సంధించిన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్లో అతడు 157.4 కిలోమీటర్ల వేగంతో బంతి విసిరాడు. దీంతో పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో లక్నో బౌలర్ మయాంక్ యాదవ్ సాధించిన రికార్డు బద్దలైంది. ఆ మ్యాచ్లో మయాంక్ మూడుసార్లు అత్యంత వేగవంతమైన బంతులు సంధించాడు. తొలి బంతిని 155.8 కిలోమీటర్ల వేగంతో సంధించగా, ఆ తర్వాతి రెండు బంతులను 153.9, 153.4 కిలోమీటర్ల వేగంతో విసిరాడు. ఆ తర్వాతి స్థానంలో రాజస్థాన్ రాయల్స్ బౌలర్ నాంద్రే బర్గర్ ఉన్నాడు. ఢిల్లీ కేపిటల్స్తో జరిగిన మ్యాచ్లో నాంద్రే 153 కిలోమీటర్ల వేగంతో బంతిని సంధించాడు. ఓవరాల్గా ఈ జాబితాలో షాన్ టెయిట్ ముందున్నాడు.

2011 సీజన్లో టెయిట్ 157.71 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ వేసి ఐపీఎల్లో సరికొత్త రికార్డు సాధించాడు. కోయెట్జీ ఇప్పుడు 157.4 కిలోమీటర్ల వేగంతో బంతిని సంధించి త్రుటిలో ఆల్టైం రికార్డు మిస్సయ్యాడు. 13 సీజన్లుగా టెయిట్ రికార్డు భద్రంగా ఉంది.

### కోహ్లికే చేతకాదు

# 2-3 మ్యాచ్‌లు గెలిపించినా గొప్పనే!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో పరాజయం. సొంతమైదానంలో వరుసగా మరో ఓటమి చవిచూసింది. చిన్నస్వామి స్టేడియంలో మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో 28 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తొలుత లక్నో అయిదు వికెట్లకు 181 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (81; 56 బంతుల్లో, 8స4, 5స6), నికోలస్ పూరన్ (40★; 21 బంతుల్లో, 1స4, 5స6) సత్తాచాటారు.

అనంతరం ఛేదనలో ఆర్సీబీ 19.4 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. మహిపాల్ లోమ్రర్ (33; 13 బంతుల్లో, 3స4, 3స6), రజత్ పటిదార్ (29; 21 బంతుల్లో, 2స4, 2స6) పోరాడారు. స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి (22; 16 బంతుల్లో 2స4, 1స6), డుప్లెసిస్ (19; 13 బంతుల్లో, 3స4), మాక్స్వెల్ (డకౌట్, 2 బంతుల్లో), కామెరూన్ గ్రీన్ (9; 9 బంతుల్లో, 1స4) నిరాశపరిచారు.

అయితే ఈ మ్యాచ్ గురించి మాజీ క్రికెటర్లు వీరేంద్ర సెహ్వాగ్, మనోజ్ తివారీ చర్చించారు. ఆర్సీబీ ఓటమికి గల కారణాలు విశ్లేషించారు. మనోజ్ తివారీ మాట్లాడుతూ.. "182 పరుగుల టార్గెట్ను ఆర్సీబీ ఛేదించగలదు. కానీ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. ఏబీ డివిలియర్స్ గైర్హాజరీ వాళ్లని దెబ్బతీసి ఉంటుంది. అయితే ఎమర్జింగ్ ప్లేయర్, ఆల్‌రౌండర్, ఆస్ట్రేలియా ప్రధాన ప్లేయర్ అయిన కామెరూన్ గ్రీన్ సత్తాచాటాల్సింది"

"కేకేఆర్తో జరిగిన గత మ్యాచ్లో మూడో స్థానంలో వచ్చిన గ్రీన్ (33; 21 బంతుల్లో) ఫర్వాలేదనిపించాడు. కానీ ఈ మ్యాచ్లో వన్డౌన్లో రజత్ పటిదార్ వచ్చాడు. గ్రీన్కు బదులుగా పటిదార్ను పంపించారు. మరోవైపు మాక్స్వెల్ ఫ్లాప్ అవుతున్నాడు. మాక్సీ ఐపీఎల్ గణాంకాలను ఓ సారి చూడండి. అతడు చాలా మంచి ప్లేయర్. ఆడిన 14 మ్యాచ్లో మాక్సీ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాలని అనట్లేదు. కానీ కనీసం 7 నుంచి 8 మ్యాచ్లో అయినా జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడాలి కదా!" అని మనోజ్ తివారీ అన్నాడు.

దీనికి సెహ్వాగ్ బదులిచ్చాడు. "7-8 మ్యాచ్లా? విరాట్ కోహ్లికి కూడా 7-8 మ్యాచ్లు గెలిపించడం అసాధ్యం. ఏ జట్టు అయినా తమ అత్యధిక ధర ఆటగాడు 2-3 మ్యాచ్లు గెలిపించే ఇన్నింగ్స్లు ఆడితే చాలనుకుంటారు. అసలు ఆ రెండు మూడు మ్యాచ్లను గెలిపించినా గొప్పగా ఫీల్ అవ్వొచ్చు. ఓ ఏడాదిలో 7-8 మ్యాచ్లను గెలిపించవచ్చు కానీ, ఓ ఐపీఎల్ సీజన్లో కాదు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఏ ప్లేయర్ తమ జట్టును ఓ సీజన్లో ఏడు - ఎనిమిది సార్లు గెలిపించడాన్ని నేను ఎప్పుడూ చూడలేదు" అని సెహ్వాగ్ తెలిపాడు.

## ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై వీరేంద్ర సెహ్వాగ్ స్పందన

ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ చేపట్టినప్పటి నుంచి హార్దిక్ పాండ్యాపై విమర్శలు ఏ స్థాయిలో వస్తున్నాయో తెలిసిందే. దీనికి తోడు ఆ జట్టు ఈ సీజన్లో ఆడిన మూడు మ్యాచులలోనూ పరాజయం పాలైంది. అందులోనూ సొంతమైదానంలో ముంబై ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో పాండ్యాపై విమర్శలు తారస్థాయికి చేరాయి. వెంటనే అతడిని కెప్టెన్సీ నుంచి తొలగించి, రోహిత్కే పగ్గాలు అప్పగించాలని కోరుతున్నారు. అయితే, ముంబై కెప్టెన్సీ మార్పుపై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ భిన్నంగా స్పందించారు. ఇలాంటి వాటిపై తొందరపడి మాట్లాడితే పొరపాటు అవుతుంది. గతంలో రోహిత్ శర్మ సారథ్యంలోనూ వరుసగా ఐదు మ్యాచులు ఓడిన ఎంఐ టైటిల్ గెలిచింది. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రాకుండా మరో రెండు మ్యాచుల వరకైనా వేచి చూడాలని సెహ్వాగ్ అన్నారు.

ఇక ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ అయిన ముంబైను సొంత గ్రౌండ్ వాంఖడే స్టేడియంలో సోమవారం రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల తేడాతో ఓడించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం ఎంఐ వరుస మూడు ఓటములపై 'క్రిక్బజ్' షోలో సెహ్వాగ్ మాట్లాడుతూ హార్దిక్ పాండ్యాకు మరికొన్ని మ్యాచులు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ షోలో భాగంగానే మరో భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ రాబోయే రోజుల్లో హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుంచి తొలగించి మళ్లీ రోహిత్ శర్మకు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని అన్నాడు. దీనిపై సెహ్వాగ్ తనదైన శైలిలో పైవిధంగా స్పందించడం జరిగింది.



## హనుమంతుడి ఫోటో షేర్ చేసిన వార్నర్





ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ తన అధికారిక ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా హనుమంతుడి విగ్రహం తాలూకు ఫోటోను షేర్ చేశాడు. ప్రస్తుతం కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మ్యాచు కోసం డీసీ జట్టు విశాఖపట్టణంలోనే ఉంది. దాంతో డేవిడ్ వార్నర్ వైజాగ్లో పర్యటించాడు. ఈ సందర్భంగా తనకు ఒకచోట కనిపించిన హనుమంతుడి విగ్రహాన్ని తన కెమెరాలో బంధించాడు. అనంతరం ఆ ఫోటోను ఇన్స్టా స్టోరీలో అభిమానులతో పంచుకున్నాడు. 'ఇవాళ నేను వైజాగ్లో డ్రైవ్కి వెళ్లాను. జైహనుమాన్' అంటూ తన ఇన్స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. ఇప్పుడీ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలాఉంటే.. ఢిల్లీ జట్టు ఇవాళ వైజాగ్ వేదికగా కోల్కతాతో తలపడనుంది. రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. విశాఖపట్టణాన్ని డీసీ తన రెండో హోం గ్రౌండ్గా వాడుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వేదికపై డిపెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ను రిషభ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ మట్టికరిపించింది. ఈ మ్యాచ్లో రిషభ్తో పాటు డేవిడ్ వార్నర్ హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దీంతో కేకేఆర్ మ్యాచులోనూ డీసీ విజయం సాధించాలని పట్టుదలగా ఉంది.

## హైస్పీడ్ బౌలింగ్‌కు సీక్రెట్ ఇదే



చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 181 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (81; 56 బంతుల్లో, 8స4, 5స6), నికోలస్ పూరన్ (40★; 21 బంతుల్లో, 1స4, 5స6) సత్తాచాటారు.

అనంతరం ఛేదనలో ఆర్సీబీ 19.4 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. మహిపాల్ లోమ్రర్ (33; 13 బంతుల్లో, 3స4, 3స6), రజత్ పటిదార్ (29; 21 బంతుల్లో, 2స4, 2స6) పోరాడారు. మయాంక్ యాదవ్ (3/14), నవీనుల్ హక్ (2/25) సత్తాచాటారు. విజయంలో కీలకపాత్ర పోషించిన మయాంక్ యాదవ్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ అవార్డు అతడు అందుకోవడం వరుసగా ఇది రెండోసారి. అరంగేట్ర పంజాబ్ కింగ్స్ మ్యాచ్లోనూ మయాంక్ అవార్డు అందుకున్నాడు. అయితే ఈ యంగ్ స్పీడ్గన్ గురించే క్రికెట్ ప్రపంచమంతా మాట్లాడుకుంటుంది. 21 ఏళ్ల వయసులో బుల్లెట్ వేగంతో బంతులు విసురుతున్నాడు. పంజాబ్ మ్యాచ్లో ఐపీఎల్-2024లో అత్యంత వేగవంతమైన బంతిని సంధించిన బౌలర్గా మయాంక్ రికార్డులకెక్కాడు. నిన్న బెంగళూరుతో జరిగిన మ్యాచ్లో తన రికార్డును తానే తిరగరాశాడు. అంతకుమించిన స్పీడ్ విసిరి నయా రికార్డు నెలకొల్పాడు. గంటకు 156.7 కిలోమీటర్ల వేగంతో బంతిని సంధించాడు. ఐపీఎల్ చరిత్రలో వేగవంతమైన నాలుగో బంతిని విసిరిన ఆటగాడిగా మయాంక్ నిలిచాడు. తొలి స్థానంలో షాన్ టైట్ (157.7 కి.మీ/గ) ఉన్నాడు.కాగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్న అనంతరం తన స్పీడ్ సక్సెస్ మంత్రాన్ని మయాంక్ చెప్పాడు. "ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును రెండు సార్లు అందుకోవడం చాలా బాగుంది. మేం రెండు మ్యాచ్లు గెలవడం ఇంకా సంతోషంగా ఉంది. అయితే నా లక్ష్యం భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించడం. ఇక ఈ మ్యాచ్లో నా ఫేవరేట్ వికెట్ కామెరూన్ గ్రీన్ను ఔట్ చేయడం""అయితే ఈ వేగంతో బంతులు వేయడంలో చాలా కారకాలు ఉంటాయి. సరైన ఆహారం, మంచి నిద్ర, గొప్ప శిక్షణ. మీరు వేగంగా కచ్చితత్వంతో బంతులు సంధించాలంటే ఇలాంటి కారకాలు చాలా ఉంటాయి. ప్రస్తుతానికి నా డైట్, రికవరీపై ఫోకస్ చేస్తున్నా. ఐస్ బాత్ చేస్తుంటాను" అని మయాంక్ పేర్కొన్నాడు. ఆర్సీబీ మ్యాచ్లో నాలుగు ఓవర్లు వేసిన మయాంక్ 13 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. రజత్ పటిదార్, గ్లెన్ మాక్స్వెల్, గ్రీన్ను ఔట్ చేశాడు. పటిదార్, మాక్సీ క్యాచ్ ఔటవ్వగా, గ్రీన్ క్లీన్బౌల్డయ్యాడు.

### బాధతో ఒంటరిగా హార్దిక్.. ఓదార్చిన అంబటి రాయుడు

ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ ఇంకా బోణీ కొట్టలేదు. ఇప్పటివరకు ముంబై మూడు మ్యాచ్లు ఆడగా అన్నింట్లోనూ ఓటమిపాలైంది. గుజరాత్ టైటాన్స్, సన్రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. అంతేగాక ఎస్ఆర్హెచ్ మ్యాచ్లో 277 పరుగులు సమర్పించుకున్న ముంబై ఐపీఎల్ చరిత్రలో అత్యధిక రన్స్ ఇచ్చిన జట్టుగా పేలవమైన రికార్డు నమోదుచేసింది.ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యను ఈ ఓటములతో పాటు మరో సమస్య వేధిస్తోంది. జట్టులో ఆటగాళ్ల నుంచి హార్దిక్కు ఆశించిన మద్దతు రావట్లేదు. అంతేగాక ప్రేక్షకుల నుంచి తీవ్ర అవమానాలు ఎదుర్కొంటున్నాడు. వాటన్నింటిని అధిగమించి జట్టును గెలుపు బాట పట్టించాలని ప్రయత్నిస్తున్నా హార్దిక్కు నిరాశే మిగిలుతోంది. దీంతో రాజస్థాన్ చేతిలో ఓటమి అనంతరం డగౌట్లో హార్దిక్ బాధతో ఒంటరిగా కూర్చున్నాడు.

అయితే తీవ్ర ప్రతికూల పరిస్థితులో ఉన్న హార్దిక్ పాండ్యను టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఓదార్చాడు. హార్దిక్తో ముచ్చటించి రాయుడు ధైర్యం చెప్పాడు. దీనికి సంబంధిచిన వీడియోను ముంబై ఇండియన్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది.

ఓటమి విజయానికి తొలి మెట్టు అనే అర్థం వచ్చేలా దానికి క్యాప్షన్ రాసుకొచ్చింది. గతంలో ముంబయి ఇండియన్స్కు అంబటి రాయుడు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే.కాగా, వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యను ట్రేడ్ చేసుకుంది. అయితే ట్రేడ్కు ముందు కెప్టెన్సీ ఒప్పందంతోనే హార్దిక్ ముంబై గూటికి చేరాడని కథనాలు వచ్చాయి. మరోవైపు రోహిత్ శర్మను బలవంతంగా సారథి బాధ్యతలు నుంచి తప్పించాడని ప్రచారం సాగింది. దీంతో హార్దిక్ను రోహిత్ అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

స్టేడియంలో హార్దిక్ను హేళన చేస్తున్నారు.అంతేగాక ముంబై జట్టులో రెండు గ్రూప్లు ఏర్పడ్డాయని వార్తలు వస్తున్నాయి. రోహిత్ మద్దతుదారులు ఓ వర్గంగా ఏర్పడ్డారని, అందులో జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారని కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. కాగా, ముంబై ఇండియన్స్ తమ తర్వాతి మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్తో తలపడనుంది. వాంఖడే వేదికగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

## కొత్తగా ఏం జరిగింది..మనకి అలవాటే కదా!



ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేలవ ప్రదర్శన చేస్తోంది. ఆడిన నాలుగు మ్యాచ్లో ఒక్క విజయమే సాధించింది. ఈ సీజన్లో ఆలౌటైన ఏకైక జట్టుగా, హోమ్ గ్రౌండ్లో రెండు ఓటములు చవిచూసిన టీమ్గా బెంగళూరు చెత్త రికార్డు నెలకొల్పింది. పాయింట్ల పట్టికలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో నిలిచింది. ఆఖరి స్థానంలో ముంబయి ఇండియన్స్ ఉంది.

చిన్నస్వామి స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్తో నిన్న జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 28 పరుగుల తేడాతో ఓడింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో అయిదు వికెట్లకు 181 పరుగులు చేసింది. డికాక్ (81; 56 బంతుల్లో, 8స4, 5స6), నికోలస్ పూరన్ (40★; 21 బంతుల్లో, 1స4, 5స6) సత్తాచాటారు. ఆర్సీబీ 19.4 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. మహిపాల్ లోమ్రర్ (33; 13 బంతుల్లో, 3స4, 3స6), రజత్ పటిదార్ (29; 21 బంతుల్లో, 2స4, 2స6) పోరాడారు. మయాంక్ యాదవ్ (3/14), నవీనుల్ హక్ (2/25) సత్తాచాటారు. ఈ నేపథ్యంలో ఆర్సీబీపై నెట్టింట విమర్శలు వస్తున్నాయి. బెంగళూరు జట్టును దారుణంగా ట్రోల్ చేస్తూ మీమ్స్ వస్తున్నాయి. ఫామ్లో ఉన్న ఆటగాళ్లను పక్కనపెట్టడం, ఫామ్లో లేని ఆటగాళ్లను జట్టులో కొనసాగించడం ఆర్సీబీకే చెల్లుతుందని కామెంట్లు చేస్తున్నారు. కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన గత మ్యాచ్లో విజయ్కుమార్ వైశాక్ పొదుపుగా బౌలింగ్ చేశాడు. నాలుగు ఓవర్లలో 23 పరుగులే ఇచ్చి ఓ వికెట్ సాధించాడు. కానీ ఇవాళ మ్యాచ్లో తుదిజట్టులో అవకాశం ఇవ్వలేదు.మరోవైపు విఫలమవుతున్నా కామెరూన్ గ్రీన్కు ఆర్సీబీ మేనేజ్మెంట్ వరుసగా అవకాశాలు ఇస్తుంది. కానీ గ్రీన్ విఫలమవుతున్నాడు. బౌలింగ్, బ్యాటింగ్లో ఫెయిల్ అవుతున్నాడు. లాకీ ఫెర్గూసన్, విల్ జాక్స్ వంటి ప్లేయర్లకు అవకాశం ఇస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని నెటిజన్లు పోస్టు పడుతున్నారు. కాగా, ఆర్సీబీకి ఓటములు కొత్తేమి కాదని అంటూ కొందరు ఫన్నీ మీమ్స్ పోస్ట్ చేశారు. వాటిలో కొన్ని మీ కోసం..

## హార్దిక్‌ను అలా ఒంటరిగా చూడలేకపోతున్నా : హర్భజన్



ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు వివాదం కొనసాగుతూనే ఉంది. రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు సారథి బాధ్యతలు అందించడంపై ఫ్రాంచైజీ అభిమానులతో పాటు జట్టులో కొందరు ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నారు. ఆటగాళ్ల నుంచి హార్దిక్కు ఆశించిన మద్దతు దక్కట్లేదు. మరోవైపు అభిమానుల నుంచి ఈ స్టార్ ఆల్‌రౌండర్కు తీవ్ర అవమానాలు ఎదురవుతున్నాయి.

దీనికి తోడుగా ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన హార్దిక్ పాండ్యకు మరో తలనొప్పిగా మారింది. గుజరాత్ టైటాన్స్, సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో ముంబై ఓటమిపాలైంది. అయితే ఆ రెండు మ్యాచ్లు ప్రత్యర్థి మైదానంలో జరిగాయి. హోమ్ గ్రౌండ్లో అయినా విజయాన్ని అందుకోవాలనుకున్న ముంబై ఆశలకు రాజస్థాన్ రాయల్స్ చెక్క పెట్టింది. వాంఖడేలో జరిగిన మ్యాచ్లో ముంబైను రాజస్థాన్ ఓడించింది. అయితే రాజస్థాన్ చేతిలో ఓటమి అనంతరం ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్య డగౌట్లో బాధతో ఒంటరిగా కూర్చున్నాడు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మాట్లాడాడు. హార్దిక్ను అలా చూడలేకపోతున్నానని అన్నాడు. ఓ కెప్టెన్కు ఇలాంటి పరిస్థితి రావొద్దని పేర్కొన్నాడు.

"హార్దిక్ను అలా చూడటం అస్సలు బాగోలేదు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఆటగాళ్లు హార్దిక్ను కెప్టెన్గా అంగీకరించాలి. తీసుకున్న నిర్ణయంపై జట్టు మొత్తం కట్టుబడి ఉండాలి. ఈ జట్టుకు ఆడిన ఆటగాడిగా చెబుతున్నా.. ప్రస్తుత పరిస్థితులు చక్కగా లేవు" అని హర్భజన్ సింగ్ అన్నాడు. దీనికి మాజీ బ్యాటర్ అంబటి రాయుడు స్పందించాడు. హార్దిక్ అయోమయంగా కనిపిస్తున్నాడని, స్వేచ్ఛగా సారథి బాధ్యతలు నిర్వర్తించలేకపోతున్నాడని రాయుడు అన్నాడు. అంబటి రాయుడు వ్యాఖ్యలకు హర్భజన్ సింగ్ బదులిచ్చాడు. "ముంబై జట్టులో ఉన్న ఆటగాళ్లు హార్దిక్ పాండ్యను అయోమయానికి గురిచేస్తున్నారు. వాళ్లు అంతర్జాతీయ ఆటగాళ్లు లేదా దేశీయ ఆటగాళ్లు కావొచ్చు. అంతేగాక డ్రెస్సింగ్ రూమ్లో ఉన్న పెద్దలు..హార్దిక్ను స్వేచ్ఛగా కెప్టెన్సీని చేసుకోనివ్వట్లేదు. ఇలాంటి పరిస్థితి రావడం ఏ కెప్టెన్కు మంచిది కాదు" అని భజ్జీ పేర్కొన్నాడు. గతంలో ముంబయి ఇండియన్స్కు హర్భజన్ సింగ్, అంబటి రాయుడు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. కాగా, వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యను ట్రేడ్ చేసుకుంది. అయితే ట్రేడ్కు ముందు కెప్టెన్సీ ఒప్పందంతోనే హార్దిక్ ముంబై గూటికి చేరాడని కథనాలు వచ్చాయి. మరోవైపు రోహిత్ శర్మను బలవంతంగా సారథి బాధ్యతలు నుంచి తప్పించాడని ప్రచారం సాగింది. దీంతో హార్దిక్ను రోహిత్ అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. స్టేడియంలో హార్దిక్ను హేళన చేస్తున్నారు. అంతేగాక ముంబై జట్టులో రెండు గ్రూప్లు ఏర్పడ్డాయని వార్తలు వస్తున్నాయి. రోహిత్ మద్దతుదారులు ఓ వర్గంగా ఏర్పడ్డారని, అందులో జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారని కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.

# ఈ సమ్మర్ కు మీ ఫ్యామిలీస్‌కు ఇచ్చే గిఫ్ట్ ఫ్యామిలీ స్టార్



స్టార్ హీరో విజయ్ దేవరకొండ, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, టాలెంటెడ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల కాంబినేషన్ లో రూపొందిన ఫ్యామిలీ స్టార్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. దూలపల్లి మైసమ్మగూడలోని నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ప్రీ రిలీజ్ వేడుకలకు పెద్ద సంఖ్యలో స్టూడెంట్స్, విజయ్ ఫ్యాన్స్ హాజరయ్యారు. ఏప్రిల్ 5న వరల్డ్ వైడ్ గా థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని మూవీ టీమ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – తెలుగు ఆడియెన్స్ అందరికీ, నా ఫ్యాన్స్ కు, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్యూ, లవ్ యూ. ఆరేళ్ల కిందట నా కెరీర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గీత గోవిందం ఇదే డైరెక్టర్ తో చేశాను. ఆ రోజులు వేరు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చి వరుసగా సూపర్ హిట్స్ ఇస్తున్నాడని నా గురించి మాట్లాడుకున్నారు. నా మొదటి సినిమా పెళ్లి చూపులు టైమ్ లో మీ గురించి మీరు వినాలని అనుకుంటున్న పెద్ద గాసిప్ ఏంటని అడిగితే నా సినిమా వంద కోట్ల రూపాయలు వసూళు చేసినట్లు న్యూస్ చూడాలి అన్నాను. అది నా బిగ్గెస్ట్ డ్రీమ్ అప్పటికి. ఆ డ్రీమ్ నా నాలుగో సినిమాకే నిజమైంది. గీత గోవిందం వంద కోట్ల రూపాయల వసూళ్లు చేసింది. ఆ తర్వాత అలాంటి మూవీ నాకు దక్కలేదు. వంద కోట్ల రూపాయల వసూళ్ల సినిమా అందుకోవాలి అని చెప్పిన కుర్రాడు..తన మరో సినిమా రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ చేస్తుందని చెప్పాడు. కానీ అందుకోలేకపోయాడు. అలా ఎందుకు స్టేట్ మెంట్ ఇచ్చావు అని నాతో చాలా మంది అన్నారు. మనకు మన గోల్ మాత్రమే కనిపించాలి. నేను అలాగే అనుకుంటా. అదే నమ్మకంతో పనిచేస్తుంటా. మీలో చాలా మంది యాక్టర్స్, బిజినెస్ మెన్, డైరెక్టర్స్, కంటెంట్ క్రియేటర్స్ ..ఇలా ఏదో ఒకటి సాధించాలని అనుకుంటారు. ఆ కల నెరవేర్చుకునేందుకు ప్రయత్నించండి. ఫ్యామిలీ స్టార్ ఫ్యామిలీకి హెడ్ మా దిల్ రాజు గారు. ఆయన ఈ సినిమా కోసం పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్, రిలీజ్ వర్క్స్ తో పాటు ప్రమోషన్ లో మాతో అలుపులేకుండా తిరుగుతున్నారు. మాతో డ్యాన్సులు చేస్తున్నారు. అలాగే ఈ సినిమాకు హార్ట్ అండ్ సోల్ పరశురామ్ గారు. ఆయన లేకుంటే ఈ సినిమానే లేదు. ఈ సినిమాకు ఎన్ని అవార్డ్స్ వచ్చినా ఆ క్రెడిట్ అంతా పరశురామ్ దే. ఈ సమ్మర్ కు మా టీమ్ నుంచి మీకు ఇస్తున్న చిన్న గిఫ్ట్ ఫ్యామిలీ స్టార్. మీ ఫ్యామిలీస్ తో కలిసి చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.

# భరతనాట్యం అందరూ ఎంజాయ్ చేసే కమర్షియల్ ఎంటర్ టైనర్



సూర్య తేజ ఏలే డెబ్యూ మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు కానుంది. నేపథ్యంలో హీరో సూర్య తేజ ఏలే విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. నిజానికి నేను హీరో కావాలని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సినిమాల్లో కి రావాలి, డైరెక్షన్ చేయాలనే ఆసక్తి వుండేది. కాలేజ్ పూర్తయిన తరవాత రచనపై ఆసక్తి ఏర్పడింది. కథలు రాయడం, నెరేట్ చేయడం.. ఇలా స్ట్రగులింగ్ లో వున్న సమయంలో హితేష్ గారికి నేను చెప్పిన కథ నచ్చింది. తర్వాత దర్శకుడు కెవిఆర్ మహేంద్ర గారికి కథ చెప్పాను. ఆయనకి నచ్చింది. ఈ సినిమాకి మీరు డైరెక్షన్ చేస్తే బావుంటుంది కోరాను. కథ నచ్చి అంగీకరించారు. కథ రాసినప్పుడు నేను హీరోగా చేస్తానని అనుకోలేదు. నిజానికి ఇందులో నా పాత్ర ఏ కొత్త నటుడు చేసినా బావుటుంది. దర్శకుడు, నిర్మాతలు ఈ పాత్ర నేను చేస్తే బావుంటుందని సమిష్టి నిర్ణయం తీసుకున్న తర్వాత చేయడం జరిగింది. అజయ్ ఘోష్, టెంపర్ వంశీ, వైవా హర్ష పాత్రలు రాసినప్పుడే వారినే అనుకున్నాను.

# ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన చరిత్ర జితేందర్ రెడ్డి



ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి గారు నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడుగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి. 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచేసాయి. కాగా ఈ సినిమాకి సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ వేడుక చాలా ఘనంగా జరిగింది. హీరో రాకేష్ వర్రె మాట్లాడుతూ : క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మొదలై మిర్చి బాహుబలి సినిమాలతో ప్రేక్షకులకు దగ్గర అయ్యి ఎవరికీ చెప్పొద్దు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాను. ఎవరికీ చెప్పొద్దు సక్సెస్ కి కారణం ప్రేక్షకులు, మీడియానే. మీడియా సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీలో ఏది జరగదు. మీ మీడియా సపోర్ట్ ఉండాలని ఫస్ట్ ఈ గాథరింగ్ తో మొదటి అడుగు మొదలుపెట్టాం. ఈ సినిమా మేము అనుకున్నట్టుగా అవ్వడానికి కారణం నలుగురు మెయిన్ పర్సన్స్. ప్రొడ్యూసర్ ముదుగంటి రవీందర్ రెడ్డి గారు, డైరెక్టర్ విరించి వర్మ, డిఓపి జ్ఞాన శేఖర్ గారు, ఉమా గారు మరియు వాణి గారు. నేను శేఖర్ గారే నన్ను ఈ సినిమాకి సజెస్ట్ చేశారు. అప్పటికే రెండు సినిమాలు ఒప్పుకొన్న నేను విరించి వర్మ చెప్పిన కథ నచ్చడంతో ఆ సినిమాలను పక్కనపెట్టి ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. ప్రొడ్యూసర్ రవీందర్ రెడ్డి గారు తన అన్న జితేందర్ రెడ్డి కథని ప్రజలకు చెప్పాలనుకునే తాపత్రయం బాగా నచ్చింది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

# సినీ సౌండ్ ఇంజనీర్ కి మనం సైతం ఆర్థిక సాయం



సినీ నటుడు, మనం సైతం' కాదంబరి ఫౌండేషన్ నిర్వాహకులు కాదంబరి కిరణ్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. కిడ్నీ ఫెయిల్యూర్తో పోరాడుతున్న సినీ సౌండ్ ఇంజనీర్ ఈమని శ్రీనివాస్ కి 'మనం సైతం' నుంచి 25,000 ఆర్థిక సాయం చేశారు. ఈమని శ్రీనివాస్ రావుకి కిడ్నీలు ఫెయిల్ అయ్యి తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో ఆయన భార్య ఈమని శ్రీదేవి తన కిడ్నీ దానం చయడానికి సిద్ధమయ్యారు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కై సాయం కోసం మనం సైతం' నిర్వాహకులను అభ్యర్థించగా కాదంబరి కిరణ్ సాయం అందించారు. ఆపద కాలంలో ఆర్థిక సాయం చేసిన మనం సైతం' నిర్వాహకులు కాదంబరి కిరణ్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మనం సైతం' ఫౌండేషన్ నుంచి కాదంబరి కిరణ్ నిరంతరం సేవ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. గతవారం సినీ రైటర్ భరత్ కుమార్ పక్షపాతం, హృద్రోగంతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా వైద్య అవసరాలకై మనంసైతం కుటుంబం నుంచి రూ. 25,000 సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

# త్రినాథరావు నక్కిన నేరేటివ్స్ ప్రొడక్షన్ నెం.2 గ్రాండ్ లాంచ్



స్టార్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన హిలేరియస్ ఎంటర్ టైనర్స్ తీయడంలో దిట్ట, తన గత చిత్రం 'ధమాకా'తో కెరీర్లో బిగ్గెస్ట్ హిట్ను అందించిన ఆయన తన బ్యానర్ నక్కిన నేరేటివ్స్ ప్రొడక్షన్ నెం 2ను అనౌన్స్ చేశారు. ఆంధ్రా బ్యాక్డ్రాప్లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్లో విక్రమ్ సహిదేవ్ లగడపాటి హీరోగా నటిస్తుండగా, వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్.వి.ఎస్.ఎస్. సురేష్ సహ నిర్మాత. బ్లాక్బస్టర్ సినిమా చూపిస్తా మావ తర్వాత త్రినాథరావు నక్కిన మరో అద్భుతమైన కథను రాశారు. పలు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టా కనిపించిన విక్రమ్ సహిదేవ్ లగడపాటి హీరోగా కూడా తన సత్తాను నిరూపించుకోనున్నారు. ఈ సినిమా ఈరోజు గ్రాండ్ గా లాంచింగ్ వేడుకను జరుపుకుంది. త్రినాథరావు,నాయుడు దర్శకుడికి స్క్రిప్ట్ను అందజేశారు. ముహూర్తం షాట్ కు సందీప్ కిషన్ క్లాప్ కొట్టగా, శరత్ మరార్ కెమెరా స్విచాన్ చేశారు. సుమంత్ తొలి షాట్కి గౌరవ దర్శకత్వం వహించారు. మూవీ లాంచింగ్ ఈవెంట్ లో నిర్మాత త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ.. ఈ చిత్రం నక్కిన నేరేటివ్స్ ప్రొడక్షన్ నెం. 2. దీనికి టైటిల్ ఖరారు చేశాం. త్వరలోనే ప్రకటిస్తాం. నేను చాలా స్ట్రగుల్ అయి ఈ స్థాయికి వచ్చాను. నాలాగే ఎంతోమంది స్ట్రగుల్ అవుతుంటారు. వాలందరికీ నా శక్తికి తగ్గ ప్లాట్ ఫాం ఏర్పాటు చేయాలని అనుకున్నాను. దీనికి నా స్నేహితులు, మిత్రులు సపోర్ట్ తో నక్కిన నేరేటివ్స్ నిర్మాణ సంస్థని స్థాపించాను. సినిమా చూపిస్తా మామ వరకూ నేనే కథలు రాసేవాడిని. తర్వాత రాయలేదు. నేను లోకల్, హలో గురు ప్రేమకోసమే, ధమాకా మా ప్రసన్న రాశారు. ఐతే ఈ సినిమా కోసం మళ్ళీ కథ రాశాను. ఇది కల్ట్ లవ్ స్టోరీ. టౌన్ లో జరిగే అందమైన ప్రేమకథ. ఇందులో విలన్ పాత్ర కూడా చాలా కీలకమైనది. కథ అద్భుతంగా వచ్చింది. నాతో పాటు నరేష్ , ఉదయ్ భాగవతుల స్క్రీన్ ప్లేలో, నరేష్ , రాజేంద్ర ప్రసాద్ డైలాగ్స్ లో పని చేశారు. దర్శకుడు వంశీ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాడు. ఇందులో విక్రమ్ పాత్ర అదిరిపోతుంది. విక్రమ్‌కి జోడిగా ఎస్తర్ చేస్తున్నారు. తనలో చాలా ప్రతిభ వుంది. పొన్నప్ప మరో కీలకమైన పాత్రలో కనిపిస్తారు. దేవ్ జాంద్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా డిఫరెంట్‌గా వుంటుంది. ప్రముఖ సాంకేతిక నిపుణులతో సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మిస్తున్నాం. దర్శకుడిగా ప్రేక్షకులు నన్ను గొప్పగా ఆదరించారు. నిర్మాతగా ఇప్పుడే అడుగులు వేస్తున్నాను. దీనికి కూడా పెద్దపీట వెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమా పెద్ద విజయం సాధించి ఇందులో పని చేస్తున్న అందరికీ మంచి పేరు రావాలి" అని కోరారు.

# ఏప్రిల్ 11న గీతాంజలి మళ్ళీ వచ్చింది




నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్సెట్టర్గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గీతాంజలి మళ్లీ వచ్చింది చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని శివ తుర్లపాటి దర్శకత్వంలో సినిమాస్తో కలిసి కోన ఫిల్మ్ కార్పొరేషన్పై కోన వెంకట్ నిర్మించారు. అంజలికి ఇది 50వ చిత్రం.దీంతో ఈ చిత్రం ఆమెకు ప్రత్యేకంగా మారింది. హారర్ కామెడీ జోనర్లో భారీ బడ్జెట్తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఈ మూవీ ట్రైలర్ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. అంజలి మాట్లాడుతూ గీతాంజలి మళ్ళీ వచ్చింది ట్రైలర్ చాలా బాగా వచ్చింది. సినిమా దీని కంటే వంద రెట్లు బావుంటుంది. నా 50వ సినిమా ఎంతో స్పెషల్ గా ఉండాలని అనుకున్నాను. ఆ కోరిక గీతాంజలి మళ్ళీ వచ్చిందితో తీరింది. నా ఎంటైర్ టీమ్ మనసు పెట్టి ఈ మూవీ చేశారు. అందరూ ఎంటర్ టైన్ కావాలనే ఉద్దేశంతోనే సినిమా చేశాం. కోన వెంకట్ గారికి థాంక్స్. స్పెషల్ సాంగ్ కూడా చిత్రీకరించాం. త్వరలోనే దాన్ని రిలీజ్ చేస్తాం. ఏప్రిల్ 11న మూవీ రిలీజ్ అవుతుంది. కామెడీ, హారర్ ఎలిమెంట్స్ ను మిక్స్ చేసి చేసిన సినిమా. సపోర్ట్ చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. చిత్ర సమర్పకుడు కోన వెంకట్ మాట్లాడుతూ గీతాంజలి మాకెంతో స్పెషల్ మూవీ. గీతాంజలి మళ్ళీ వచ్చింది ఇంకా చాలా స్పెషల్ మూవీ. ఎందుకంటే ఇది అంజలికి 50వ సినిమా. ఆమెను అభినందించాల్సిందే. ఓ తెలుగు అమ్మాయి 50 సినిమాలు చేయడటమంటే గొప్ప విషయం. ఇప్పుడింకా గొప్పగా రాబోతుంది. గీతాంజలి ఐడియాను నా దగ్గరకు తెచ్చింది శ్రీనివాస్ రెడ్డినే. ఆ సినిమా సక్సెస్ మా టీమ్ను కలిపింది. నేను 55 సినిమాలకు రైటర్‌గా వర్క్ చేశాను. అన్నింటినీ ప్రేక్షకులు ఆదరించారు. ఈ సినిమాను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది మాత్రం భాను, నందు. సామజవరగమన, భైరవకోన సినిమాలకు వాళ్లు వర్క్ చేశారు. ఈ స్క్రిప్ట్ లో కీలక పాత్రను పోషించారు. కథను నేనిచ్చినా వాళ్లు దాన్ని 10 మెట్లు ముందుకు తీసుకెళ్లారు. ప్రవీణ్ లక్కరాజుని జూనియర్ తమన్ అని పిలుస్తుంటాం. మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఛోటా కె.ప్రసాద్ చాలా కీలక పాత్రను పోషించాడు. డైరెక్టర్ శివకి ఇదొక బెస్ట్ మూవీ అవుతుంది. ఏప్రిల్ 11న మూవీని రిలీజ్ చేస్తున్నాం. తప్పకుండా సినిమాను అందరూ చూడాలని కోరుకుంటున్నాం అన్నారు. ట్రైలర్లో చూసింది కొంతే.. సినిమా థమ్ బిర్యానీలా ఉంటుంది అన్నారు.డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ శివ తుర్లపాటిగారి వల్లనే నా సినీ జర్నీ మొదలైంది. ఆయనే నన్ను కోనగారికి పరిచయం చేశారు. ఇప్పుడు శివ డైరెక్టర్ గా మారాడు. తను వరుస బెట్టి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. అంజలిగారి 50వ సినిమా ఇది. ఈ విషయం తెలిసి నాకు ఆశ్చర్యం వేసింది. ఇప్పట్లో ఓ తెలుగు అమ్మాయి ఇన్ని సినిమాలు చేయటం గొప్ప విషయం. ఆమె ఎన్నో డిఫరెంట్ సినిమాలు, రోల్స్ చేశారు. గీతాంజలి పదేళ్ల ముందు ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు సీక్వెల్ గా గీతాంజలి మళ్ళీ వచ్చింది రిలీజ్ అవుతుంది. సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారనటంలో సందేహం లేదు. ఈ సినిమాతో శివను ఇంట్రడ్యూస్ చేసిన కోనగారికి ఈ సినిమా సక్సెస్ కొత్త ఎనర్జీని ఇవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.



# రకుల్లో మెరుపు తగ్గడం లేదు

కెరటం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకుంది. అయితే రకుల్ స్టార్ హీరోయిన్ గా ఎక్కువ కాలం కొనసాగడంలో విఫలం అయ్యింది. ఆమె సినిమాల ఎంపిక కారణంగా ఈ పరిస్థితి అనేది కొందరి అభిప్రాయం. ఆ విషయం పక్కన పెడితే రకుల్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు కావస్తున్నా.. ఆమె వయసు పెరుగుతున్నా కూడా అందం మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. పై పెచ్చు ఆమె ఇంకాస్త అందంగా కనిపిస్తుంది అంటూ నెటిజన్లు ఇలాంటి ఫోటోలు మరియు వీడియోలు చూసిన సమయంలో కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట రకుల్ ప్రీత్ సింగ్ జోరు మామూలుగా లేదు. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఈసారి కూడా రకుల్ అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మెరిసే ఔట్ ఫిట్ వల్ల రకుల్ మరింత అందంగా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఆమె చూపులో మెరుపు ఏమాత్రం తగ్గలేదు అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ ఆమె అందంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం కాస్త డల్ గా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ కచ్చితంగా రాబోయే రోజుల్లో బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి అంటూ ఆమె సన్నిహితులు మరియు ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-